**Z.P. HIGH SCHOOL, __________________, ____________________ MANDAL**

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :**      **Roll No :**

**Class: VI/Medium:**    **Subject:** **TELUGU**    **Admn No:**

| క్రమ సంఖ్య | పాఠం / యూనిట్ పేరు | వినడం, ఆలోచించి మాట్లాడటం | చదవడం, అర్థం చేసుకొని ప్రతిస్పందించడం | స్వీయరచన | పదజాలాభివృద్ధి | సృజనాత్మక వ్యక్తీకరణ | భాషను గురించి తెలుసుకోవడం | ప్రశంస | సబ్జెక్టు గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | |
| BT | | | | | | | | | |
| 1 | ఆకాశం నిండా | | | | | | | | |
| 2 | జారిన గుండె | | | | | | | | |
| 3 | మణిపూసలు | | | | | | | | |
| F1 | | | | | | | | | |
| 4 | త్యాగం | | | | | | | | |
| 5 | స్నేహబంధం | | | | | | | | |
| 6 | మ్రోగిన గంటలు | | | | | | | | |
| 7 | క్రీడా వార్త | | | | | | | | |
| F2 | | | | | | | | | |
| 8 | మేము సైతం | | | | | | | | |
| 9 | సోమనాద్రి | | | | | | | | |
| S1 | | | | | | | | | |
| 10 | ఓ కూనలమ్మ | | | | | | | | |
| 11 | మన భాషలు | | | | | | | | |
| 12 | కళ్ళుండీ చూడలేక | | | | | | | | |
| 13 | కుసుమోపదేశం | | | | | | | | |
| 14 | ఎలుకమ్మ పెళ్ళి | | | | | | | | |
| F3 | | | | | | | | | |
| 15 | మధువనం | | | | | | | | |
| 16 | నేనైతే . . . | | | | | | | | |
| 17 | సరదా పద్యాలు | | | | | | | | |
| 18 | ఎత్తుకు పై ఎత్తు | | | | | | | | |
| F4 | | | | | | | | | |
| S2 | | | | | | | | | |

Z.P. HIGH SCHOOL, ____________________

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** | **Sl. No :**

**Class: VI/Medium:** | **Subject: ENGLISH** | **Admn No:**

| Sl. No. | Name of the Lesson / Unit | Listening and Speaking 1 | Reading and Responding 2 | Convention of Writing 3 | Creative Writing 4 | Vocabulary 5 | Gramatical Awarness 6 | Subject Grade |
|---|---|---|---|---|---|---|---|---|
| BT | | | | | | | | |
| 1 | Peace and Harmony | | | | | | | |
| 2 | The lost casket | | | | | | | |
| F1 | | | | | | | | |
| 3 | What can a Dollar and Eleven cents do? | | | | | | | |
| 4 | An adventure | | | | | | | |
| F2 | | | | | | | | |
| S1 | | | | | | | | |
| 5 | Plant a tree | | | | | | | |
| 6 | The old man's Advice | | | | | | | |
| 7 | Rip Van Winkle | | | | | | | |
| F3 | | | | | | | | |
| 8 | P.T. Usha the Golden Girl | | | | | | | |
| 9 | Unity is strength | | | | | | | |
| F4 | | | | | | | | |
| 10 | Half of the price | | | | | | | |
| S2 | | | | | | | | |

Z.P. HIGH SCHOOL, ________________, ____________________ MANDAL

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** | **Sl. No :**

**Class: VII/Medium:** | **Subject: HINDI** | **Admn No:**

| क्र.सं. | पाठ का नाम | सुनना-भोलना 1 | अर्थ ग्रहण के सात 2 | लेखन 3 | शब्दावळि 4 | सृजनात्मक अभिव्यक्ति 5 | भाषके भारेमे 6 | सब्जेक्ट ग्रेड |
|---|---|---|---|---|---|---|---|---|
| BT | | | | | | | | |
| 1 | आम ले लो आम | | | | | | | |
| 2 | हमार गाँव | | | | | | | |
| 3 | रेलवे स्टेशन | | | | | | | |
| F 1 | | | | | | | | |
| 4 | बाजार | | | | | | | |
| 5 | मेरा परिवार | | | | | | | |
| 6 | चिडियाघर | | | | | | | |
| 7 | मैदान | | | | | | | |
| F 2 | | | | | | | | |
| S 1 | | | | | | | | |
| 8 | बाल दिबस | | | | | | | |
| 9 | चुक्की और जब्बार | | | | | | | |
| 10 | खुशियों की दुनिया | | | | | | | |
| 11 | उद्रयान | | | | | | | |
| F 3 | | | | | | | | |
| 12 | चुजा | | | | | | | |
| 13<br>14 | हिंद देश के निवासी<br>छुट्टी मनायें | | | | | | | |
| 15 | बच्चे वले क्रिकेट खेलने | | | | | | | |
| F 4 | | | | | | | | |
| S 2 | | | | | | | | |

**Z.P. HIGH SCHOOL, ________________, __________________ MANDAL**

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** **Roll. No :**

**Class: VII/Medium:** **Subject: MATHEMATICS** **Admn No:**

| Sl. No. | Name of the Lesson / Unit | Problem Solving 1 | Reasoning and Proof 2 | Communication 3 | Connections 4 | Representations 5 | Subject Grade |
|---|---|---|---|---|---|---|---|
| BT | | | | | | | |
| 1 | Knowing our numbers | | | | | | |
| 2 | Whole Numbers | | | | | | |
| 3 | Playing with numbers | | | | | | |
| F-1 | | | | | | | |
| 4 | Basic Geomatrical Ideas | | | | | | |
| 5 | Measures of Lines and Angles | | | | | | |
| 6 | Integers | | | | | | |
| 7 | Fractions and Decimals | | | | | | |
| F-2 | | | | | | | |
| S - 1 | | | | | | | |
| 8 | Data Handling | | | | | | |
| 9 | Introduction to Algebra | | | | | | |
| 10 | Perimeter and Area | | | | | | |
| F-3 | | | | | | | |
| 11 | Ratio and Proportion | | | | | | |
| 12 | Symmetry | | | | | | |
| F-4 | | | | | | | |
| 14 | Practical Geometry | | | | | | |
| 15 | Understanding 3D and 2D Shapes | | | | | | |
| S - 2 | | | | | | | |

apteachers.in

## Z.P. HIGH SCHOOL, ________________, ___________________ MANDAL

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** | **Roll No :**

**Class: VI/Medium:** | **Subject: GEN SCIENCE** | **Admn No:**

| Sl. No. | Name of the Lesson / Unit | Conceptual Understanding | Asking questions and making hypothesis | Experimentation and Field Investigation | Information Skills and Projects | Communication through drawing/ model making | Appreciation and Aesthetic Senses/values | Application to Daily Life / Concern to bio diversity | Subject Grade |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | |
| BT | | | | | | | | | |
| 1 | Our Food | | | | | | | | |
| 2 | Playing with magnets | | | | | | | | |
| 3 | Rain: Where does it come from? | | | | | | | | |
| F-1 | | | | | | | | | |
| 4 | What do animals eat? | | | | | | | | |
| 5 | Materials and things | | | | | | | | |
| 6 | Habitat | | | | | | | | |
| 7 | Separation of substances | | | | | | | | |
| 8 | Fiber and fabric | | | | | | | | |
| F-2 | | | | | | | | | |
| S-1 | | | | | | | | | |
| 9 | Plants: Parts and Functions | | | | | | | | |
| 10 | Changes around us | | | | | | | | |
| F-3 | | | | | | | | | |
| 11 | Water in our life | | | | | | | | |
| 12 | Simple electrical circuits | | | | | | | | |
| 13 | Learning how to measure | | | | | | | | |
| F-4 | | | | | | | | | |
| 14 | Movements in animals | | | | | | | | |
| 15 | Light, Shadow and images | | | | | | | | |
| 16 | Living and non-living | | | | | | | | |
| S - 2 | | | | | | | | | |

apteachers.in

**Z.P. HIGH SCHOOL, ________________, ___________________ MANDAL**

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** | **Roll No :**

**Class: VI/Medium:** | **Subject: SOCIAL** | **Admn No:**

| Sl. No. | Name of the Lesson / Unit | Conceptual Understanding | Reading Comprehension Interpreting any text | Information Skills | Responding on Social and Contemporary Issues | Mapping skills picture reading skills | Appreciations and Sensitive | Subject Grade |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | |
| BT | | | | | | | | |
| 1 | Reading and making Maps | | | | | | | |
| 2 | Globe - A model of the Earth | | | | | | | |
| 3 | From gathering food to growing food - The earliest people | | | | | | | |
| 4 | Land forms of Andhra Pradesh - Part-A | | | | | | | |
| | Penmakuru-A village in the Krishna Delta Part-B | | | | | | | |
| F-1 | | | | | | | | |
| 5 | Salakamcheruvu-A village on the plateau | | | | | | | |
| 6 | Koonavaram- A tribal village in the hills | | | | | | | |
| 7 | Agriculture in our times | | | | | | | |
| 8 | Trade in agricultural produce - Part-A | | | | | | | |
| | Trade in agricultural produce Part - B | | | | | | | |
| 9 | Community decision making in a tribe | | | | | | | |
| 10 | Emergence of Kingdoms and Republics | | | | | | | |
| 11 | First Empires | | | | | | | |
| F-2 | | | | | | | | |
| S1 | | | | | | | | |
| 12 | Democratic Government | | | | | | | |
| 13 | Village Panchyats | | | | | | | |
| 14 | Local Self-Governments in Urban Areas | | | | | | | |
| 15 | Diversity in our society | | | | | | | |
| 16 | Towards Gender Equality | | | | | | | |
| 17 | Religion and Society in early times | | | | | | | |
| F-3 | | | | | | | | |
| 18 | Devotion and love towards God | | | | | | | |
| 19 | Language, writing and great books | | | | | | | |
| 20 | Sculpture and buildings | | | | | | | |
| F-4 | | | | | | | | |
| S-2 | | | | | | | | |

**Z.P. HIGH SCHOOL, ________________, __________________ MANDAL**

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** | **Roll No :**

**Class: VII /Medium:** | **Subject:** | **TELUGU** | **Admn No:**

| క్రమ సంఖ్య | పాఠం / యూనిట్ పేరు | వినడం, ఆలోచించి మాట్లాడటం | చదవడం, అర్థం చేసుకొని వ్యక్తీకరించడం | స్వీయరచన | పదజాలాభివృద్ధి | సృజనాత్మక వ్యక్తీకరణ | భాషను గురించి తెలుసుకోవడం | ప్రశంస | సబ్జెక్టు గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | |
| BT | | | | | | | | | |
| 1 | శ్రీలు పొంగిన జీవగడ్డ | | | | | | | | |
| 2 | అతిథి మర్యాద | | | | | | | | |
| 3 | మేలిమి ముత్యాలు | | | | | | | | |
| 4 | ప్రకృతి ఒడిలో | | | | | | | | |
| 5 | అద్భుతమైన సెలవులు | | | | | | | | |
| F1 | | | | | | | | | |
| 6 | శిల్పి | | | | | | | | |
| 7 | భూదానం | | | | | | | | |
| 8 | పిల్లలకో ఉత్తరం | | | | | | | | |
| 9 | ప్రకటన | | | | | | | | |
| F2 | | | | | | | | | |
| 10 | చెట్టు | | | | | | | | |
| S1 | | | | | | | | | |
| 11 | ? | | | | | | | | |
| 12 | తెలుగు వెలుగులు | | | | | | | | |
| 13 | బాల్య క్రీడలు | | | | | | | | |
| 14 | గుశ్వం | | | | | | | | |
| F3 | | | | | | | | | |
| 15 | సీత-ఇష్టాలు | | | | | | | | |
| 16 | కరపత్రం | | | | | | | | |
| 17 | ఆడినమాట | | | | | | | | |
| 18 | అసామాన్యులు | | | | | | | | |
| F4 | | | | | | | | | |
| S2 | | | | | | | | | |

Z.P. HIGH SCHOOL, ________________, ____________________ MANDAL

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** | **Sl. No :**

**Class: VII/Medium:** | **Subject: HINDI** | **Admn No:**

| क्र.सं. | पाट का नाम | सुनना-भोलना | अर्थ ग्रहण के सात | लेखन | शब्दावळि | सृजनात्मक अभिव्यक्ति | भाषके भारेमे | सब्जेक्ट ग्रेड |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | |
| BT | | | | | | | | |
| 1 | मन करता है । | | | | | | | |
| 2 | सच्चा दोस्त | | | | | | | |
| 3 | कंजूस सेठ | | | | | | | |
| 4 | हिन्दी दिवस | | | | | | | |
| F 1 | | | | | | | | |
| 5 | आसमान गिरा | | | | | | | |
| 6 | छुट्टी पत्र | | | | | | | |
| F 2 | | | | | | | | |
| S 1 | | | | | | | | |
| 7 | स्वच्छता और स्वस्थ्य | | | | | | | |
| 8 | हमारं त्योहार | | | | | | | |
| 9 | बादल | | | | | | | |
| 10 | चारमीनार | | | | | | | |
| 11 | गुसाडी | | | | | | | |
| 12 | कबीर के दोहे | | | | | | | |
| 13 | प्यारी बिटिया | | | | | | | |
| F 3 | | | | | | | | |
| 14 | साथी की सहायता | | | | | | | |
| 15 | साहसी सुनीता | | | | | | | |
| 16 | अपना प्यारा भारत देश | | | | | | | |
| 17 | आत्मविश्वास | | | | | | | |
| 18 | घंटे की आवाज | | | | | | | |
| F 4 | | | | | | | | |
| S 2 | | | | | | | | |

Z.P. HIGH SCHOOL, ________________, __________________ MANDAL

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** **Sl. No :**

**Class: VII /Medium:** **Subject:** **ENGLISH** **Admn No:**

| Sl. No. | Name of the Lesson / Unit | Listening and Speaking 1 | Reading and Responding 2 | Convention of Writing 3 | Creative Writing 4 | Vocabulary 5 | Gramatical Awarness 6 | Subject Grade |
|---|---|---|---|---|---|---|---|---|
| BT | | | | | | | | |
| 1 | The Town mouse and the Country Mouse | | | | | | | |
| 2 | C.V. raman, The Pride of India | | | | | | | |
| F1 | | | | | | | | |
| 3 | Puru, The brave | | | | | | | |
| 4 | Alone at sea & Across the Atlantic | | | | | | | |
| F2 | | | | | | | | |
| S1 | | | | | | | | |
| 5 | Tenali Pints a Horse | | | | | | | |
| 6 | A Trip to Andman | | | | | | | |
| 7 | A Hero | | | | | | | |
| F3 | | | | | | | | |
| 8 | The wonderful world of chess | | | | | | | |
| 9 | The Open window | | | | | | | |
| F4 | | | | | | | | |
| 10 | Snakes in India | | | | | | | |
| S2 | | | | | | | | |

**Z.P. HIGH SCHOOL, ________________, ____________________ MANDAL**

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** **Sl. No :**

**Class: VII /Medium:** **Subject: MATHS** **Admn No:**

| Sl. No. | Name of the Lesson / Unit | Problem Solving 1 | Reasoning and Proof 2 | Communication 3 | Connections 4 | Representations 5 | Subject Grade |
|---|---|---|---|---|---|---|---|
| BT | | | | | | | |
| 1 | Integers | | | | | | |
| 2 | Fractions, Decimals | | | | | | |
| | Rational Numbers | | | | | | |
| F-1 | | | | | | | |
| 3 | Simple Equations | | | | | | |
| 4 | Lines and Angles | | | | | | |
| 5 | Triangle and its properties | | | | | | |
| F-2 | | | | | | | |
| S-1 | | | | | | | |
| 6 | Ratio - Applications | | | | | | |
| 7 | Data handling | | | | | | |
| 8 | Congruency of Triangles | | | | | | |
| F-3 | | | | | | | |
| 9 | Constructions of Triangles | | | | | | |
| 10 | Algebraic expressions | | | | | | |
| 11 | Exponents | | | | | | |
| 12 | Quadrilaterals | | | | | | |
| F-4 | | | | | | | |
| 14 | Area and Perimeter | | | | | | |
| 15 | Understanding 3D and 2D Shapes | | | | | | |
| 16 | Symmetry | | | | | | |
| S - 2 | | | | | | | |

**Z.P. HIGH SCHOOL, ________________, __________________ MANDAL**

# PUPIL'S PROGRESS REPORT

| Pupil Name : | | Roll No : | |
|---|---|---|---|
| Class: VII/Medium: | Subjct: GENERAL SCIENCE | Admn No: | |

| Sl. No. | Name of the Lesson / Unit | Conceptual Understanding | Asking questions and making hypothesis | Experimentation and Field Investigation | Information Skills and Projects | Communication through drawing/ model making | Appreciation and Aesthetic Senses/values | Application to Daily Life / Concern to bio diversity | Subject Grade |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | |
| BT | | | | | | | | | |
| 1 | Food Components | | | | | | | | |
| 2 | Acids and Bases | | | | | | | | |
| 3 | Animal Fiber | | | | | | | | |
| F-1 | | | | | | | | | |
| 4 | Motion and Time | | | | | | | | |
| 5 | Temperature and its measurement | | | | | | | | |
| 6 | Weather and Climate | | | | | | | | |
| 7 | Electricity | | | | | | | | |
| 8 | Air, winds and cyclones | | | | | | | | |
| F-2 | | | | | | | | | |
| S-1 | | | | | | | | | |
| 9 | Reflection of light | | | | | | | | |
| 10 | Nutrition in plants | | | | | | | | |
| 11 | Respiration in organisms | | | | | | | | |
| 12 | Reproduction in plants | | | | | | | | |
| F-3 | | | | | | | | | |
| 13 | Seed dispersal | | | | | | | | |
| 14 | Water | | | | | | | | |
| 15 | Soil: Our life | | | | | | | | |
| 16 | Forest: Our life | | | | | | | | |
| F-4 | | | | | | | | | |
| 17 | Changes around us | | | | | | | | |
| S-2 | | | | | | | | | |

**Z.P. HIGH SCHOOL, ________________, ___________________ MANDAL**

# PUPIL'S PROGRESS REPORT

**Pupil Name :** | **Roll No :**

**Class: VII/Medium:** | **Subj: SOCIAL** | **Admn No:**

| Sl. No. | Name of the Lesson / Unit | Conceptual Understanding 1 | Reading Comprehension Interpreting any text 2 | Information Skills 3 | Responding on Social & Contemporary Issues 4 | Mapping skills picture reading skills 5 | Appreciations and Sensitive 6 | Subject Grade |
|---|---|---|---|---|---|---|---|---|
| BT | | | | | | | | |
| 1 | Reading Maps of Different Kinds | | | | | | | |
| 2 | Rain and Rivers | | | | | | | |
| 3 | Tanks and Ground Water | | | | | | | |
| 4 | Oceans and Fishing | | | | | | | |
| F-1 | | | | | | | | |
| 5 | Europe | | | | | | | |
| 6 | France - A European Country | | | | | | | |
| 7 | Africa | | | | | | | |
| 8 | Nigeria - An African Country | | | | | | | |
| 9 | Handicrafts and Handlooms | | | | | | | |
| 10 | Industrial Revolution | | | | | | | |
| F-2 | | | | | | | | |
| S - 1 | | | | | | | | |
| 11 | Production in a Factory - A paper mill | | | | | | | |
| 12 | Importance of Transport System | | | | | | | |
| 13 | New Kings and Kingdoms | | | | | | | |
| 14 | The Kakatiyas - Emergence of a | | | | | | | |
| 15 | The Kings of Vijayanagara | | | | | | | |
| F - 3 | | | | | | | | |
| 16 | Mughal Empire | | | | | | | |
| 17 | Establishment of British Empire in India | | | | | | | |
| 18 | Making of Laws in the State Assembly | | | | | | | |
| 19 | Implementation of Laws in the District | | | | | | | |
| 20 | Caste Discrimination and the Struggle | | | | | | | |
| F - 4 | | | | | | | | |
| 21 | Livelihood and Struggles of Urban | | | | | | | |
| 22 | Folk - Religion | | | | | | | |
| 23 | Devotional Paths to the Divine | | | | | | | |
| 24 | Rulers and Buildings | | | | | | | |
| S - 2 | | | | | | | | |

## *అధ్యాయం - 1*

# నిరంతర సమగ్ర మూల్యాంకనం - ఆవశ్యకత

భారతదేశం భవిష్యత్తు తరగతిగది నాలుగు గోడలమధ్య రూపుదిద్దుకుంటోంది అని కొఠారి కమీషన్ దేశ ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ పాఠశాల వ్యవస్థలపై అచంచల విశ్వాసాన్ని వ్యక్తీకరించింది. విద్యద్వారా మాత్రమే ఆధునిక భారతాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుందని రాజ్యాంగ నిర్మాతలు విద్యారంగానికి పెద్దపీట వేశారు. చదువు అందరికీ అందుబాటులోకి తీసుకురావడంకోసం వేల సంఖ్యలో పాఠశాలల స్థాపన, ఉపాధ్యాయ నియామకాలు జరుగుతూనే ఉన్నాయి. బోధనా సామగ్రి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వృత్యంతర శిక్షణలు పాఠశాలలను బలోపేతం చేస్తున్నాయి.

ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. మరోవైపు బడి తన సామాజిక బాధ్యతనుండి దూరమవుతున్న వైనం ఆందోళనకర పరిస్థితులకు దారితీస్తోంది. చదువులు తమ అర్థాన్ని, స్వభావాన్ని మార్చుకుంటున్నాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మొత్తం సమాజం చదవు అంటే మార్కులు, ర్యాంకులు మాత్రమే అని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. మార్కుల సాధనే ధ్యేయంగా అధికారులు, పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఎక్కువ మార్కులు సాధించిన పాఠశాలలను గొప్ప పాఠశాలలుగా ఆ దిశలో పనిచేస్తున్న ఉపాధ్యాయులే మంచి ఉపాధ్యాయులుగా గుర్తింపబడుతున్నారు. ప్రైవేటు రంగంలో ఈ ధోరణి అనారోగ్యకర పోటీకి దారితీసింది. పిల్లలను నాలుగు గోడల మధ్య బందీలుగా చేసి వారి బాల్యాన్ని హరించి వారిని మార్కులు సాధించే యంత్రాలుగా తయారుచేయడమే పాఠశాలల ప్రధాన ధ్యేయం అన్నట్లుగా మారిపోయింది.

ఇది పిల్లల శారీరక, మానసిక వికాసాలమీద తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. సాంఘికీకరణకు అవకాశంలేని, ఉద్వేగ నియంత్రణలేని వ్యక్తులుగా పాఠశాలల్లో ఎదుగుతున్న రేపటితరం తీవ్రమైన వత్తిడికి వ్యాకులతకు గురౌతున్నారు. మూసపోసిన సాంప్రదాయక బోధనావిధానాలు, యాంత్రికమైన బోధనా వ్యూహాలు పిల్లల్లో పరీక్షల పట్ల తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. కొన్ని సందర్భాలలో ఇవి పిల్లల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. ఈ విషాదకర పరిణామాల నేపథ్యంలో పాఠశాలలో నేర్పుతున్న చదవులను జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005 నిశితంగా విమర్శించింది.

ప్రజాస్వామ్యంపేరిట పాఠశాలల్లో అమలవుతున్న విధానాలు పిల్లల ఆలోచనా శక్తిని అణచివేస్తున్నాయని, ధైర్యంగా ప్రశ్నించలేని, సృజనాత్మకంగా ప్రవర్తించలేని దుర్బలులుగా పిల్లలను మార్చివేస్తున్నాయని విమర్శించింది. ఏళ్ళతరబడి మార్పుకు నోచుకోని పాఠ్యపుస్తకాలు, బోధనా విధానాలు, పరీక్షాపద్ధతులు మొదలైనవన్నీ బట్టీపట్టడమే ఏకైక లక్ష్యంగా పాఠశాలలు పనిచేయడానికి కారణమవుతున్నాయని తీవ్రమైన అభ్యంతరాన్ని వ్యక్తంచేసింది. పిల్లల అవసరాలకు, ఆకాంక్షలకు సంబంధంలేని పాఠ్యాంశాలు, నిజజీవిత అన్వయానికి నోచుకోని బోధనా పద్ధతులు పిల్లలపై కలిగిస్తున్న వత్తిడి, భవిష్యత్తులో సమాజంమీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని ఈ ధోరణిని తక్షణం

సమస్కరించుకోవలసిన సమయం ఆసన్నమైందని హెచ్చరించింది. పట్టాలు పుచ్చుకోవడం తప్ప రోజు వారీ జీవితంలో ఎదురయ్యే అతి చిన్న సమస్యను కూడా పరిష్కరించుకోలేని వెన్నెముక లేని వ్యక్తులను తయారుచేసే విద్యాప్రణాళికలు, పాఠ్యప్రణాళికలు, పరీక్షా పద్ధతులు పునర్నిర్మాణం చేసుకోవడం తక్షణ అవసరంగా పేర్కొంది. చదవు అంటే తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం నుండి వినిపించే సమాచారాన్ని మౌనంగా వినడం కాదని విభిన్న కృత్యాలలో పాల్గొంటూ తమ అనుభవాలను జోడించుకుంటూ సొంతంగా జ్ఞానాన్ని నిర్మించుకోవడమని స్పష్టంగా సూచించింది. మూల్యాంకనం పేరిట నిర్వహించే పరీక్షలు పిల్లలు ఎంత ఎక్కువ సమాచారాన్ని గుర్తుపెట్టుకోగలుగుతన్నారనే అంశంపైన మాత్రమే ఆధారపడుతున్నాయి తప్ప పిల్లలు ఏ ఏ సామర్థ్యాలు ఎంతవరకు సాధించారో తెలుసుకోవడాన్ని పాఠశాలలు అవసరమైన అంశంగా గుర్తించడం లేదు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ యంత్రాంగం అంతా పరీక్షలను నిర్వహించడం అత్యంత సంక్లిష్టమైన కార్యక్రమంగా మార్చివేశారు. ఇది మాస్‌కాపీయింగ్ కు ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించి పరీక్షలలోను, ఫలితాలలోను అనేక మోసాలకు దారితీస్తుంది. మూల్యాంకన ప్రధాన ఉద్దేశ్యం విద్యాలక్ష్యాల సాధనగా ఉండాలే తప్ప మార్కులు, ర్యాంకులు కాదని స్పష్టం చేసింది.

విద్యా హక్కు చట్టం – 2009 కూడా పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసాలకు తోడ్పడేలా పాఠశాలల్లో అభ్యసన అనుభవాలు కల్పించాలని తరగతికి నిర్ధారించిన సామర్థ్యాలను సాధించడం అవసరమని ఇందుకు ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని సూచించింది. పిల్లలను మార్కులు, ర్యాంకుల వత్తిడికి గురిచేయకుండా భారంలేని విద్యను అందించాలని పిల్లల ప్రగతిని నిరంతర సమగ్ర మూల్యాంకనం చేయడం ద్వారా వారి సంపూర్ణ వికాసానికి కృషిచేయాలని నిర్దేశించింది.

మూల్యాంనం పేరుతో ప్రస్తుతం తరగతి గదులలో అమలవుతున్న పరీక్షలు పిల్లల జ్ఞానాన్ని ముఖ్యంగా గుర్తుపెట్టుకునే సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నాయే తప్ప తరగతిగదిలో పొందిన జ్ఞానాన్ని నిత్యజీవితంలో ఎలా వినియోగించుకోగలుగుతున్నారు, ప్రకృతిపట్ల, పర్యావరణం పట్ల, సమాజంపట్ల ఎలాంటి వైఖరులు కలిగి ఉన్నారు, జీవ వైవిధ్యంపట్ల ఎలా స్పందించగలుగుతున్నారు అనే అంశాలేవీ మూల్యాంకనంలో లేకపోవడం విద్యా లక్ష్యాల చట్ట స్ఫూర్తికే వ్యతిరేకమౌతుందని గుర్తించాలి. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో అమలవుతున్న బోధనా పద్ధతులను గురించి, పాఠ్యప్రణాళికలను గురించి, పరీక్షా విధానాలను గురించి పునరాలోచించవలసిన అవసరం ఏర్పడిందని సంస్కరించుకోవలసిన సమయం ఆసన్నమైందని అర్థమౌతోంది.

# రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి చట్రం - 2011 - దృక్పథం

పిల్లలకు పాఠశాలలో అందజేయవలసిన అభ్యసనానుభవాల నేపథ్యంలో వ్యక్తిపరంగానూ, సమాజ పరంగానూ విద్యాలక్ష్యాలను రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధిపత్రం వివరిస్తుంది. పాఠశాల విద్యా కార్యక్రమాలకు, పాఠ్యప్రణాలిక, పాఠ్యపుస్తకాల అభివృద్ధికి ఇది మార్గదర్శకంగా నిలుస్తుంది. విద్యాలక్ష్యాలను సాధించడానికి ప్రణాళికాబద్ధమైన కృత్యాల రూపకల్పన, బోధనాంశాల, బోధనావిధానాల ఎంపిక, సామాగ్రి, మూల్యాంకన విధానాలు మొదలైనవాటిపై ప్రణాళికలు రూపొందించుకోవడం అవసరమని రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం సూచించింది. తద్వారా పిల్లల్లో గుణాత్మకమైన విద్యను సాధించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది.

తరగతి గదులలోను, పాఠశాలల్లోను అమలుచేయవలసిన అనేక అంశాలకు ఆధారంగా విద్యాప్రణాళిక, బోధనావ్యూహాలు బోధన పద్ధతులు, సామగ్రి, మాపనం, ఉపాధ్యాయుల తయారీ, పాఠశాలల మానిటరింగ్ మొదలైన విద్యకు సంబంధించిన అన్ని అంశాలను రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం విపులంగా వివరిస్తుంది.

## రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం - 2011 - మూల్యాంకనం

పిల్లలు అభ్యసనంలో ఏ స్థాయిలో ఉన్నారో, ఎలా నేర్చుకుంటున్నారో తెలుసుకునేందుకు మూల్యాంకనం ఉపాధ్యాయునికి ఉపకరిస్తుంది. జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరుల, విశ్లేషణా సామర్థ్యాలు, విలువలు, నైతిక ప్రవర్తనావళి మొదలైన అంశాలన్నింటిని బోధనాభ్యసన ప్రక్రియలలో భాగంగా మూల్యాంకనం చేయాలి. ఇది పిల్లవానికి సంబందించిన సమగ్ర సమాచారంతో కూడినదిగా ఉండాలి. అంటే శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసాలన్నింటిని ఎప్పటికప్పుడు సమగ్రంగా, నిరంతరంగా మాపనం చేయాలి. ఇలా చేయడంవల్ల పిల్లవాణ్ణి అన్ని కోణాలలో అర్థంచేసుకోవడానికి వీలు కలుగుతుంది.

మూల్యాంకనం కేవలం రాతపరీక్షలకు మాత్రమే పరిమితం కాదు. ఇది సామర్థ్య ఆధారితంగా, విద్యాప్రమాణాల సాధనను పరిశీలించేదిగా ఉండాలి. మూల్యాంకనంలో మౌఖిక పరీక్షకు కూడా స్థానం ఉండాలి. విద్యార్థి తన ఆలోచనలను, భావాలను వ్యక్తీకరించడానికి, సొంతంగా రాయడానికి అవకాశం కల్పించేదిగా ఉండాలి. పిల్లల నైపుణ్యాలను, విశ్లేషణాశక్తిని, సృజనాత్మకతను మాపనం చేసేందుకు అనువుగా ఉండాలి.

## నిర్బంధ ఉచిత విద్యా హక్కు చట్టం - 2009 - మూల్యాంకనం

విద్యను పొందే హక్కుతోపాటు విద్యా నాణ్యతపై కూడా ఆర్.టి.ఇ. దృష్టిసారించింది. ఎలిమెంటరీ విద్యలో గుణాత్మకత సాధనకు అవసరమైన నియమావళిని ఆర్.టి.ఇ. చట్టంలోని 5వ భాగం పేర్కొంది.

పాఠ్యప్రణాళిక, మూల్యాంకనం రూపొందించడంలో కింది అంశాలు దృష్టిలో పెట్టుకోవాలని సూచించింది.

- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా పాఠ్యాంవాలు ఉండాలి..
- పిల్లవాని సమగ్ర అభివృద్ధి జరగాలి.
- పిల్లల్లో జ్ఞానాన్ని, శక్తులను నైపుణ్యాలను పెంపొందించాలి.
- బాలల పూర్తిసామర్థ్యంమేరకు శారీరక, మానసిక సామర్థ్యాల అభివృద్ధి జరగాలి.
- పిల్లల మనసులు గాయపరచకుండా పిల్లలను నిర్భయంగా, ఆందోళన ఒత్తిళ్ళు లేకుండా చేసి వారు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా వ్యక్తంచేసేలా చూడాలి, దానికి సహాయపడాలి మరియు ప్రోత్సహించాలి.
- పిల్లలను కేంద్రంగా చేసుకొని వారు నేర్చుకునే పద్ధతుల్లో, అనువైన విధానాల్లో అనగా ఆవిష్కరణ, పరిశీలన, పరిశోధన, కనుగొనడం ద్వారా నేర్చుకొనేలా బోధనాభ్యసన ప్రక్రియలు ఉండాలి.
- పిల్లవాడి జ్ఞాన అవగాహనను, అర్థంచేసుకున్న విదానాన్ని, జ్ఞానాన్ని నిజజీవిత సన్నివేశాలలో వినియోగించే సామర్థ్యాన్ని సమగ్రంగా నిరంతరంగా మూల్యాంకనం చేయాలి.
- ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేంత వరకు ఏ పిల్లవాడు ఎలాంటి బోర్డ్ పరీక్షకు హాజరు కావలసిన అవసరం లేదు.
- బాలుడు / బాలిక ఎలిమెంటరీ విద్య పూర్తి చేసిన తరువాత సూచించిన ప్రకారం వారికి ధృవీకరణ పత్రం ఇవ్వాలి.

## జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005

దేశ విద్యా వ్యవస్థ ఆధునీకరణకు ఒక సాధనం జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005.

## ఎన్.సి.ఎఫ్ – 2005 నిర్దేశించిన సూత్రాలు

- బడి బయట జీవనానికి జ్ఞానాన్ని అనుసంధానం చేయడం.
- బట్టీ పద్ధతుల నుండి అభ్యసనను దూరంచేయడం.
- పాఠ్యపుస్తక కేంద్రంగా కాకుండా పిల్లల్లో సమగ్ర వికాసానికి పాఠ్యప్రణాళికను పరిపుష్టం చేయడం.
- పరీక్షలను మరింత సరళంచేసి తరగతి గది జీవనానికి అనుసంధానం చేయడం.
- దేశ ప్రజాస్వామిక నియమాలకు లోబడి పిల్లల ఆసక్తులు, అభిరుచులను అభివృద్ధిపరచడం.

## రాష్ట్ర దృక్పథం (Vision of the State)

రాష్ట్రంలోని పిల్లలందరూ ఉన్నతస్థాయి గుణాత్మక విద్య పొందాలనేది రాష్ట్ర ప్రభుత్వ దృక్పథం. ఇతరులపట్ల స్పందించే వైఖరులను కలిగిఉండే బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు రూపొందాలి. తమ పరిసరాలపట్ల పరిజ్ఞానం కలిగిఉండి, విమర్శనాత్మకంగా పరిసరాలపట్ల ఆలోచించగలగాలి. జాగ్రత్తగా వినిని నిర్భయంగా మాట్లాడ గలగాలి. విన్నదాన్ని, చదివినదాన్ని అవగాహన చేసుకోవాలి. ప్రశ్నించే మనస్తత్వం కలలిగి ఉండాలి. ఈ నైపుణ్యాలను ఉపాధ్యాయుడు పెంపొందించాలి. పిల్లలు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తీకరించగలిగి సందేహనివృత్తి చేసుకునేందుకు వీలుగా స్నేహపూరిత అభ్యసన వాతావరణంలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. సమాజం నుండి నేర్చుకుని, నేర్చుకున్న దాన్ని తరగతి గదిలో ఉపాధ్యాయులు ఆచరణలో పెట్టాలి. పాఠశాలను సమాజం తనదిగా భావించి, పాఠశాల దైనందిన కార్యకలాపాల్లో పాల్గొనాలి. యాంత్రికత, భౌతికత, పోటీతత్వం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రతిస్పందన, సహకార గుణాలకు పాఠశాల చోటు కల్పించాలి. మానవీయ, నైతిక విలువలను పెంపొందింపజేయాలి.

## విద్యాహక్కుచట్టం – నిరంతర సమగ్ర మూల్యాంకనం

భారత రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కుగా నిర్ణయించడం మన ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలంతా తప్పనిసరిగా బడిలో చేరి నాణ్యమైన విద్యను పొందాలి. పిల్లలంతా పాఠశాలలో చేరడంతో సరిపోదు. వారు బడిలో ప్రాథమిక విద్య పూర్తిఅయ్యేదాకా కొనసాగాలి. నాణ్యమైన విద్యను పొందాలి. నేర్చుకుంటున్న విద్య నాణ్యమైనదా కాదా అనేది మూల్యాంకనం చేయవలసిన అవసరం ఉంది. ఇంతవరకు పిల్లలను పాఠశాలలకు తీసుకురావడం వారికి మంచి విద్య అందేలా కృషిచేయడం అన్నది ఉపాధ్యాయుల నైతిక అంశంగా ఉన్నది. కానీ నేడు అది చట్టబద్ధమయింది. విద్యాహక్కుచట్టం అధ్యాయం 5, సెక్షన్ 29 సబ్‌సెక్షన్ 2 ప్రకారం పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యాంకనం చేయాలని నిర్దేశించింది. సమగ్రంగా అంటే పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, సాంస్కృతిక, ఉద్వేగ అంశాలన్నింటిని మదింపు చేయాలి. విద్యాహక్కుచట్టం మూల్యాంకన విధానాన్ని నిర్ధారించేటపుడు ఏ ఏ అంశాలు పరిగణనలోకి తీసుకోవాలో స్పష్టంగా సూచించింది.

- రాజ్యాంగంలో పొందుపరచిన విలువలు ఎంతవరకు పిల్లల సాధించారో మూల్యాంకనం చేయాలి.
- పిల్లల శారీరక, మానసిక, ఉద్వేగ అంశాలన్నింటిని అనగా సర్వతోముఖ వికాసాన్ని మదింపు చేయాలి.
- పిల్లలు సాధించిన జ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలు మదింపు చేయాలి.
- బాలల పూర్తి సామర్థ్యం మేరకు శారీరక, మానసిక శక్తులు అభివృద్ధి చెందాయో లేదో మదింపు చేయాలి.

- సాధ్యమయినంత వరకు మాతృభాషలో బోధన జరుగుతోందా లేదో మదింపుచేయాలి.
- భయరహిత వాతావరణంలో భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తంచేయడాన్ని మదింపుచేయాలి.
- పిల్లలు జ్ఞానాన్ని అర్థం చేసుకొనే విధానాన్ని దానిని వివిధ సందర్భాలలో అన్వయించుకొనగలిగే సామర్థ్యాన్ని మదింపు చేయాలి.

విద్యాహక్కు చట్టం సూచించిన విధంగా మదింపు చేయడమంటే పిల్లల సామర్థ్యాల సాధనతోపాటు, బోధనాభ్యసన ప్రక్రియను ఉపాధ్యాయుని పనితీరును కూడా పరిగణనలోకి తీసుకోవలసి వుంటుంది. అంటే మూల్యాంకనం ఉపాధ్యాయుని పనితీరుతో ముడిపడిన అంశంగా గుర్తించాలి. బోధనాభ్యసన ప్రక్రియ శిశుకేంద్రీకృతంగా ఉందా లేదా అనేది మూల్యాంకనం నిర్ధారించాలి. అంటే దీనిలో జ్ఞానాన్ని కాకుండా దానియనని అన్వయించుకునే విధానాన్ని మూల్యాంకనం చేయాలి. అన్వయం అనేది నేర్చుకొన్న జ్ఞానాన్ని నిత్యజీవితంలో ఉపయోగించడం, తదుపరి అంశాలు నేర్చుకోవడానికి ఉపయోగించుకోవడం అనే అంశాలు మూల్యాంకనం చేయాలి. ఇలాంటి మదింపు నిర్వహించాలి అంటే ప్రస్తుతం ఉన్న ప్రశ్నల స్వభావం మారాల్సి వుంటుంది. దానితోపాటు మూల్యాంకనం నిరంతరంగాను, సమగ్రంగాను నిర్వహించాలికాబట్టి ప్రత్యేకంగా బోర్డు పరీక్షల అవసరం లేదని కూడా సూచించింది.

మూల్యాంకనం సమగ్రంగా సమర్థవంతంగా నిర్వహించాలి అంటే నిర్ధారిత సమయంలోపు పాఠ్యాంశాలన్నీ పూర్తిచేయడం కూడా ఉపాధ్యాయుల బాధ్యతగా విద్యాహక్కుచట్టం ప్రతిపాదించింది. నిరంతర సమగ్ర మూల్యాంకనం ఆధారంగా ప్రతి విద్యార్థి నేర్చుకొనే సామర్థ్యాన్ని అంచనావేసి దాని ఆధారంగానే అదనపు బోధన అందించడం. పిల్లల ప్రగతిని వారు నేర్చుకొనే విధానాన్ని మదింపుచేసి తల్లిదండ్రులు, సంరక్షకుల సమావేశాలలో వారి ప్రగతిని ప్రదర్శించాలని కూడా సూచించింది.

సెక్షన్ 23 సబ్ సెక్షన్ (1) ప్రకారం నియమితులైన టీచర్లు ఈ కింద పేర్కొన్న విధులను నిర్వర్తించాలి.

ఎ) బడికి హాజరు కావటంతో సమయాన్ని, క్రమబద్ధతనీ పాటించాలి.

బి) సెక్షన్ 29 సబ్ సెక్షన్ (2) లోని అంశాల ప్రకారం పాఠ్యాంశాలను చేపట్టి పూర్తి చెయ్యాలి.

సి) నిర్ధారిత సమయంలోపు పాఠ్యాంశాలన్నింటినీ పూర్తి చెయ్యాలి.

***ఆర్.టి.ఇ. విద్యాహక్కు చట్టం – 2009***

# *అధ్యాయం - 2*

# రాజ్యాంగపు విలువలు

## రాజ్యాంగపు విలువలను పాఠ్యాంశాలలో చేర్చి బోధన కొనసాగించడం

విద్యాహక్కు చట్టం-2009 సెక్షన్ 29లో సూచించిన అంశాలలో సెకండరి స్థాయి విద్యార్థులలో రాజ్యాంపు విలువలను పెంపొందించాల్సిన అవసరాన్ని నిర్దేశించింది. అట్టి రాజ్యాంగ విలువలను పాఠ్యాంశంలో బోదనచేసేటప్పుడు ఉపాధ్యాయుడు గుర్తించి విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉంది. ఎందుకనగా రాజ్యాంగపు విలువలను విద్యార్థులలో కలిగించనట్లైతే ఉత్తమ పౌరులుగా కాలేరు.

భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్ల విశిష్టమైనది. మన ఆశయాలు, రాజ్యాంగపు లక్ష్యాలను తెలపాల్సిన అవసరం ఎంతైనావుంది.

ముఖ్యంగా రాజ్యాంగపు విలువలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం ప్రజాస్వామ్యం వంటివి అత్యంత కీలకమైనది. భారత రాజ్యాంగపు ప్రవేశికలో పౌరులందరికి సాంఘీక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందిస్తూ ఆలోచనలో, భావప్రకటనలో విశ్వాసంలో ధర్మం మరియు ఆరాధనలో స్వాతంత్ర్యాన్ని చేకూర్చుటకు హామీనిస్తుంది.

విద్యార్థులలో అట్టి రాజ్యాంపు విలువలను ఈ క్రింది విధంగా పెంపొందించాల్సిన అవసరం కలదు.

### 1. ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యం ప్రభుత్వ విధానంకాదు. అది ఒక జీవన విధానంగా విద్యార్థులలో కలగచేయాలి. అది విజయవంతం కావాలంటే పైన చెప్పబడిన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం న్యాయం సమకూర్చి పరిస్థితులను సాదించుకోవాలి. సామాజిక న్యాయం ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠపరుస్తుంది. ప్రజల శ్రేయస్సునే లక్ష్యంగా తీసుకొనే రాజకీయపార్టీలు వాటి నుండి వచ్చిన రాజకీయనాయకులను నడిపించే బాధ్యత పౌరులపై ఎంతైనావుంది. అప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. అటువంటి కాబోయే పౌరులను తరగతి గదిలోనే తయారుచేసే బాధ్యత మనది కాదా!

ఉదా: దినసరి కార్మికులు స్థితిగతులు, జీవన విధానం అనే పాఠాన్ని బోదించేటప్పుడు చర్చ నిర్వహించడం ద్వారా విద్యార్థులు చర్చలో పాల్గొని ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం.

## 2. స్వేచ్ఛ

వ్యక్తి తమ తమ భావనలను, ఆలోచనలను, దేశంలో ఎక్కడైనా జీవించే విశ్వాసాలను ప్రకటించుకునే ఒక రాజ్యాంగ విలువను ప్రసాదించింది. వాటిని అరికట్టితే స్వేచ్ఛకు అర్థం ఉండదు. అది విద్యార్థిలో అట్టి విలువలు పోషింపబడాలి. న్యాయ, స్వేచ్ఛ, సమానత్వం లేకుంటే నిరుపయోగం.

పాఠ్యాంశంలో ఒక ఉదాహరణ అంశం. విభిన్న ప్రాంతాలలో జీవన విధానం (6వ తరగతి) కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలు, పీఠభూమి ప్రాంతాలలో జీవన విధానం ఎంత కష్టమైననూ వారు అక్కడనే గాని మరెక్కడైనాగాని నివసించే స్వేచ్ఛ వారికుందని గ్రహించాలి.

## 3. సమానత్వం

సమాజంలో సమానత్వం సాదించడం ఒక లక్ష్యం. పౌరుల మధ్య హెచ్చుతగ్గులను లేకుండా సమాన అవకాశాలను పొందడానికి రాజ్యాంగం హామీనిచ్చింది. అట్టి రాజ్యాంగపు విలువలను పాఠ్యాంశంలో అవసరమున్నచోట జోడించి (incorporte) అవగాహన పరచాల్సిన అవసరముంది. పౌరులందరికి రాజకీయ, ఆర్థిక, సామాజిక సాంస్కృతిక అంశాలలో సమానత్వం ఉండాలనే స్ఫూర్తిని కలగజేయాలి.

ఒక ఉదాహరణ చూద్దాం. (6వ తరగతి చాప్టర్)

దేవునియందు ప్రేమ భక్తి (Devotion and love towards God) పాఠ్యాంశంలో పేద, దనిక బలవంతులు, బలహీనులు అంతస్తులోను తేడా ఉందని విద్యార్థులు ఇలాంటి బేదాలు పాటించవద్దని అందరూ సమానమనే బావన కలిగించాలి. పేద, దనిక పరంగా ఒకరి స్థితిగతులను ఒకరు అర్థంచేసుకోవాలి.

## 4. సౌభ్రాతృత్వం

కుల, మత, వర్గ వైషమ్యాలతో వ్యక్తుల మధ్య దూరం పెరిగింది. వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను పెంపొందించే సోదర భావాన్ని సాధించవలెననేది రాజ్యాంగపు ప్రగావాంచ. తరగతి గది వైవిద&్య సమాజం కనుక తరగతి గదిలో సమైక్యత సౌభ్రాతృత్వంను సాదించవలెను.

ఉదా: గిరిజన ప్రాంతాలలో సామాజిక వ్యవహారాల నిర్వహణ (Management of community affairs in tribes)

గిరిజన, గిరిజనేతర ప్రాంతాలలో నివసించే ప్రజల మధ్య సోదరభావం పెంపొందించడం.

భానిస వ్యాపారం (7వ తరగతి) యజమాని బానిస మధ్య సోదరభావం పెంపొందించడం.

## భారత రాజ్యాంగ ప్రవేశిక

భారతదేశ ప్రజలమైన మేము భారత దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి;

పౌరులందరిని సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని;

ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని;

అంతస్తుల్లోను, అవకాశాల్లోను, సమానత్వాన్ని; చేర్చుటకు; వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని; పెంపొందించడానికి 1949 నవంబర్ 26 న

మన రాజ్యాంగ పరిషత్తులో ఎంపికచేసికొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము ఇచ్చుకున్నాం.

## గుర్తించిన కొన్ని రాజ్యాంగపు విలువలు

- అంతస్థులలోను అవకాశాల్లోను, సమానత్వాన్ని సాధించడం.
- వ్యక్తిగౌరవం, శ్రమగౌరవం పట్ల (Degnity of the person, degnity of the labour)
- రాజ్యాంధికారానికి ప్రజలే మూలమని తెలుసుకోవడం.
- అన్ని మత విషయాలపట్ల రాజ్యం తటస్థ వైఖరి అవలంభించడం.
- న్యాయం స్వేచ్ఛ సమానత్వం లేని స్వేచ్ఛ నిరుపయోగం.
- పౌరులందరికి సమాన అవకాశాలు లభించాలని కోరుకోవడం.
- అందరికొరకు ఒక్కడు, ఒక్కడి కొరకు అందరు అనే భావం పెంపొందించడం.
- ఓటు విలువను తెలుసుకోవడం తమకున్న ఓటు హక్కును వినియోగించుకోవడం.
- సాంఘీక అసమానతలను రూపుమాపి సామాజిక న్యాయాన్ని సాదించడం.
- నిరుపేదలపట్ల, రోగుల పట్ల, ప్రాణులపట్ల దయాగుణం కలిగిఉండడం.
- పర్యావరణాన్ని సంరక్షించడం, రాబోవు తరాలకు మంచి పర్యావరణాన్ని ప్రకృతి వనరులను అందించడం.

పాఠశాలలో కల్పించే అభ్యసన అనుభవాలు పిల్లలు రాజ్యాంగబద్ధమైన పౌరులుగా ఎదిగేందుకు సహాయపడేదిగా ఉండాలి. అలా ఉన్నప్పుడే విలువలతో కూడిన నూతన తరాన్ని నిర్మించడానికి సాధ్యమవుతుంది.

# *అధ్యాయం - 3*

# విద్యాలక్ష్యాలు

మానవుడు సంఘజీవి. తనచుట్టూ ఉన్న పరిసరాలను ప్రకృతితో నిరంతరం ప్రతిచర్య జరుపుతూ, క్రొత్త విషయాలను తెలుసుకుంటూ ముందుకు సాగడం. మానవ పరిణామక్రమంలో ప్రతిచోట వ్యక్తమవుతూనే ఉంటుంది. దీనినే 'విద్య' అని భావించినట్లయితే సమాజం, విద్య ఒక దానిపై ఒకటి ఆధారపడిన అంశాలుగా కనిపిస్తాయి. సామాజిక అవసరాలను బట్టి విద్య స్వరూప, స్వభావాలు మారుతూ ఉంటాయి. వివిధ పరిశోధనల ఫలితాల వల్ల చోటుచేసుకునే విద్యాపరమైన మార్పులతో సమాజం ప్రభావితమవుతూ ఉంటుంది.

**విద్యాలక్ష్యాలు:**

జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005 భారతరాజ్యాంగ పీఠిక, విద్యాహక్కుచట్టం-2009 నిర్దేశాల ప్రకారం రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం - 2011 (ఎ.పి.ఎస్.సి.ఎఫ్ - 2011) నిర్దేశించింది. వాటిని పరిశీలిద్దాం.

- పిల్లలంతా ఇతరుల భావాలను గౌరవించే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం.
- ప్రకృతిని, పర్యావరణాన్ని గురించి నిశితంగా పరిశీలించడం, తులనాత్మకంగా ఆలోచించగలగాలి.
- ప్రకృతి వనరుల ప్రాధాన్యతను గుర్తించి వాటి పరిరక్షణకు బాధ్యత వహించాలి.
- జంతువృక్షజాలం పట్ల దయ, సహనం కలిగి జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు కృషిచేయాలి.
- విన్న, చదివిన వివిధ అంశాలను అర్థంచేసుకొని స్పందించాలి.
- నిర్భయంగా ప్రశ్నించాలి.
- పాఠశాల విద్య సహానుభూతి, తదానుభూతి కలిగి సమభావనతో మెలుగుతూ మానవ విలువలు పాటించాలి.
- ప్రేమ, దయ, శాంతి భావనలను అర్థంచేసుకొని అనుసరించాలి.
- పరస్పరం సహకారం, సోదరభావం కలిగి వ్యవహరించాలి.
- భౌతిక, మానసిక, జ్ఞానాత్మక వికాసాల మధ్య సమతుల్యత ఉండే విధంగా పిల్లల అభివృద్ధి జరగాలి.
- సమాజపు బహుళత్వాన్ని గుర్తించడం, గౌరవించడం ద్వారా తన ఉనికిని చాటుకోగలగాలి.
- అంకితభావం కలిగిన పౌరులుగా రూపొందాలి.

- తోటి మానవులపట్ల వారి కష్టసుఖాలలో పాలుపంచుకునేందుకు సిద్ధంగా ఉండడంతోపాటు సున్నితత్వం కలిగిన వ్యక్తులుగా రూపొందడం.
- ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తూ, ఇతరులతోకలిసి పనిచేయడంలో పరస్పరం సహకారం కలలిగిన వారుగా ఎదగాలి.
- తాను చేస్తున్న పనిపట్ల, విషయాలపట్ల విశ్వాసంతో కుతూహలంతో కృషిచేయగలగాలి.
- భిన్నత్వం, మనకున్న గొప్ప సంపద. మన సమాజంలో ఉన్న విభిన్న సంస్కృతులను గుర్తించాలి. వాటిని గౌరవించాలి. అయా సాంస్కృతిక సమూహాలతో ప్రతిచర్యచేయగలగాలి. ఇచ్చిపుచ్చుకోవాలి.
- పిల్లల్లో దాగివున్న విభిన్న నైపుణ్యాలు, కౌశలాలు వెలికితీసి వాటిని మరింతగా మెరుగుపరచాలి.

ఆధునిక కాలంలో విద్య కొన్ని నిర్దిష్ట లక్ష్యాలకు లోబడి పిల్లలను పరీక్షల చట్రంలో బిగించి ఉపాధిపొందే వ్యక్తులుగా మార్చడమే విద్యగా పరిగణింపబడుతోంది. పిల్లలు ఎందుకు బడికి రావాలి? పిల్లల్ని తల్లిదండ్రులు బడికి ఎందుకు పంపాలి? ప్రభుత్వం ఎందుకు పాఠశాలలను నడపాలి? పాఠశాలలు ఎందుకోసం పనిచేయాలి? సమాజంలో పాఠశాల పాత్ర ఏమిటి? విద్యద్వారా సమాజం ఏరకంగా లబ్దిపొందాలి? అనే ప్రశ్నలకు సమాధానమే విద్యాలక్ష్యాలుగా భావించాలి. తల్లిదండ్రులు సమాజం, ప్రభుత్వాలు ఏ విధమైన ఆశయాలను కలిగి ఉంటాయో వాటిని పూర్తిచేయడానికి విద్యాలక్ష్యాలు నిర్ధారించబడతాయి. సమానత్వం, లౌకికవాదం, సమన్యాయంగల సమాజాన్ని నిర్మించుకోవాలని రాజ్యాంగ బద్ధంగా నిర్ణయించుకొన్నప్పుడు విద్యాలక్ష్యంకూడా అదే విధంగా ఉంటుంది.

మానవత్వం, దయ, సహనం, శాంతి, ప్రేమ వంటి ఉదాత్తమైన మానవ విలువలున్నప్పుడే సమాజం సుఖసంతోషాలతో విలసిల్లుతుందని అనుకొన్నప్పుడు విద్యాలక్ష్యాలు వీటిని సాధించే దిశగా నిర్మితమవుతాయి. శాస్త్ర సాంకేతిక ప్రగతి, ఆధునిక ఆవిష్కరణలు మన జీవితాలను సుఖమయం చేస్తున్నాయి. కాబట్టి, వాటన్నింటిని అధ్యయనం చేయడంకోసం విద్యాలక్ష్యం నిర్ధారితమవుతుంది.

ఆధునిక కాలంలో ఎదురయ్యే అనేక విపత్తులను, సవాళ్ళను ఎదుర్కొనగలిగే రేపటి తరాన్ని తయారుచేయడం అవసరం కాబట్టి విద్యాలక్ష్యాలు తదనుగుణంగా రూపొందాలి. పాఠశాల వ్యవస్థ ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను స్వావలంబనం, దేశ సమగ్రతను పటిష్టం చేసుకోవడం అవసరం. కాబట్టి విద్యాలక్ష్యాలు ఈ దిశగా నిర్ధారితమవుతాయి. స్వభావరీత్యా గతిశీలమైన సమాజం, విద్య ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. దేశీయ వనరులను, సద్వినియోగపరచుకొనేలా విద్యాలక్ష్యాలు నిర్ధారించుకోవాలి.

ఒక దేశ ప్రగతి, అంతర్జాతీయంగా గుర్తింపు ఆ దేశంలో వున్న మానవ వనరులపై ఆధారపడి ఉంటుంది. మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ఆదేశం నిర్ధారించుకున్న విద్యాలక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది.

జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005 పిల్లలు పాఠశాలల ద్వారా శారీరక, మానసిక వికాసాలను సాధించాలని సూచించింది. సామాజిక అవసరాలకు అనుగుణమైన విద్యాలక్ష్యాలను నిర్ధారించుకొని అమలుపరచేటప్పుడు పాఠ్యపుస్తకాలు, బోధనా వ్యూహాలు, మూల్యాంకనా విధానాలన్ని దానికి అనుగుణంగా ఉండడం అవసరం.

ప్రస్తుతం మూల్యాంకనం అనే పదం పరీక్షలకు ప్రత్యామ్నాయపదంగా మారింది. పిల్లలు నేర్చుకొన్న సమాచారాన్ని ఎంతవరకు గుర్తించుకోగలరనే సామర్థ్యంపై ఆధారపడి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియలు జ్ఞానానికన్నా, సమాచారానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నట్లుగానే పరీక్షలు కూడా బట్టీపట్టే విధానానికి పరిమితమైపోయాయి. దీనివల్ల పిల్లలు తీవ్రమైన ఒత్తిడి, వ్యాకులత, ఆందోళనలకు గురవుతున్నారు. కాబట్టి పరీక్షా విధానంలో సంస్కరణలు అత్యంత కీలకమైన అవసరం అని రాష్ట్ర ప్రణాళిక పరిధిపత్రం – 2011 ప్రతిపాదించింది.

విద్యాహక్కు చట్రం – 2009 బడి ఈడుగల పిల్లలందరూ విద్యద్వారా శారీరక, మానసిక అభివృద్ధిని సాధించాలని పేర్కొన్నది. అంటే పిల్లల మానసిక వికాసానికి దోహదపడే అంశాలను, శారీరక వికాసానికి దోహదపడే అంశాలను సమన్వయం చేసి పాఠశాలల్లో బోధన జరగాలని తెలుస్తోంది. బోధనకు అనుకూలంగానే మదింపు విధానాలు కూడా ఉండలి కాబట్టి పిల్లల శారీరక మానసిక ఉద్వేగ అంశాలన్నింటిని మదింపు చేయాల్సిన అవసరం ఉంది. మదింపు ఏవో కొన్ని సందర్భాలకు పరిమితమైనపుడు (అంటే యూనిట్, టర్మినల్ పరీక్షల రూపాలలో ఉన్నప్పుడు) శారీరక, మానసిక, ఉద్వేగ వికాసాలను మదింపు చేయడానికి సాధ్యంకాదు. కాబట్టి వీటిని విడివిడిగా కాకుండా మొత్తంగా నిరంతరం మదింపు చేయవలసిన అవసరం ఉంటుంది. దీనికోసం రూపొందించిన విద్యాప్రణాళికా వ్యూహమే నిరంతర సమగ్ర మూల్యాంకనం.

నిరంతర సమగ్ర మూల్యాంకనం పాఠశాలల్లో అమలువుతున్న అంశాలన్నింటిని మదింపు చేస్తుంది. అయితే ప్రస్తుతం మనం పరీక్షల పేరుతో నిర్వహించే మూల్యాంకనం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితమైనదిగా ఉంది. ఆటలు, కథలు, సృజనాత్మక కళలు, అభివ్యక్తులు వంం అంశాలను మదింపు చేయడానికి అవకాశం లేదు. ఈ అంతరాన్ని తొలగించాలంటే పాఠ్య, సహపాఠ్య అనే విభేదం లేకుండా అన్నింటిని విద్యాప్రణాళికాంశాలు (Curricular areas) పరిగణించడం జరిగింది. కాబట్టి నిరంతర సమగ్ర మూల్యాంకనం పై విషయాలన్నింటిని మాపనం చేసే సాధనంగా రూపొందింది.

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో పదాల భావాలను అర్థంచేసుకొందాం.

నిరతంరం అనగా ఏవోకొన్ని ముందుగా నిర్ధారించిన సందర్భాలలో మాత్రమే కాకుండా, అంటే (యూనిట్, టర్మినల్ పరీక్షలు) బోధనాభ్యసన ప్రక్రియ ఆసాంతం పిల్లల అభ్యసన సామర్థ్యాలను మదింపు చేయడం.

'సమగ్రం' అనగా పరీక్షల పేరుతో పిల్లల జ్ఞాపకశక్తిని, సమాచారాన్ని మాత్రమే మదింపు చేయకుండా విద్యాప్రణాళికాంశాలనన్నింటిని అంటే, శారీరక, మానసిక, ఉద్వేగ వికాసాలను, అభిరుచులు, సామర్థ్యాలు వైఖరులను మదింపు చేయడం.

'మూల్యాంకనం' అనగా – వివిధ మాపనాలను, సాధనాలను ఉపయోగించి పిల్లలు సాధించిన ప్రగతిని పరిశీలించి ఒక నిర్ధారణకు రావడం. మూల్యాంకనం అనేది ఒక న్యానిర్ణయం వంటిది. మూల్యాంకనం అభస్యసనానికి చివరన జరిగే ప్రక్రియ.

'మదింపు' అనగా వివిధ సాధనాలను ఉపయోగించి విద్యాప్రణాళికాంశాలన్నింటిలో పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి స్థాయిని పిల్లలకు తెలియజేసే ప్రక్రియ. మదింపు అభ్యసనంలో ఒక భాగం.

'మాపనం' అనగా పిల్లల ప్రగతిని వివిధ సాధనాల ద్వారా పరిశీలించి ఒక నిర్ధారణకు వచ్చినప్పుడు వారు ఎంతవరకు సాధించారు అనే దానిని మార్కులు, ర్యాంకులు. గ్రేడులలో సూచించడం ఉదాహరణకు విద్యార్థి వివిధ పద్ధతులలో లెక్కలు చేయడంలో అన్ని లెక్కలు సరిగా చేసాడనుకుందాం. అతని సాధనను 'ఎ' తో సూచించడమన్నమాట.

'పరీక్షించడం' అనగా విద్యాప్రమాణాంశాలలో పిల్లలు సాధించిన ప్రగతిని వివిధ మాపనాలు, సాధనాలు ఉపయోగించి పరిశీలించడం. ఉదాహరణకు ఒక విద్యార్థిలో స్వీయరచన సామర్థ్యం ఎంతో తెలుసుకోవడానికి ఉపాధ్యాయుడు కథరాయించారనుకుందాం. అందులో విద్యార్థి ఉపయోగించిన భాష, భావం, వాక్య నిర్మాణం, అక్షర దోషాలు మొదలైన వాటన్నింటిని చూడడమన్నమాట.

సెక్షన్ 23 సబ్ సెక్షన్ (1) ప్రకారం నియమితులైన టీచర్లు ఈ కింద పేర్కొన్న విధులను నిర్వర్తించాలి.

డి) ప్రతి బాలుడు / బాలిక నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేసి, అవసరమైతే దానికి అనుగుణంగా అదనపు బోధనను అందించాలి.

ఎఫ్) సూచించిన ఇతర విధులను నిర్వర్తించటం.

***ఆర్.టి.ఇ. విద్యాహక్కు చట్టం – 2009***

## అధ్యాయం - 4

# నిరంతర సమగ్ర మూల్యాంకనం - భావనల అవగాహన

విద్యయొక్క ప్రధాన లక్ష్యం పిల్లలను సమాజానికి ఉపయోగపడే బాధ్యత కల్గిన మానవతా విలువలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే.

పాఠశాలలో కల్పించే వివిధ అభ్యసన అనుభవాలు పిల్లలలో చక్కని జ్ఞానాన్ని నైపుణ్యాలను మరియు అభిరుచులను పెంపొందించాలి.

అభ్యసన సన్నివేశాలలో పాల్గొనడం ద్వారా వారిలో రేకెత్తే అనేక సందేహాలను ప్రశ్నలను సమాధాన పరచేలా, స్వయంగా ఆలోచించి తమదైన రీతిలో పరిష్కారాలు కనుగొనేలా పిల్లలకు శిక్షణ నివ్వాలి.

విద్యయొక్క ప్రధాన లక్ష్యం సామాజిక అవసరాలు ఆశలను నెరవేర్చడంతో కూడిన మానవతా మూర్తులుగా పిల్లలను తీర్చిదిద్దేదిగా ఉండాలి.

పాఠశాలలో కల్పించే అభ్యసన అనుభవాలు పిల్లలను అర్ధం చేసుకోవడానికి మరియు పాఠశాలను ఒక సాంఘిక వికాస కేంద్రంగా తీర్చిదిద్దడం ద్వారా విద్యాలక్ష్యాలు సాధించడానికి సహాకరించేదిగా ఉండాలి. విద్య పాఠశాలకు సమాజానికి మధ్యగల సంబంధాలను మెరుగుపరచడంతో పాటు సరికొత్త సంబంధాలను సందర్భానుసారంగా సృష్టించేదిగా ఉండాలి. పిల్లలు తమచుట్టూ ఉన్న సజీవ సామాజిక ప్రపంచాన్ని అర్ధం చేసుకోవడం దానితో సంబంధం ఏర్పరచుకోవడం ద్వారానే నేర్చుకోవడం జరగాలి.

పిల్లల జ్ఞానాత్మక వికాసంలో అభిరుచులు, ఉద్వేగాలు మరియు విలువలు కూడా అంతర్భాగంగా ఉండాలి. ఇవి భాష, తార్కిక ఆలోచనలను పెంపొందించడంలో సంబంధం కల్గినవిగా ఉండాలి తప్ప విడిగా ఉండరాదు. పిల్లలలో సృజనాత్మక, మరియు తులనాత్మక ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా వారి స్వీయ అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించడమే విద్య పరమావధిగా ఉండాలి.

### అభ్యసనం - మన దృక్పథం

పాఠశాలలో జరిగే విభిన్న బోధనాభ్యాసన ప్రక్రియలలో పాలుపంచుకోవడం ద్వారా పిల్లలు నేర్చుకుంటారని మనం భావిస్తుంటాం. పిల్లలు నేర్చుకోవడంతో నిమగ్నం కావడానికి ఉపాధ్యాయుడు కల్పించే బోధనాభ్యసన ప్రక్రియలే కీలకమని అభిప్రాయపడుతుంటాం.

నేర్చుకోవడం అనే ప్రక్రియ అటు ఉపాధ్యాయులగు ఇటు విద్యార్థిని ప్రభావితం చేస్తుందని భావించినప్పుడు పిల్లలు నేర్చుకోవడం' పై మనకున్న ఆలోచనా ధోరణిని మరొకసారి మననం చేసుకోవడం అవసరం.

- నేర్చుకోవడానికి అవకాశం కల్పించినపుడు పిల్లలందరూ తమదైన పద్ధతిలో, తమదైన వేగాలతో నేర్చుకోగలరు.

- ఆటలు, పరస్పరం ప్రతిచర్య జరపడానికి వీలైన కార్యక్రమాలు జరపడంలో పిల్లలు అత్యంత సహజంగా నేర్చుకుంటారు.

- నేర్చుకోవడం నిరంతరంగా కొనసాగే ప్రక్రియ . ఇది పాఠశాలలో కన్పించే అభ్యసన అనుభవాలకు మాత్రమే పరిమితమైనదికాదు. బడి బయటి ప్రంచంతో అనుసంధానించడం ద్వారా అభ్యసన అనుభవాలు కల్పించబడాలి.

- అన్ని విషయాలు ఉపాధ్యాయులు బోధిస్తేనే నేర్చుకోరు. వారిగత అనుభవాల ఆధారంగా జ్ఞాననిర్మాణం చేసుకుంటారు.

  ఈ దశలో పిల్లలు తమదైన ఒక ప్రత్యేక పద్ధతిని పాటిస్తారు.

- పూర్వ ప్రాథమిక స్థాయి పిల్లలు ఆటలు ఆడడం, తప్పులు చేస్తూ సరిచేసుకుంటూ నేర్చుకుంటారు.

- నేర్చుకోవడం రేఖీయంగా సాగే విధానం కాదు. ఇదిఒక సర్పిలాకారప్రక్రియ.

- ఒకసారి నేర్చుకున్న ప్రక్రియలు మళ్ళీ మళ్ళీపునరావృతం కావడం ద్వారా వాటిని అర్థం చేసుకోవడానికి మరింత బాగానేర్చుకోవడానికి వీలుకలుగుతుంది.

- అభ్యసన ప్రక్రియలో పిల్లలు పరిశీలించిన అనుభవాలను అర్థం చేసుకున్న భావనలను ఒకదానికొకటి సంబంధం కల్గినవి ఉన్నప్పుడు నూతన అంశాలను కూడా సులభంగా నేర్చుకోగలుగుతారు. పాఠశాలలో చేరే సరికే పిల్లలు పొందిఉన్న సమాచారాన్ని అభ్యసన ప్రక్రియలో ప్రధాన పాత్రవహించేలా చూడాలి.

- నేర్చుకోనేఅంశం ముక్కలు ముక్కలుగా కాకుండా, మొత్తంగా నేర్చుకోవడంగా ఉండాలి. అంటే విడి విడి విషయాంశాలుగా కాకుండా వాటి మధ్యన ఒక సంబంధం ఉండేలా రూపొందించాలి.

- ప్రాథమిక స్థాయిలో పిల్లలు ఒంటరిగా నేర్చుకోవడం కన్నా జట్లలో, ఇతరులతో కలసి పనిచేయడం ద్వారా వేగంగా నేర్చుకోగల్గుతారు.

**విద్యాప్రణాళిక మరియు అభ్యసనం**

విద్యా ప్రణాళిక తులనాత్మక ఆలోచన మరియు సాంఘిక నిర్మాణాత్మక వాదం ఆధారంగా రూపొందించినపుడు, అభ్యాసకుడ్ని కూడా అదేదృక్పథంలో చూడడం అవసరం. ప్రతి విద్యార్థి తనచుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో, అనుభవాలు పొందడంలో తనదైన ప్రత్యేకతను కల్గి ఉంటాడు. కాబట్టి పిల్లలు తమచుట్టూ ఉండే ప్రపంచాన్ని తనదైన సొంత పద్ధతిలో నేర్చుకుంటాడని గుర్తించాలి. ఇలా

నేర్చుకోవడంలో పిల్లల మానసిక ప్రక్రియలు కూడా వేర్వేరుగానే ఉంటాయి. వారి ప్రజ్ఞాపాటవాలు అభిరుచులు, వైఖరులు కూడా వేర్వేరుగానే ఉంటాయి. అందువలన పిల్లలు తాముపాల్గొన్న అభ్యసన సన్నివేశాల పట్ల విభిన్నంగా స్పందిస్తారు.

అభ్యసన సన్నివేశం ఒకటే అయినప్పటికే దాని గురించిన భావన ఏర్పరచు కోవడంలో పిల్లలు అనుసరించే పద్ధతి, ప్రతిస్పందించే పద్ధతి వేర్వేరుగానే ఉంటాయి. ఇందుకు తగిన విధంగా అభ్యసన ప్రక్రియలు కల్పించి నపుడు పిల్లలు కలసి నేర్చుకోవడానికి, తమ ఆలోచనలను పంచు కోవడానికి అవకాశం కల్గుతుంది. దీనిని ఆధారంగా చేసుకొని పిల్లలు నేర్చిన అంశం వారిపై ఏ ప్రభావాన్ని కలిగించింది? మొదలైన అంశాలను పరిశీలించడానికి వీలు కలుగుతుంది.

## మూల్యాంకనం అంటేఏమిటి? (What is Evaluation)

**మూల్యాంకనం అంటే ఒక నిర్ణయాన్ని ప్రకటించే పద్ధతి (Judgement)** అంటే విద్యార్థి ఒక సామర్థ్యాన్ని సాధించాడనిగాని, సాధించలేదనిగాని ప్రకటించడం అన్నమాట. పాఠశాలలో జరిగే అభ్యసన ప్రక్రియలకు లక్ష్యాలకు బోధనకు గల సంబంధాన్ని తెలుసుకోవడానికి ఉపయోగించే ప్రక్రియను మూల్యాంకనం అని భావిస్తున్నాం. అంటే నిర్ధారించిన లక్ష్యాలను సాధించడానకి అనుసరించిన బోధనాభ్యసన ప్రక్రియలు ఎంతమేరకు ఉపయోగ పడ్డాయి, బోధన ఫలవంతమైనదా? లేదా? లక్ష్యాలు స్థాయికి తగిన విధంగా ఉన్నాయా లేదా? అని తెలుసుకోవడానికి మూల్యాంకనం ఉపయోగ పడుతుంది. నిశితంగా పరిశీలించినపుడు మూల్యాంకనం అనేది ఫలితానికి ప్రాధాన్యత నిస్తుందే తప్ప విధానానికి కాదు అని తెలుస్తుంది. పిల్లలు ఎంత నేర్చుకున్నారు. ఏమినేర్చుకోలేక పోయారు. అనే అంశాలను నిర్ధారిస్తుందే తప్ప వాటిని మెరుగుపరచడానికి ఉపకరించదు.

పాఠశాలలో నిర్వహిస్తున్న మూల్యాంకన విధానం ఉపాధ్యాయుడ్ని, అతని పనితీరును దృష్టిలో ఉంచుకొని నిర్వహించబడుతోందే తప్ప పిల్లల సమగ్ర ప్రగతిని తెలుసు కొవడానికి అంతగా ఉపయోగపడదు. ఇది పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితమై పిల్లల సామర్థ్యాలను లెక్కిస్తుంది. పిల్లల ప్రగతిని మార్కుల ద్వారా సూచిస్తూ ఆయా తరగతులలో, పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారో లేదో తెలుసుకోవడానికి ఉపకరిస్తుంది. ప్రస్తుతం పాఠశాలల్లో నిర్వహిస్తున్న యూనిట్ పరీక్షలు మరియు టెర్మినల్ పరీక్షలు పిల్లల ప్రగతిని న్యాయ నిర్ధారణ చేసే విధానంగా అమలు జరుగుతున్నది. దీని ద్వారా విద్యార్ధులు తమ అభ్యసన విధానాన్ని మెరుగుపరచుకోవడానికి అవకాశం లేదు.

## మదింపు అంటే ఏమిటి? (What is Assessment)

**పిల్లల ప్రగతిని, సామర్థ్యాలను అంచనా వేయడానికి ఉపయోగించే కార్యకలాపాలు, పనులు ప్రక్రియలన్నింటిని మదింపు అని పేర్కొంటారు.** అంటే ఒక విద్యార్థి విషయావగాహన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడని నిర్ధారించడానికి అతని నోటు పుస్తకాలను, డైరీని, పోర్టుఫోలియోలను, అనెక్డోటులను మొదలైన వాటన్నింటిని పరిశీలించి చూడడం. పాఠశాలలో నిర్వహించే వివిధ అభ్యసన సన్నివేశాలలో పాల్గొనడంద్వారా

పిల్లలు నేర్చుకునే క్రమాన్ని తద్వారా వారిలో కలిగే చైతన్యాన్ని పరిశీలించే ప్రక్రియను మదింపు అని భావించవచ్చు, ఇది ఫలితానికి కాకుండా విధానానికి ప్రాధాన్యతనిస్తుంది. పరీక్షలంటే పిల్లలలో సాధారణంగా ఉండే భయం, ఆందోళన తొలగించి పిల్లలు నేర్చుకునేక్రమాన్ని, నేర్చుకున్న అంశాలను పరిశఈలించడం ద్వారా వారి స్థాయిని నిర్మారించడానికి అభ్యసనను వేగవంతం చేయడానికి మదింపు సహకరిస్తుంది.

మదింపు పిల్లలకు తమను పరీక్షిస్తున్నాము అనే స్పృహ లేకుండా సహజ ఆహ్లాదకరమైన వాతావరణంలో పరిశీలించడం జరుగుతుంది. ఇది మూల్యాంకనం వలే పేపర్ పెన్సిల్ పరీక్షలకు మాత్రమే పరిమితమై ఉండదు. మదింపు యొక్క లక్షణాలను నిశితంగా పరిశీలిద్దాం.

- ఇది పిల్లలను దృష్టిలో ఉంచుకొని మాత్రమే రూపొందించబడుతుంది.
- పిల్లలు ఎవరివారే తమ ప్రత్యేకతలను కలిగి ఉంటారు. కాబట్టి ఆయా ప్రత్యేకతలకు అనుకూలంగా రూపొందించబడుతుంది.
- తరగతి గదిలో పిల్లలందరికీ ఒకేరకమైన కృత్యాన్నిచ్చి పరీక్షించేదిగా ఉండదు.
- ఇది సరళంగా, మార్పు చేర్పులకు వీలుగా ఉంటుంది.
- ఇది బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా మాత్రమే అమలు జరుగుతుంది.
- నిర్ధిష్టకాలానికి పరిమితం కాకుండా సమగ్రంగా నిరంతరంగా జరుగుతుంది.

విద్యాప్రణాళికలో మదింపు, మూల్యాంకనము రెండు అవసరమైన అంశాలే. అయిన్పటికీ మూల్యాంకనం పేరిట నిర్వహించే పరీక్షలు పిల్లలలో అభ్యసనం పట్ల నిరాసక్తతను పెంపొందిస్తాయి. కేవలం సమాచారాన్ని, గుర్తుంచుకోవడానికి మాత్రమే ఉపకరిస్తాయి. మదింపు జ్ఞాన నిర్మాణానికి అవకాశం, కల్పించే నిర్మాణాత్మక అభ్యసన సన్ని వేశాలతో పిల్లలు పాల్గొంటున్న విధానానికి వారు చేస్తున్న ఆవిష్కరణలకు, వారి అభిప్రాయాలకు పరిశీలనలకు విశ్లేషణా సామర్థ్యానికి, పరస్పర ప్రతిచర్యా ధోరణికి ప్రాధాన్యతనిస్తుంది.

మూల్యాంకనం ఫలితానికి ప్రాధాన్యతనిస్తే మదింపు విధానానికి ప్రాధాన్యత నిస్తుంది. మూల్యాంకనం నిర్ణీతకాలానికి పరిమితమై ఉంటుంది. మదింపు నిరంతరం సాగే ప్రక్రియ కాబట్టి పిల్లల సమగ్ర ప్రగతిని స్పష్టంగా పరిశీలించడం ద్వారా వారి లోపాలను గుర్తించి సరిచేయడానికి, అభిరుచులు సామర్థ్యాలకు అనుకూలంగా అభ్యసన ప్రక్రియలు కల్పించడానికి ఉపయోగ పడేదిగా మూల్యాంకనం ఉండడం అవసరం. అందు చేత పాఠశాలల్లో నిర్వహించే మూల్యాంకనం మదింపుతో జత పరచినదై నిరంతరంగా సమగ్రంగా కొనసాగేదిగా ఉండాలి.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం (Coninuous Comprehensive Evaluation)

విద్యా ప్రణాళిక బోధనాభ్యసన ప్రక్రియలకు ఎంత ప్రాధాన్యతనిస్తుందో పిల్లల ప్రగతిని సమగ్రంగా పరిశీలించడానికి కూడా అంతే ప్రాధాన్యత నిస్తుంది.

పాఠశాలలో నిర్వహించే మూల్యాంకనం పిల్లల జ్ఞాన నిర్మాణ సామర్థ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పరిశీలించేదిగా ఉండాలి. ఇది పాఠ్య, సహపాఠ్యాంశాల రెండింటికీ విబేధాన్ని చూపకుండా రెండింటినీ సమిష్టిగా పరిశీలించేదిగా ఉన్నట్లైతే దానిని నిరంతరము మరియు సమగ్రమైన మూల్యాంకనంగా భావించవచ్చు.

## నిరంతర అనగా ...

పాఠశాలలో నిర్వహించే మూల్యాంకనాన్ని, విస్తృత అర్థంలో పరిశీలించినపుడు పిల్లల పెరుగుదల వికాసాలను ఖచ్చితమైన ప్రాధాన్యత నిర్వహించవలసి ఉంటుంది.

**'నిరంతరం' అంటే బోధనాభ్యసన ప్రక్రియలో ఏదో ఒక సంఘటనకో, సందర్భానికో పరిమితం కాకుండా అభ్యసనాంశాలన్నింటినీ ఎల్లప్పుడూ పరిశీలించడం.** అనగా నిరంతరం పాఠశాలలోపల, వెలుపల పిల్లల శారీరక మానసిక వికాసాలను తరచుగా ఒక క్రమపద్ధతిలో పరిశీలిస్తూన్నామని తెలియకుండానే పరిశీలించాలి. అభ్యసన లోపాలను గుర్తించి సవరణాత్మక చర్యలు చేపట్టడంద్వారా ఉపాధ్యాయుడు, విద్యార్థి ఇద్దరూ స్వీయ మూల్యాంకనం చేసుకోగలగాలి.

**'సమగ్రం' అనగా పిల్లల సర్వతోముఖాభివృద్ధి. అంటే పిల్లల శారీరక, మానసిక, నైతిక, జ్ఞానాత్మక రంగాలలో అభివృద్ధి అని అర్థం.** ఇందుకోసం విద్యాప్రణాళికలో నిర్వచించిన పాఠ్య పాఠ్యేతర అంశాలను విడివిడిగా చూడకుండా రెండింటికీ సమాన ప్రాధాన్యతను ఇవ్వడమే. అనగా భాష, గణితం, సైన్సు, సాంఘికం వంటి విషయాలతోపాటు కళలు, పని, విలువలు, ఆరోగ్యం, జీవన నైపుణ్యాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం. ఇది పిల్లల పెరుగుదల వికాసాలను పాఠ్యాంశాల దృష్టితోనే కాకుండా వారి అభిరుచులు, వైఖరులు సామర్థ్యాలను కూడా పరిగణలోనికి తీసుకుంటుంది.

అంటే జ్ఞానము, అవగాహన, వినియోగాలతో పాటు సృజనాత్మక, విశ్లేషణాత్మక, తార్కిక అంశాలకు కూడా మూల్యాంకనం సమాన ప్రాధాన్యతనిస్తుంది.

## మూల్యాంకనం ప్రస్తుత పరిస్థితి – ఆవశ్యకత

మూల్యాంకనం అనగానే పిల్లలకు పరీక్షలు నిర్వహించడం అనే భావన మనలోఉంది. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమాజం మొత్తం మూల్యాంకనాన్ని పరీక్షల కోణంలో మాత్రమే చూడడానికి అలవాటు పడింది. పాఠ్యపుస్తకంలో ఇచ్చిన సమాచారాన్ని నిరంతరం బట్టీ పట్టించి పరీక్షలలో లెక్కించడమే బోధనాలక్ష్యంగా మారిపోయింది. మూల్యాంకనం పేరిట నిర్వహించే పరీక్షలు పిల్లలలో పాఠశాలపట్ల నేర్చుకోవడం పట్ల సానుకూల అభిరుచులు పెంపొందించడానికి బదులుగా భయాందోళనలకు గురిచేస్తున్నాయి.

పిల్లల ప్రగతిని మాపనం చేయడానికి ఉపయోగించే మార్కులు, ర్యాంకులు పిల్లలపై నిరంతరం ఒత్తిడి కల్గిస్తున్నాయి. అందువల్ల వారిశారీరక, మానసిక వికాసాలకు ఆటంకం కల్గుతుంది. మార్కుల సాధనేధ్యేయంగా బోధనాభ్యసన ప్రక్రియలు కూడా మార్పు చెందాయి. మూల్యాంకనం పిల్లల అభిరుచులు, సామర్థ్యాలతో సంబంధం లేకుండా ఏక మొత్తంగా సాగే పరీక్షాకార్యక్రమంగా అమలవుతుంది. పరీక్షా

ఫలితాల సాధనలో అలాంఛనీయ అంశాలు కూడా చోట చేసుకుంటున్నాయి. అసంబద్ధమైన పోటీ తత్వం పిల్లల ఉద్వేగ వికాసానికి జీవననైపుణ్యాల సాధనకు తావులేకుండా పోయింది. యూనిట్, టర్మినల్ పరీక్షల పేరుతో నిర్వహిస్తున్న మూల్యాంకనం పిల్లల ఉత్తీర్ణులయ్యారు, కాలేదు అని ముద్ర వేయడానికి మాత్రమే తోడ్పడుతోందే తప్ప లోపాలను గుర్తించి సామర్యాల సాధనను మెరుగుపరచేందుకు ఉపయోగపడడం లేదు.

ప్రస్తుత మూల్యాంకనం ఉపాధ్యాయ కేంద్రీకృతంగా అమలవుతోంది. ప్రగతి పత్రాల పేరిట పిల్లలకు అందించే సమాచారంలో పాఠ్య విషయాలపై మూల్యాంకనం మాత్రమే చోటుచేసుకుంటుంది. చాలా సందర్భాలలో మనం నిరంతర సమగ్ర మూల్యాంకనం నిర్వహిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ పాఠ్యవిషయాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నాం.

సహపాఠ్యాంశాలకు అనగా ఆరోగ్యవిద్య, కళావిద్య, పని అనుభవం, నైతిక విద్య, జీవన నైపుణ్యాలు మొదలగు వాటికి తగినంత ప్రాధాన్యత నివ్వడంలేదు. పైగా నిరంతర సమగ్ర మూల్యాంకనం అంటే ఎక్కువగా పరీక్షలు పెట్టడమనే అపోహ పడుతున్నాం. విధాననిర్ణయ కర్తలు, విద్యారంగ నిపుణులు, ఉపాధ్యాయులు నిరంతర సమగ్రమూల్యాంకనం యొక్క నిజమైన స్వభావాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

## పిల్లల సమగ్ర అభివృద్ధి అంటే ఏమిటి?

విద్య ద్వారా పిల్లలలో సంపూర్ణ వికాసం సాధించాలన్నది విధ్య లక్ష్యం అయినపుడు సముద్ర అభివృద్ధి అంటే ఏమిటో అర్థం చేసుకోవడం అవసరం. పాఠశాల విద్య పిల్లలు శారీరకంగా ఎదిగే వయసుతో ముడిపడి ఉన్న అంశం కాబట్టి విద్య శారీరక వికాసానికి అంటే పిల్లలు వయసుతో తగిన, ఆరోగ్యం, ఎత్తు, బరువు వుండేలా చూసేందుకు అవసరమైన ఆరోగ్యవ్యాయామ అంశాలు, కీలకం కావాలి. అలాగే స్నేహం, సహకారం, సహనశీలత, ఏర్పు వంటి వైఖరులు అలవడాలి. తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడం, సమస్యలకు కుంగిపోకుండా ఎదురు నిలిచి సమస్యలను పరిష్కరించే నేర్పురావాలి. ఇచ్చి అచ్చురావడంపట్ల అభిరుచి కలిగిన వ్యక్తిగా సామాజిక బాధ్యత నిర్వర్తించగలగాలి. వీటన్నింటితో పాటు విషయపరిజానం పొందగలగాలి. కాబట్టి పిల్లల సమగ్ర అభివృద్ధి అంటే కేవలం పాఠ్యపుస్తకాలలో సమాచారం నేర్చుకోవడం మాత్రమేకాదు. పిల్లల శారీరక, మానసిక ఉద్వేగ, సాంఘిక, సాంసృతిక వికాసాలు కలిగించడమే పిల్లల సమగ్ర వికాసంగా భావించాలి. పిల్లల్లో జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలు, విలువలు పెంపొందించడం. కాబట్టి పాఠశాల విద్యలో పై అంశాలన్నీ పాఠ్యాంశాలుగా కనిపించాలి. పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే అంశాలన్నీ పాఠ్యాంశాలే వీటిలో పాఠ్య, సహపాఠ్యం అన్న విభేదనం అవసరంలేదు. పాఠశాలలో కల్పించే అభ్యసన అనుభవాలన్నీ పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడేదిగా వుండాలి. కాబట్టి మూల్యాంకనం కూడా సమగ్రత కలిగినదిగానే ఉండాలి. పై విషయాలన్నింటిని మూల్యాంకనం చెయ్యాలే తప్ప ఏవోకొన్ని అంశాలకే పరిమితమైనదిగా ఉండకూడదు.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం ఎందుకు?

మూల్యాంకనమంటే కేవలం పరిక్షలు పెట్టడం మాత్రమేకాదు. యూనిట్, టెర్మినల్ పరిక్షల పేరుతో ఎప్పుడో ఒకసారి పిల్లల సామర్థ్యాలను పరిశీలించడం వలన వారి అభ్యసనకు అది ఏవిధంగానూ సహాయపడదు. పైగా ఈ విధమైన పరిక్షాపద్ధతి పిల్లలు ఏసమాచారాన్ని ఎంతవరకు గుర్తుపెట్టుకోగలిగారో గుర్తించేదరో ప్రయత్నిస్తుందో తప్ప వారి విభిన్న సామర్థ్యాలను తెలుసుకోవడానికి ఉపయోగపడదు. మూల్యాంకనం పేరుతో అనేక రకాల పరీక్షలు నిర్వహించడం వలన పిల్లలు తీవ్రమైన వత్తిడికి గురవుతున్నారు. బట్టీపట్టడానికి అవకాశం కల్పించే పరీక్షా పద్ధతులు, పిల్లల ఉద్వేగ, సాంఘిక వికాసాలను మదింపుచేయడానికి ఉపయోగపడవు. కాబట్టి పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యంకనం చేయవలసిన అవసరం ఉంది. పిల్లలు తాము పరిశీలింపబడుతున్నాము అని వారికి తెలియకుండా మూల్యాంకనం చేయడం వల్ల వచ్చే ఫలితాలు వారికి పునరభ్యాసం కలిగించడానికి ఎంతగానో తోడ్పడతాయి. భయరహిత వాతావరణంలో స్వేచ్ఛగా మదింపు చేయడం వల్ల ఎప్పటికప్పుడు లోపాలు గుర్తించి సవరణాత్మక కృత్యాలు నిర్వహించడానికి వీలుకలుగుతుంది. కేవలం సమాచార పరమైన అంశాలేకాకుండా జ్ఞానాత్మక, మానసిక భావావేశరంగాలలో అంశాలన్నీ పరిశీలించబడాలి. తద్వారా పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, నైతిక, ఉద్వేగ విషయాలన్నింటికీ సమాన ప్రాధాన్యతనిచ్చే అభ్యాస కృత్యాలు తరగతి గదిలో చోటు చేసుకొంటాయి. వీటన్నింటిని మదింపు చేయాలంటే నిరంతర సమగ్ర మూల్యాంకనం అవసరం.

## నిరంతర సమగ్ర మూల్యాంకన లక్ష్యాలు

మూల్యాంకనం – పిల్లలు సమాచారాన్ని గుర్తుపెట్టుకుని బట్టీపట్టి పరీక్షలలో రాయడానికి మాత్రమే ఉద్దేశించినది కాదు. తరగతి గదిలో కల్పించే అభ్యసన అనుభవాలు పిల్లల జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ రంగాలలో తీసుకొచ్చే మార్పులను మదింపుచేసి మెరుగుపరచడానికి తోడ్పడాలి. పాఠశాలలో వివిధ విషయాల రూపంలో అందించే సమాచారం విషయ పరిజ్ఞానాన్ని కల్గించడానికి సరిపోదు. పిల్లల భావి జీవితానికి అవసరమైన విశ్లేషాత్మక, సృజనాత్మక తార్కిక ఆలోచనాశక్తి, స్వీయ క్రమశిక్షణ, సామాజికంగా సర్దుబాటు చేసుకోవడం సమస్యల పట్ల సున్నితంగా ప్రతిస్పందించడం, పరిష్కరించుకోవడం మొదలైన జీవన నైపుణ్యాలు, సామర్థ్యాలు పెంపొందించడం పాఠశాల బాధ్యత (ఎన్.సి.ఎఫ్ – 2005). ఇవి పాఠ్యపుస్తకాల ద్వారా సాధించడానికి పాఠశాలలో ఎన్నో రకాలైన కార్యక్రమాలు నిర్వహించవలసి వుంటుంది. వీటన్నింటిని మనం ఇంతవరకు పాఠ్యేతర అంశాలుగా, సహపాఠ్యాంవాలుగా భావిస్తున్నాం. వాటికి తగినంత ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల పిల్లల్లో సమగ్ర వికాసానికి భంగం కలుగుతుంది. అందుచేత రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం పాఠ్య, సహపాఠ్యాంశాలనే విబేధం లేకుండా అన్నింటిని పాఠ్యాంశాలుగానే భావించాలని (ఎస్.సి.ఎఫ్. – 2011) సూచించింది. కాబట్టి నిరంతర సమగ్ర మూల్యాంకనంలో పిల్లల శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక వికాసాలన్నీ సమాన ప్రాధాన్యతలో మదింపు చేయాలని నిర్దేశించుకోవడం జరిగింది. ఈ కోణంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం ఏమి ఆశిస్తుందో పరిశీలిద్దాం.

- పిల్లల జ్ఞానాత్మక మానసిక చలనాత్మక భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం, మదించడం.
- బట్టీపట్టడాన్ని, సమాచారాన్ని గుర్తుపెట్టుకోవడమనే తరగతి గది ప్రక్రియల స్థానంలో విశ్లేషణాత్మక ఆలోచనలతో సొంతంగా జ్ఞాన నిర్మాణం చేసుకోవడాన్ని ప్రోత్సహించడం, సొంతంగా తమ ఆలోచనలను, భావాలను వ్యక్తపరిచేటట్లు చేయడం.
- మూల్యాంకనాన్ని బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా పరిగణించడం.
- మూల్యాంకనం ద్వారా పిల్లల అభ్యసన సామర్థ్యాలను బోధనాభ్యసన విధానాలను మెరుగపరచుకోవడం మరియు నిరంతరం పరిశీలిస్తూ సవరణలు చేసుకోవడం.
- మూల్యాంకనం ద్వారా పిల్లలు ఎక్కడ నేర్చుకోలేకపోతున్నారో తెలుసుకొని తగువిధంగా బోధించడం.
- పిల్లల్లో ఆశించిన నిర్ధారిత సామర్థ్యాలు ప్రదర్శించడానికి చేపట్టే కార్యక్రమాలపై గుణాత్మక నియంత్రణా సాధనంగా మూల్యాంకనం ఉపయోగపడాలి.
- బోధనాభ్యసన ప్రక్రియ విద్యార్థి కేంద్రీకృతంగా సాగేందుకు తోడ్పడాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని బోధనాభ్యసన ప్రక్రియలలో భాగంగా అమలుచేయాలి. దీనివల్ల పిల్లల సంపూర్ణ వికాసానికి తోడ్పడే విభిన్న తరగతి గది అంశాలు ఎంత వరకు సమర్థంగా ఉపయోగపడుతున్నాయి అనేది తెలుసుకోవడానికి వీలుకలుగుతుంది. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో పాఠ్య, సహపాఠ్య అంశాలు అన్న విభేదం లేకుండా అన్నింటిని సమాన ప్రాధాన్యత కలిగిన అంశాలుగా గుర్తించి అమలుచేయాలి.

29 (1) సంబంధిత ప్రభుత్వం ప్రకటన ద్వారా అధీకృతం చేసిన అకడెమిక్ సంస్థ ప్రాథమిక విద్యకు పాఠ్యప్రణాళిక, మూల్యాంకన విధానాన్ని నిర్ధారిస్తుంది.

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం పాఠ్యప్రణాళికను, మూల్యాంకన విధానాన్ని నిర్ధారించేటప్పుడు, అధీకృత అకడెమిక్ సంస్థ ఈ కింది అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది.

ఎ) రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా ఉండాలి.

బి) బాలల సర్వతోముఖాభివృద్ధి జరగాలి.

సి) బాలల జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించాలి.

డి) బాలల పూర్తి సామర్థ్యం మేరకు శారీరక, మానసిక అభివృద్ధి చెందాలి.

***ఆర్.టి.ఇ. విద్యాహక్కు చట్టం - 2009***

# అధ్యాయం - 5

# మూల్యాంకనం - మదింపు

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో నిరంతరం అనే అంశం మూల్యాంకనాన్ని ఎల్లప్పుడూ కొనసాగేదిగా నిర్ణీత కాలవ్యవధులలో ఉండేదిగా సూచిస్తుంది. అంటే అభ్యసన ప్రారంభంనుండి చివరి వరకు బోధనాభ్యసన ప్రక్రియ మొత్తంలోనూ వివిధ రకాలైన సాధనాల ద్వారా పిల్లలకు తెలియకుండానే మదింపు చేయబడుతుంది.

నిర్ణీత కాలవ్యవధులు అంటే పిల్లల సామర్థ్యాలను తరచుగా యూనిట్ మరియు టర్మ్ చివరల మూల్యాంకనం చేయడం నిరంతర సమగ్ర మూల్యాంకనం పిల్లల సంపూర్ణ వికాసాన్ని మూర్తిమత్వాన్ని మదింపు చేయాలి. కాబట్టి దీనిలో పాఠ్య, పాఠ్యేతర అంశాలు అనే విబేధం లేకుండా రెండింటిని సమాన ప్రాధాన్యతతో మిదింపు చేయడం జరగుతుంది.

అంటే పాఠ్యాంశాలతోపాటు అభిరుచులు, వైఖరులు, విలువలు, జీవననైపుణ్యాలు అన్నింటినీ మదింపు చేయాలి. మదింపు చేయడం ద్వారా వచ్చిన ఫలితాలను పిల్లలకు తెలియజేయడంతోపాటు వాటిని పెంపొందించడానికి చేపట్టే చర్యలను స్పష్టంగా సూచించాలి. దానితోపాటు పున:పరీక్ష చేసుకోవడానికి కూడా అవకాశం కల్పించాలి. మూల్యాంకనంలో వివిధ రకాల సూచికలపై పిల్లల సామర్థ్యాల సాధనను మదింపు చేయాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం వల్ల ఉపాధ్యాయుడు మరింత సమర్థవంతంగా బోధనా ప్రణాళికలను రూపొందించుకోవడానికి అవకాశం కలుగుతుంది.

నిరంతర సమగ్ర మూల్యాంకనం వ్యక్తిగతంగా పిల్లల బలాలు, బలహీనతలను మరియు వారి అవసరాలను తెలుసుకోవడానకి ఉపాధ్యాయునికి ఉపయోగపడుతుంది. మూల్యాంకన ఫలితాలనుబట్టి ఒక యూనిట్ లేదా భావన మొత్తం తరగతికి మరొకసారి నేర్చుకునే అవకాశం కల్పించాలో కొందరికి మాత్రమే సవరణాత్మక అభ్యాసం కల్పించాలో ఉపాధ్యాయుడు నిర్ధారించుకోగలుగుతాడు. పిల్లలు కూడా తమ బలాలు, బలహీనతలు అర్థంచేసుకోవడానికి, మరింత సమర్థవంతంగా అభ్యసన అలవాట్లు పొందడానికి తమకై తాము తప్పులు సవరించుకుంటూ నేర్చుకోవడానికి సొంత లక్ష్యాలు నిర్ధారించుకోవడానికి సహకరిస్తుంది.

పిల్లల అభిరుచులు వైఖరులు మరియు విలువలను గుర్తించడానికి వాటిలో వచ్చే మార్పులను పరిశీలించడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం ఉపాధ్యాయునికి సహకరిస్తుంది.

ఈ మూల్యాంకన ఫలితాలు భవిష్యత్తులో పిల్లలు వివిధ కోర్సులు, సబ్జెక్టులు, వృత్తులను ఎంపికచేసుకోవడానికి దిశానిర్దేశం చేస్తుంది. ఉపాధ్యాయుడు విద్యార్థులతొపాటు తల్లిదండ్రులకు కూడా

పిల్లల ప్రగతి గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్గించడానికి వీలుకలుగుతుంది. కొన్ని సందర్భాలలో వ్యక్తిగత కారణాలు, కుటుంబ సమస్యలు, సర్దుబాటు సమస్యల వల్ల పిల్లలు నేర్చుకోవడం పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తారు. అందువల్ల వారి సామర్థ్యాల సాధన మరియు ప్రదర్శనలో ఉన్నట్లుండి తగ్గుదల కనిపిస్తుంది. దీనిని పట్టించుకోనట్లయితే వారి అభ్యసన సామర్థ్యం మరింతగా తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది.

నిరంతర సమగ్ర మూల్యాంకనం జరపడంవల్ల పిల్లల సాధనాలోపాలకు కారణాలు తెలుస్తాయి. కాబట్టి అవసరమైన సవరణాత్మక బోధన, మదింపు కార్యక్రమాలను తక్షణమే చేపట్టడానికి వీలుకలుగుతుంది. నిరంతర సమగ్ర మూల్యాంకనం పిల్లల పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితమైనది కాదు. ఇది వారి శారీరక, మానసిక, సాంఘిక, సాంస్కృతిక, బౌద్ధిక ఉద్వేగ వికాసాలను కూడా నిశితంగా పరిశీలిస్తుంది. తద్వారా పిల్లల గురించిన సంపూర్ణ చిత్రాన్ని ఉపాధ్యాయుడు సులభంగా రూపొందించుకోగలుగుతాడు.

మూల్యాంకనం అనే పదాన్ని మనం విస్తృతార్థంలో ఉపయోగిస్తున్నాం. అదే సందర్భంలో మూల్యాంకనం చేయడమంటే పరీక్షలు నిర్వహించడంగా భావిస్తున్నాం. మదింపును పిల్లల అభ్యసనంలో భాగంగా పరిగణిస్తున్నాం. కాబట్టి మదింపుకు మూల్యాంకనానికి గల తేడాను పరిశీలించడం అవసరం.

| మదింపు | మూల్యాంకనం |
|---|---|
| ♦ బోధనాభ్యసన ప్రక్రియలో జరుగుతున్న పద్ధతికి విధానానికి మడిపడి వుంటుంది. | ♦ బోధనాభ్యసన ప్రక్రియ ఫలితానికి సంబంధం కలిగినదిగా వుంటుంది. |
| ♦ నిర్ధారణకు రావడానికి జరిపే ప్రక్రియల. | ♦ ఏమి నేర్చుకున్నారో నిర్ధారించే ప్రక్రియ. |
| ♦ ఉపాధ్యాయుడు, విద్యార్థులు తమను తాము నిర్ధారించుకున్న విధానాలు, లక్ష్యాలకు సంబంధించినవి | ♦ ఇతరులు నిర్ధారించిన ప్రమాణాలపై ఆధారపడి నదిగా ఉంటుంది. |
| ♦ ఇది లోప నివారణ ప్రక్రియ. మెరుపరచవలసిన విషయాంశాలను గుర్తిస్తుంది. | ♦ ఇది ఒక అంతిమ నిర్ణయం లాంటిది మొత్తంగా నిర్ధారించిన గ్రేడులు/ స్కోరులు సాధించారో లేదో తెలుపుతుంది. |
| ♦ ఇది సరళమైనది. అవసరాన్నిబట్టి మార్పును చేసుకోవడానికి వీలుగా వుంటుంది. | ♦ ఇది స్థిరమైనదిగా ఉంటుంది. దీని ద్వారా వచ్చే ఫలితాలు పాస్, ఫెయిల్ రూపంలో ఉంటాయి. అభినందనలకు,శిక్షలను గురిచేసేవిగా వుంటాయి. |
| ♦ అవసరానికి అనుకూలమైన మాపనాలు పద్ధతులు మార్చుకోవడానికి వీలుగా వుంటుంది. | ♦ నిర్ధారిత మాపనులద్వారా మాత్రమే చేయడం జరుగుతుంది |
| ♦ పిల్లల ప్రతిభను ఉపాధ్యాయుడు వారికి వివరిస్తారు. దాని ఆధారంగా పిల్లలు తమ అభ్యసనాన్ని మెరుగుపరుచుకుంటారు. | ♦ ఫలితాలకు పిల్లలకు ఎలాంటి హక్కు, అధికారం ఉండదు. వాటిని అంగీకరించడం మాత్రమే జరుగుతుంది. |
| ♦ సందర్భాన్ని బట్టి ఉపాధ్యాయుడు బోధనా వ్యూహాలు మార్చుకుంటాడు | ♦ పిల్లల ఉత్తీర్ణత గురించి మాత్రమే చెబుతారు. |

| | |
|---|---|
| ♦ సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతిని పరిశీలించి నమోదు చేయడం జరగుతుంది.<br>♦ నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుకూలంగా ఉంటుంది.<br>♦ విద్యార్థులు పరీక్ష అనేది తెలియకుండా ఉపాధ్యాయుడు పిల్లల సామర్థ్యాలను మదింపు చేస్తాడు. | ♦ విషయానికి, సమాచాం సామర్థ్యాలకు ప్రాధాన్యత ఉంటుంది.<br>♦ యూనిట్, వార్షిక పరీక్షలకు, పరిమితమైనదిగా వుంటుంది.<br>♦ పరీక్షపెట్టడం ద్వారా పిల్లల సామర్థ్యాలను మదింపు చేస్తారు. |

పై విషయాలను గమనించినట్లయితే మూల్యాంకనం, మదింపు ఒకటి కాదని ఒక దానిపై ఒకటి ఆధారపడి వుంటాయని తెలస్తుంది. మూల్యాంకనం పిల్లల సాధించిన ప్రగతిని నిర్ణయించే అంశమయితే మదింపు ఆ నిర్ణయం చేయడానికి లేదా నిర్ణయానికి రావడానికి ఉపయోగించే సాధనాలు, పద్ధతుల గురించి తెలుపుతుంది. మూల్యాంకనం చేయడానికి మనం ప్రస్తుతం పరీక్షను మాత్రమే సాధనంగా ఉపయోగిస్తున్నాం. కానీ మదింపు చేయడానికి కేవలం పేపర్ పెన్సిల్ పరీక్షలే కాకుండా ఇతర సాధనాల ద్వారా కూడా పిల్లల ప్రగతిని పరిశీలించడం అవసరం. ఉదాహరణకు ఒక విద్యార్థి స్వీయరచన సామర్థ్యం కలిగి ఉన్నాడు అని చెప్పాలంటే మూల్యాంకనం, నోటుపుస్తకాలు, పోర్టుఫోలియోలు, గోడపత్రికలు, వ్యవహార రూపాలలోని పోల్చడం మొదలైన సాధనాలన్నింటి ద్వారా స్వీయరచన సామర్థ్యాన్ని పరిశీలించి మదింపు చేయాల్సి ఉంటుంది. పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మాపనం చేయడానికి వివిధ రకాల మదింపు విధానాలను ఉపయోగించాలి. వీటి ఫలితాల ఆధారంగా ఒక నిర్ధారణకు రావడమే మూల్యాంనకం అవుతుంది.

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం పాఠ్యప్రణాళికను, మూల్యాంకన విధానాన్ని నిర్ధారించేటప్పుడు, అధీకృత అకడెమిక్ సంస్థ ఈ కింది అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది.

ఇ) పిల్లలను కేంద్రంగా చేసుకొని వారికి అనువైన విధానాల్లో కార్యక్రమాలు, పరిశోధనలు, కనుగొనడం ద్వారా నేర్చుకోవాలి.

ఎఫ్) ఆచరణకు సాధ్యమైనంత వరకు బోధనామాధ్యమం బాలల మాతృభాషగా ఉండాలి.

జి) భయం ఆందోళనవంటి వాటినుంచి బాలలను విముక్తం చేసి వారు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడంలో సహాయపడాలి.

***ఆర్.టి.ఇ. విద్యాహక్కు చట్టం - 2009***

# అధ్యాయం - 6

# అభ్యసనం - మదింపు

మారుతున్న ఆధునిక సమాజానికి తగిన విధంగా పిల్లల్లో సృజనాత్మకత, తార్కిక ఆలోచన, అవగాహనతో కూడిన విద్యనందించడం లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యార్థుల యొక్క సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా నిర్మాణాత్మక తరగతి గదులను, బోధనాభ్యసన ప్రక్రియలను కల్పించడంపై దృష్టి పెట్టినప్పుడు వీటిని ఎలా మదింపు చేయాలి అనే ప్రశ్న మొదలవుతుంది. ఈ నేపథ్యంలో ఎస్.సి.ఎఫ్-2005, ఆర్.టి.ఇ. 2009 పిల్లల ప్రగతిని అంచనా వేసేటపుడు అభ్యసన ఫలితానికి ప్రాధాన్యత నివ్వకుండా అభ్యసన ప్రక్రియకు ప్రాధాన్యతను ఇస్తూ నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలుపరచాలని పేర్కొన్నాయి. అందుకై ప్రస్తుత పరిస్థితిని పూర్తిగా సంస్కరించాలని సూచించాయి.

ప్రస్తుతం మనం పాఠశాల స్థాయిలో నిర్వహించే పరీక్షలు పిల్లల సమగ్ర వికాసాన్ని మదింపుచేయడానికి ఏ విధంగాను సరిపోవు. ఇవి పిల్లలు సమాచారాన్ని గుర్తుపెట్టుకుని పరిక్షలలో రాయడానికి మాత్రమే ఉపయోగపడతాయేతప్ప ఆశించిన అభ్యసన ఫలితాలను సాధించడానికి ఉపయోగపడవు. పిల్లల ప్రగతిని తెలుసుకోవడానికి అప్పుడప్పుడు నిర్వహించే రాత పరీక్షల ద్వారా అంచనా వేయడం అశాస్త్రీయం, అసమగ్రమే కాకుండా వారిలో వత్తిడికి కూడా దారితీస్తున్నాయి. ఈ పరిస్థితి గట్టెక్కాలంటే పరీక్షలతోబాటు ప్రత్యామ్నాయ మూల్యాంకన విధానాలను అమల్లోకి తీసుకురావాలి. అందుకు తగిన విధంగా మదింపు సాధనాలను వాటిని వినియోగించడంలో మెళకువలను ఉపాధ్యాయులు పెంపొందించుకోవలసిన అవసరం ఏర్పడింది. దానికి అనుగుణంగా అవసరమైన మదింపు సాధనాలను ఉపాధ్యాయుడే స్వయంగా రూపొందించుకొని నిర్వహించడం అవసరం.

భాష అభ్యసనాన్ని ఒక ఉదాహరణగా చూస్తే ఉపాధ్యాయుడు నిర్దేశించుకున్న భాష లక్ష్యాలను పిల్లల్లో సాధింపజేయడానికి, పిల్లల్లో భాషాభివృద్ధి జరగడానికి ఎన్నో రకాల మదింపు సాధనాలు అవసరమవుతాయి. మదింపు చేయడంలో పిల్లల భాష, అవగాహన, నైపుణ్యాలు, అభిరుచులతోపాటు విభిన్న అభ్యసన విధానాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. భాష పొందడం అంటే భాష నేర్చుకోవడం మాత్రమే కాదు భాషను సృజనాత్మకంగా, తార్కికంగా, సందర్భోచితంగా, ఆత్మస్థైర్యంతో వినియోగించడం. కాబట్టి వీటన్నింటిని మదింపు చేస్తున్నామా లేదా అనేది మనం ఆలోచించాల్సిన విషయం. అందుకు తగిన మదింపు సాధనాలను, విధానాలను రూపొందించుకోవాలి. మదింపును అభ్యసనంలో అంతర్భాగంగా నిరంతరం జరిగే ప్రక్రియగా నిర్వహించడానికి తగిన ప్రణాళికను తయారుచేసుకోవాలి. అందుకు ముందుగా మనం ఈ కింది అంశాలపై అవగాహన పొందాలి.

1. అభ్యసనంతోపాటు మదింపు (Assessment as learning)

2. అభ్యసనం కొరకు మదింపు (Assessment for learning)

3. అభ్యసనం యొక్క మదింపు (Assessment of learning)

## 1. అభ్యసనంతోపాటు మదింపు (Assessment as learning)

"అభ్యసనంతోపాటు మదింపు" అంటే పిల్లల సామర్థ్యాల సాధనను విడిగా మదింపు చేయడం కాకుండా రోజువారీ బోధనాభ్యసన ప్రక్రియల్లో భాగంగా మదింపు చేయడం. దీనివల్ల మదింపు కూడా నేర్చుకోవడానికి సహాయపడే అంశంగా ఉంటుంది. ఇది పిల్లలు తమని తాము మదింపు చేసుకోవడానికి, తోటి విద్యార్థులు (సమవయస్కులు) మదింపు చేయడానికి ఉపకరించే విధానంగా పనిచేస్తుంది. ఈ విధానం ద్వారా పిల్లలు తాము ఎంత మేరకు నేర్చుకున్నారు? ఇంకా ఏమి నేర్చుకోవాలి? తాము చేసిన పనిని విశ్లేషించుకోవడం, వారికి వారే తమ లక్ష్యాలను నిర్దేశించుకుకోవడం జరుగుతుంది. అంటే విద్యార్థి నేర్చుకుంటూ, పరీక్షించుకుంటూ, సరిచేసుకుంటూ ముందుకు సాగడమన్నమాట. దీనిలో మదింపు నేర్చుకోవడానికి సహాయకారిగా ఉండడంతోపాటు నేర్చుకోవడంలో అంతర్భాగంగా నడుస్తుంది.

కింది ఉదాహరణను గమనించండి.

శారద అనే విద్యార్థిని 7వ తరగతి చదువుతోంది. ఆమె తన స్వీయ మదింపు ఇలా తయారుచేసింది.

**నా ఉపన్యాసం**

- నా ఉపన్యాసన ప్రారంభంలో అందరినీ ఉద్దేశించి మాట్లాడాను.
- నా ఉపన్యాసం ఇచ్చిన అంశానికి తగిన విధంగా ఉంది.
- ఉపన్యాసం సరైన విధంగా ముగించాను.
- నేను బాగా ఉపన్యసించాను.

**మళ్ళీ ఉపన్యాసం ఇచ్చేటప్పుడు నేను ఇవి చేస్తాను.**

- నా ఉపన్యాసం మధ్యలో కొన్ని ఉదాహరణలను చేరుస్తాను.
- ఉపన్యాసం మధ్యలో అందరినీ ఆకర్షించుకోవడానికి కొన్ని ప్రశ్నలు అడుగుతాను.

ఇలా శారద తనకు తాను తన ఉపన్యాసాన్ని మదింపు చేసుకునేముందు తరగతిగదిలో జరిగిన బోధనాభ్యసన విధానాన్ని గమనిద్దాం.

ఉపాధ్యాయుడు విద్యార్థులందరినీ ఒక అంశంపై ఉపన్యాసాన్ని తయారుచేయమన్నాడు. పిల్లలందరూ వ్యక్తిగతంగా రాసిన తరువాత వారు రాసిన ఉపన్యాసాలను ఒకరికొకరిని మార్చుకోమన్నారు. తాము రాసినదానికి, తమ స్నేహితులు రాసిన దానితో పోల్చుకోమన్నాడు. తాము చూసిన వాటిలో బాగా నచ్చిన దానిని గుర్తించమన్నారు. తరువాత ఉపాధ్యాయుడు పిల్లలందరు రాసిన ఉపన్యాసాలలోని ముఖ్యాంశాలను బోర్డుపై రాసి వాటి గురించి చర్చించారు. ఉపాధ్యాయుడు తన అభిప్రాయాలను కూడా

జోడించాడు. తరువాత పై సూచనలను ఆధారంగా చేసుకొని తమ వ్యాసాన్ని మదింపు చేసుకోమన్నారు. ఇదంతా పరిశీలించిన తరువాత శారద తన ఉపన్యాసాన్ని మరింత మెరుగుపరుచుకుంది.

**ఇలా చేయడం వల్ల ఉపయోగమేమిటి?**

పిల్లలు నేర్చుకోవడంలో భాగంగానే మదింపు జరుగుతుంది. పిల్లలు జట్లల్లో చర్చించడం మరియు ఉపాధ్యాయునితో జరిపే ప్రతిచర్యల ద్వారా పిల్లలకు ఇచ్చిన అంశంపై సరైన అవగాహన కలుగుతుంది. దీన్ని ఆధారంగా చేసుకొని పిల్లలు సొంతంగా భావనలు ఏర్పరచుకునే శక్తిని, అభిరుచులను పెంచుకునే శక్తిని పెంపొందించుకుంటారు.

దీనిద్వారా పిల్లలు కింది అంశాలను తెలుసుకుంటారు.

- వారు ఏమి నేర్చుకున్నారు? ఎలా నేర్చుకున్నారు, నేర్చుకోవడంలో ఏవేమి సహకరించాయో తెలుసుకుంటారు.
- వారి అభ్యసనాన్ని క్రమబద్ధీకరించడం, నిర్వహించడం తెలుసుకుంటారు.
- వ్యక్తిగతంగా మరియు జట్లలో ఎలా అభ్యసించాలో తెలుసుకుంటారు.
- అభ్యసన ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను ఎలా అధిగమించాలో తెలుసుకుంటారు.

వీటి ద్వారా పిల్లలు తమ ఆలోచన విధానాన్ని అభ్యసన విధానాన్ని, పద్ధతులను మెరుగుపరుచుకుంటారు.

## 2. అభ్యసనం కొరకు మదింపు (Assessment for learning)

"అభ్యసనం కొరకు మదింపు" అనేది బోధనాభ్యసన ప్రక్రియలో అతిముఖ్యమైన భాగం. ఇందులో ఉపాధ్యాయుడు, పిల్లలు ఒకరికొకరి ప్రతిస్పందించుకుంటూ, చర్చించుకుంటూ, నిర్ణయానికి రావడం జరుగుతుంది. ఇది తరగతిగదిలో ప్రతిరోజూ జరిగే బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా ఉంటుంది. "అభ్యసనం కొరకు మదింపు" యొక్క ముఖ్య ఉద్దేశ్యము పిల్లలకు నేర్చుకోవడం ఎలాగో నేర్పడమే. ఇది నిరంతరం జరిగే ఒక ప్రక్రియ. తరగతిగదిలో నిర్వహించే వివిధ అభ్యసన కృత్యాలకు కొనసాగింపులు ఇవ్వడానికి ఏ ఏ అభ్యసన ప్రక్రియలు అవసరమౌతాయో గుర్తించి అలాంటి అంశాలను ఒకదాని తరువాత ఒకటి అందించడానికి ఈ "అభ్యసనం కొరకు మదింపు" తోడ్పడదుతుంది.

కింది ఉదాహరణను గమనిద్దాం.

అజయ్ 4వ తరగతి చదువుతున్నాడు. ఒకరోజు ఉపాధ్యాయుడు విద్యార్థులతో వారి స్నేహితుని గురించి రాయమన్నాడు. పిల్లలు వారి వారి స్నేహితులగురించి రాస్తుండగా ఉపాధ్యాయుడు అజయ్ రాయడంలో పడుతున్న ఇబ్బందిని గమనించాడు. ఉపాధ్యాయుడు అజయ్ దగ్గరకు వెళ్ళి కింది ప్రశ్నలు అడిగాడు. కొన్ని సూచనలు ఇచ్చాడు.

- నీ స్నేహితుడంటే నీకు ఎందుకు ఇష్టం?
- నీ స్నేహితునిలో నీకు నచ్చినవి ఏవి? నచ్చనివి ఏవి?
- నీకు, నీ స్నేహితునికి సంబంధించిన ఒక మంచి సంఘటన ఏది?
- నీ స్నేహితుని గురించి ఇంకా ఏమేమి చెప్పాలనుకుంటున్నావు?

**ఆలోచించండి:**

- ఉపాధ్యాయుడు ఇలా అజయ్ దగ్గరకు వెళ్ళి ప్రశ్నించడంలో ఉద్దేశం ఏమై ఉంటుందని అనుకుంటున్నారు?
- ఇలా ఉపాధ్యాయుడు ప్రశ్నించడం మరియు సూచించడం ద్వారా అభ్యసనం మెరుగవుతుందా?
- ఉపాధ్యాయుడు విద్యార్థిలో ఏమి ఆశించి సహకరించాడు.
- ఇలా మధ్యలో ఉపాధ్యాయుని జోక్యం వలన విద్యార్థి ఏమి గమనిస్తాడు? అది అతని అభ్యసనానికి ఉపకరించిందా?
- అభ్యసనం కొరకు మదింపు కింది లక్షణాలను కలిగి ఉంటుంది.
- పిల్లలు నేర్చుకొనేటప్పుడు ఎక్కడ ఇవ్వబడ్డారో, ఎక్కడ ఇబ్బందులకు గురిఅవుతున్నారో, ఎక్కడ ఆగిపోతున్నారో ఉపాధ్యాయుడు మదింపు, పరిశీలన ద్వారా గుర్తించి తగుసహాయం అందించాలి.
- ఇది ఉపాధ్యాయుడు, పిల్లలు కలిసి సమన్వయంగా నిర్వహించుకునే విధానం.
- దీనిద్వారా పిల్లల స్థాయి గుర్తించి ఎక్కడ వారికి సహకరించాలి, ఎలా సహకరించాలి అనే వాటి గురించి ఉపాధ్యాయులు తెలుసుకుంటారు.
- ఇది బోధనలో అంతర్భాగంగా నిరంతరంగా జరిగే అభ్యసన మదింపు ప్రక్రియ.
- ఇది తర్వాత అభ్యసనానికి సహకరించడానికి ఉపకరిస్తుంది.
- ఇది అన్ని రకాల అభ్యసన లక్ష్యాలను సాధించడానికి సంబంధించినది.
- ఇది గుణాత్మక స్వభావం కలిగి ఉంటుంది.
- ఇది పిల్లలు "నేర్చుకోవడాన్ని నేర్పడం" (Learning how to learn) పై దృష్టిపెడుతుంది.
- ఇది పిల్లలు సాధించే సామర్థ్యాలను అన్ని స్థాయిలలో గుర్తించడానికి ఉపకరిస్తుంది.

## 3. అభ్యసనం యొక్క మదింపు (Assessment of learning)

పిల్లలు ఆయా విషయాలను ఎంతవరకు నేర్చుకున్నారో తెలిపేదే అభ్యసనం యొక్క మదింపు అంటారు. విద్యార్థులు వివిధ అభ్యసన కృత్యాలలో పాల్గొంటూ వివిధ భావనలను, వ్యవహార రూపాలను, ప్రకియ నైపుణ్యాలను పొందుతారు. ఇలా పిల్లలు పొందిన జ్ఞానాన్ని కొంతకాలం తర్వాత పరీక్షించడమే

"అభ్యసనం యొక్క మదింపు". ఇది పిల్లల మార్కులు, గ్రేడుల రూపంలో ప్రదర్శితమౌతుంది. ఇది ఉపాధ్యాయులు లేదా బాహ్యనికషల లేదా రెండింటిచేత మదింపు చేయబడుతుంది. ఈ విధానంలో చాలామంది విద్యార్థులను ఒకేసారి ఒకేవిధంగా మదింపు చేయబడతారు. సాధారణంగా ఒక యూనిట్ లేదా టెర్మ్ పూర్తయిన తరువాత నిర్వహించే పరీక్షలు "అభ్యసనం యొక్క మదింపు" ను తెలియజేస్తాయి. ఇది పిల్లల అభ్యసన సాధనపై తుది నిర్ణయాన్ని ప్రకటించే పద్ధతి.

**అభ్యసనం యొక్క మదింపు లక్షణాలు**

- ఇది కేవలం ఉపాధ్యాయులు లేదా బాహ్యనికషల ఆధారంగా పిల్లల ప్రగతిని అంచనా వేస్తుంది.
- పిల్లల ప్రగతి ఫలితాలను మార్కులు మరియు గ్రేడుల ద్వారా ప్రదర్శించబడుతుంది.
- దీని ద్వారా పిల్లలందరికీ ఒకే విధానంలో మదింపు చేయడం జరుగుతుంది.

## అభ్యసనం యొక్క మదింపు ఉపయోగాలు

- పిల్లలు సాధించిన ప్రగతిని నమోదు చేయడానికి మరియు ఇతరులకు తెలియజేయడానికి.
- పిల్లలు అభ్యసన లక్ష్యాలను ఏ మేరకు సాధించారో తెలుసుకోడానికి
- పిల్లల ప్రగతిని వారి తల్లిదండ్రులకు తెలియజేయడానికి
- పాఠశాల స్థాయిలో మరియు తరగతి స్థాయిలో పిల్లల గుణాత్మక అభ్యనాన్ని పోల్చుకోవడానికి
- బోధనాభ్యసన ప్రక్రియలను మెరుగుపరచుకోవడానికి

## ఈ విధానంలో ఉపాధ్యాయులు గుర్తుంచుకోవలసినది.

- గత మూల్యాంకనంలో ఏ ఏ సామర్థ్యాలను పరిశీలించారు? ప్రస్తుతం పరిశీలించవలసిన అంశాలు ఏమిటి అనే దానిపై స్పష్టత ఉండాలి.
- పిల్లల జవాబుపత్రాలు పరిశీలించినపుడు గమనించిన విషయాలను ఆధారం చేసుకొని కల్పించవలసిన బోధనాభ్యసన ప్రక్రియలపై అవగాహన ఏర్పరచుకోవాలి.
- ఉపాధ్యాయుడు గ్రహించిన విషయాలను ఏ మేరకు పిల్లలు తమ అభ్యసన ప్రక్రియలను మెరుగుపరచుకోడానికి ఉపయోగించుకోగలుగుతున్నారో లేదో గమనించాలి.

**అభ్యసనాన్ని ఎలా మదింపు చేయాలి:**

- పిల్లలు ప్రగతిని నమోదు చేయడానికి ప్రత్యేక మాపనులు రూపొందించుకోవాలి. అభ్యసన కృత్యాలు నిర్వహించేటపుడే పిల్లలను పరిశీలించడం, మదింపు చేయడం చేయాలి.
- పిల్లల నోటుపుస్తకాలు, డైరీలు, పోర్టుఫోలియోలు, అనక్డోటులు, జట్టు నివేదికలు, ఉపాధ్యాయుని పరిశీలనలు మొదలైన వాటన్నింటిని మదింపు సాధనాలుగా ఉపయోగించుకోవాలి.

- ప్రతిరోజు తరగతిగదిలో నిర్వహించే బోధనాభ్యసన సన్నివేశాలలో పిల్లల ప్రగతిని పరిశీలించి ఉపాధ్యాయుడు నమోదు చేసుకోవాలి. దీనికోసం పిల్లల ప్రగతి డైరీని నిర్వహించాలి.
- మదింపు కొరకై రూపొందించే ప్రశ్నలు కేవలం పాఠ్యపుస్తక విషయానికీ పరిమితం కాకుండా ఆలోచింపచేసేవిగా, బహుళ సమాధానాలు వచ్చేవిగా, సవాలుతో కూడినవిగా ఉండాలి.
- పిల్లల జవాబు పత్రాలను వారి సమక్షంలోనే సరిదిద్దితే లేకుంటే పిల్లలచే సరిదిద్ది పై వారు ఎక్కడ సరిగ్గా చేసారు, ఎక్కడ తప్పుచేసారు ఎలా సరిచేసుకోవాలో తెలుసుకుంటారు. నిర్థిష్టమైన సూచనలు ఇచ్చి పిల్లలు తమ సమాధాన పత్రాలను తామే దిద్దుకునేవిధంగా కూడా అవకాశం కల్పించడం వల్ల పిల్లల తమను తాము స్వయంగా సరిదిద్దుకోడానికి సిద్దపడతారు.
- కేవలం అభ్యసన ఫలితాలను మాత్రమే కాకుండా అభ్యసన అనుభవాలను మదింపు చేయాలి. అందుకు తగిన విధంగా వ్యక్తిగత, జట్టు కృత్యాలను రూపొందించాలి.
- స్వీయ మదింపును ప్రోత్సహించాలి. తరగతిగదిలో పిల్లలు ఉపాధ్యాయునితో జరిపే పరస్పర ప్రతిచర్యలు, చర్చలు పిల్లల సామర్థ్యాలను మదింపు చేయడానికి అభివృద్ధి చేయడానికి తోడ్పడతాయి.

**మదింపు రకాలు:**

నిర్మాణాత్మక తరగతి గదులలో పిల్లలు జ్ఞాననిర్మాణం చేసుకునే అనేక సందర్భాలను వివిధ రకాలైన మదింపు సాధనాలు, పద్ధతులు ఉపయోగించి ఉపాధ్యాయుడు పరిశీలించడానికి వీలుకలుగుతుంది. పిల్లలతో మౌఖికంగా మాట్లాడించడం, గ్రూపులలో చర్చింపజేయడం, ప్రదర్శింపజేయడం మొదలైన సందర్భాలన్నీ పిల్లలు తాము పరిశీలించబడుతున్నామని వారికి తెలియకుండానే పరిశీలించడానికి, మదింపు చేయడానికి వీలుకలుగుతుంది. దీనికై వివిధ రకాలైన మదింపు విధానాలను ఉపాధ్యాయుడు అర్థంచేసుకోవడం అవసరం.

- జట్టు మదింపు
- తోటి పిల్లలతో మదింపు
- స్వీయ మదింపు
- ఉపాధ్యాయుని మదింపు

**జట్టు మదింపు**

పిల్లలు ఒకరితో ఒకరు కలిసి చర్చిస్తూ నేర్చుకోవడానికి గ్రూపు కృత్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని మనకు తెలుసు. గ్రూపు మదింపు చేయాలంటే గ్రూపు కృత్యంలో పిల్లలు ఎలా భాగస్వాములవుతున్నారో విశ్లేషించడం అవసరం. అందులోని విధానాన్ని గమనిద్దాం.

- గ్రూపు కృత్యాన్ని నిర్వహించడానికి ఉపాధ్యాయుడు సూచనలు ఇస్తాడు.
- పిల్లలు తమ తమ వ్యక్తిగత / జట్టు రూపకల్పనలతో గ్రూపులో కూర్చుంటారు.
- పిల్లలు తాము రూపొందించిన అంశాలను గ్రూపులలో ప్రదర్శిస్తారు.
- ఇతర గ్రూపు పిల్లలు దీనిపై అభిప్రాయాలు వ్యక్తంచేస్తారు.
- పై సూచనల ఆధారంగా తిరిగి కొత్త అంశాలను రూపొందిస్తారు.
- మరల ప్రతి గ్రూపు తమ తమ అంశాలు ప్రదర్శిస్తారు.
- ఇతర గ్రూపులు దానిపై మరల తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తారు.
- ఉపాధ్యాయుడు తన అభిప్రాయాలనుకూడా వినిపిస్తాడు.

గ్రూపు కృత్యంలో పిల్లలు నాణ్యమైన గ్రూపు నివేదికను ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. ఒక గ్రూపు వారు తమ అభిప్రాయాలను వివరిస్తున్నప్పుడు మిగతా గ్రూపులలో అదే సమాచారం ఉన్నట్లయితే దానిని వదిలివేసి మిగిలిన అంశాలతో కొత్త కోణంలో ప్రదర్శిస్తారు. ఇతరులు చెప్పేది వినడం, తమ అంశంలో మార్పులు చేసుకోవడం వల్ల విషయాన్ని పూర్తిగా అవగతం చేసుకోగలుగుతారు. ఇతర గ్రూపులవారు చెప్పిన విలువైన సమాచారాన్ని కూడా గ్రహిస్తారు. అందువల్ల తరువాత మరింత సమర్థవంతంగా గ్రూపు నివేదిక ఇవ్వగలుగుతారు. సాధారణంగా గ్రూపు మదింపులో ప్రశ్నలు, చెక్‌లిస్ట్‌లు ఉపయోగిస్తారు.

## తోటి పిల్లలతో మదింపు

విద్యార్థులు చేసిన పనిని ఒకరి పని ఇంకొకరికి ఇప్పించి మదింపు చేయించాలి. దీనికి ఉపాధ్యాయుడు పిల్లలకు సూచనలివ్వాలి. అభ్యసనాంశాన్ని సమర్థవంతంగా పిల్లలు అర్థంచేసుకోవడానికి తోటిపిల్లలతో మదింపు చేయడం చక్కగా ఉపయోగపడుతుంది. అంటే ఇది ఒక మదింపు కార్యక్రమంగానేకాక అభ్యసన ప్రక్రియగాకూడా ఉపయోగపడుతుంది. అయితే తరగతిగది పరస్పరం సహకరించుకుంటూ నేర్చుకోవడానికి తగిన వాతావరణం కలిగి వుండడంతోపాటు పిల్లలకు ఒకరిపై ఒకరికి నమ్మకం ఉండడం కూడా అవసరం. ఈ విధమైన మదింపులో మొత్తం అభ్యసనంలో అభ్యాసకునికే ప్రధాన పాత్రవుంటుంది. అందువల్ల పిల్లలకు అభ్యసన లక్ష్యాలపట్ల, అభ్యసన అవకాశాలపట్ల మదింపు పట్ల స్పష్టత కలిగించాలి. తోటిపిల్లల మదింపు వలన నాణ్యమైన అభ్యసనం అంటే ఏమిటో పిల్లలు మరింత స్పష్టంగా తెలుసుకోగలుగుతారు. వారు నిర్వహించిన పనినికూడా పునరాలోచించుకొని మార్చుకోగలుగుతారు.

కింది ఉదాహరణను గమనించండి.

ఏడో తరగతిలో ఉపాధ్యాయుడు సారస్వత సంఘ సమావేశాన్ని నిర్వహించడానికి 'పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు' అనే అంశంపై పిల్లలను ఉపన్యసించడమన్నాడు. వారు ఎలా మాట్లాడుతున్నారో తోటి పిల్లలతో మదింపు చేయించారు.

| సంభాషణ | మధు | | సుధ | |
|---|---|---|---|---|
| నా మిత్రుడు సరిగా సంభాషణ ప్రారంభించాడు | అవును | కాదు | అవును | కాదు |
| సందర్భానికి తగినట్లుగా భావాలు వివరించాడు | ✓ | | ✓ | |
| సరైన క్రమంలో సంభాషించాడు. | | ✓ | ✓ | |
| చక్కని పదజాలం ఉపయోగించాడు | ✓ | | | ✓ |
| తోటి వారుచెప్పేది విన్నాడు. | | ✓ | | ✓ |

## స్వీయ మదింపు

విద్యార్థి తను చేసిన పనిని లేదా పరిక్ష పేపరును ఉపాధ్యాయుడు ఇచ్చిన సూచనల ఆధారంగా తనకై తానే మదింపు చేసుకోవాలి. పిల్లలు అభ్యసన సన్నివేశాల్లో పూర్తిగా నిమగ్నమైనప్పుడు వారు సొంతగా నేర్చుకోగల్గుతారు. అభ్యాసకుని యొక్క బలాలు బలహీనతలపై ఆధారపడి అభ్యసన సన్నివేశాలను రూపొందించినపుడు సమర్థవంతంగా నేర్చుకోవడానికి వీలుకలుగుతుంది. స్వయంగా ఆలోచించడం తనను తాను మదింపు చేసుకోవడం అభ్యసన ప్రక్రియలో శక్తివంతమైన మాపనిగా ఉపయోగడుతుంది. స్వీయ మదింపు ద్వారా తన అభ్యసన లోపాలను తానే గుర్తించి అర్థం చేసుకోవడం వలన ఆ లోపాలను సవరించుకోవడానికి వ్యక్తిగతంగా కృషిచేస్తాడు. అభ్యాసకుడు స్వీయమదింపు ద్వారా తనను తాను పరిశీలించుకోవడం ఉపాధ్యాయునికి ఒక బోధనా వ్యూహంగా కూడా ఉపయోగపడుతుంది. అభ్యసన లక్ష్యాలను వాటిని ఎలా చేరుకోవాలో తెలిపే విధానాలపట్ల సరైన అవగాహన లేకపోతే పిల్లలు నేర్చుకోవడం ఎంతో కష్టతరంగా మారుతుంది. స్వీయ మదింపు ఈ సమస్యకు చక్కని పరిష్కారంగా ఉపయోగపడడమేగాక పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. చెక్‌లిస్ట్‌లు, స్వీయ మదింపులో ప్రధాన సాధనాలుగా ఉపయోగపడతాయి.

## ఉపాధ్యాయుని మదింపు

నిర్మాణాత్మక తరగతి గదిలో పిల్లలు స్వేచ్ఛగా నేర్చుకోవడానికి వీలైన వాతావరణం వుంటుంది. పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారు? ఎలా నేర్చుకుంటున్నారు? అనే అంశాలు వారికి తెలియకుండానే ఉపాధ్యాయుడు నిరంతరం పరిశీలిస్తూ మదింపు చేస్తాడు. ఇందుకోసం ఉపాధ్యాయుడు వివిధ రకాల మాపనులు, సూచికలు ఉపయోగిస్తాడు. పరిశీలించడం, ప్రశ్నించడం, పోర్టుఫోలియోలు అనక్టోడులు, నివేదికలు, ప్రాజెక్టు పనులు, అసైన్‌మెంట్‌లు మొదలైన వాటిద్వారా ఉపాధ్యాయుడు మదింపుచేస్తాడు. ఫలితాలను విశ్లేషించి పిల్లలకు అవసరమైన సూచనలిస్తాడు. అంటే లోపాన్ని గుర్తించడం దానిని సవరించడానికి చర్యలు చేపట్టడం కూడా జరుగుతుంది. ఉపాధ్యాయుడు పిల్లల అభ్యసనను మదింపు చేయడంతోపాటు తనును తాను కూడా స్వీయ మూల్యాంకనం చేసుకుంటాడు. ఉపాధ్యాయుడు చేసే ప్రతి మదింపులో తాను పిల్లలు చేసిన పని గురించి ఫీడ్‌బ్యాక్ రూపంలో నిశితంగా విశ్లేషిస్తాడు తప్ప పిల్లల

గురించికాదు. అందువల్ల పిల్లలు బాగా చేసారు, చేయలేకపోయారు అని వారిని వ్యక్తిగతంగా నిందించడం జరుగదు. కాబట్టి పిల్లలు తమ పనిలోని లోపాలను సున్నితంగా స్వీకరించి మరింత వేగంగా నేర్చుకోవడానికి ప్రేరణపొందుతారు.

## మరికొన్ని మదింపు పద్ధతులను పరిశీలిద్దాం:

### I. **భాగస్వామ్య మదింపు** (Participatory Assessment)

విద్యార్థి ప్రగతిని చాలా సందర్భాలలో వ్యక్తిగతంగా ఉపాధ్యాయుడు మాత్రమే మదింపు చేస్తాడు. అయితే విద్యార్థి ప్రగతిని భాగస్వామ్య మదింపు ద్వారా కూడా అంచనా వేయవచ్చు. ఒక విద్యార్థి ఒక కథ చెప్పినప్పుడు అతడు కథను చెప్పిన విధానాన్ని కథ విన్న వారందరూ మదింపు చేయవచ్చు. విద్యార్థుల పోర్టుఫోలియోలలో వారి ప్రగతిని గమనించి ఎవరైనా వ్యాఖ్యానించవచ్చు. పిల్లలను జట్లుగా విభజించి ప్రాజెక్టుపని / అసైన్‌మెంట్ గాని ఇచ్చిన సందర్భాలలో గ్రూపులోని భాగస్వాముల వ్యక్తిగత మరియు గ్రూపు ప్రగతిని గ్రూపులోని స్వభావాలను ఆ గ్రూపులోని వ్యక్తులచేత మదింపు చేయవచ్చు. పని జరిగేటప్పుడు పనిలోభాగంగా ఆ పనిలో పాల్గొన్న వ్యక్తులచేత మదింపు చేయడమే బాగస్వామ్య మదింపు. దీనివల్ల జట్టు / విద్యార్థి బలాలు, బలహీనతలు అనుభవంద్వారా తెలుసుకొవడానికి వీలవుతుంది.

### II. **సమవయస్కుల మదింపు** (Peer Assessment)

విద్యార్థి సాధించిన ప్రగతిని తోటి విద్యార్థులు మదింపు చేయటమే సమవయస్కుల మదింపు. దీనిలో ఒక విద్యార్థి సమాధాన పత్రాన్ని మరొక విద్యార్థి మదింపు చేస్తాడు. ఉదాహరణకు ఉపాధ్యాయుడు చెప్పిన డిక్టేషన్ ఒక విద్యార్థి మరొకరు సరిగా రాసాడో లేదో చూడడం.

### III. **సమాజ సభ్యుల మదింపు** (CommunityAssessment)

పాఠశాల ఒక సామాజిక కేంద్రం. పాఠశాలలోని విద్యార్థుల ప్రగతికి కేవలం ఉపాధ్యాయులే బాధ్యులుకారు. విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రులు, సమాజ సభ్యుల పాత్రకూడా ఉంది. కాబట్టి పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారు, నేర్చుకున్న అంశాలలో ఎలాంటి ప్రగతిని కనబరుస్తున్నారో సమాజ సభ్యులు మదింపు చేస్తారు. ఉదాహరణకు భాషాసామర్థ్యాలను అంచనా వేయడానికి ఒక దినపత్రికలోని సమాచారాన్ని చదవమని, సమాజసభ్యులు అడగవచ్చు. ఉక్త లేఖనం రాయమనవచ్చు. కొన్ని లెక్కలు చెప్పి నల్లబల్లపై చెయ్యమనవచ్చు. గేయాలు పాడమని, ఇచ్చిన అంశంపై తెలుగులో ఇంగ్లీషు ఇతర భాషలలో మాట్లాడమనవచ్చు. గ్రంథాలయ పుస్తకం చదివించి ఏమి అర్థమైందో సొంతమాటల్లో చెప్పమనవచ్చు. నీతి, న్యాయం, దయ, క్షమ మొదలగు నైతిక అంశాలపై పిల్లల అభిప్రాయాలు చెప్పమనవచ్చు. బొమ్మలు మ్యాపులు గీయమనవచ్చు. ఈ విధంగా చదవుపై పాఠశాల సాధించిన ప్రగతిని పరీక్షించి ఉపాధ్యాయుల పనిని కొనియాడవచ్చు.

# అధ్యాయం - 7

## నిరతంర సమగ్ర మూల్యాంకనం - మదింపు చేయవలసిన అంశాలు

పాఠశాల విద్య పిల్లలతో సంపూర్ణ వికాసానికి దోహదపడాలన్నదే విద్యాలక్ష్యం. కాబట్టి పాఠశాలలో అమలుజరుగుతున్న అభ్యసన అనుభవాలలో పిల్లలు ఎలా పాల్గొంటున్నారు? ఏమి నేర్చుకుంటున్నారు? ఎలా అన్వయించుకోగలుగుతున్నారు? మొదలైనవన్నీ నిరంతరం పరిశీలించడం అవసరం. విద్యాహక్కు చట్టం నిర్దేశించినట్లుగా పిల్లలు స్థాయికి తగిన సామర్థ్యాలను సాధించగులుగుతున్నారో లేదో పరిశీలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి మదింపు చేయడం అవసరం కాబట్టి పిల్లల సంపూర్ణ వికాసాన్ని మదింపు చేయాలంటే ఏ ఏ అంశాలు మదింపు చేయడంలో మననం చేసుకోవడం అవసరం. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో కేవలం విషయాంశాలే కాకుండా పిల్లలు ప్రగతిని అన్నిరంగాలలోనూ మదింపు చేయడం అవసరం. ఏ ఏ స్థాయిలలో ఏ ఏ అంశాలు మదింపు చేయాలో పరిశీలిద్దాం.

| ప్రాథమిక స్థాయి | ఉన్నత పాఠశాల స్థాయి |
|---|---|
| 1. ప్రథమభాష - తెలుగు/ఉర్దూ | 1. ప్రథమభాష |
| 2. గణితం | 2. ద్వితీయభాష |
| 3. పరిసరాల విజ్ఞానం | 3. తృతీయభాష |
| 4. ఇంగ్లీషు | 4. గణితం |
| 5. కళావిద్య | 5. సామాన్యశాస్త్రం |
| 6. ఆరోగ్య విద్య | 6. సాంఘికశాస్త్రం |
| 7. వ్యాయామ విద్య | 7. కళావిద్య |
| 8. సంగీతం - నాట్యం | 8. ఆరోగ్య విద్య |
| 9. పని - విద్య | 9. వ్యాయామ విద్య |
| 10. నైతిక విద్య | 10. సంగీత - నాట్యం |
| | 11. పని - విద్య |
| | 12. సాంకేతిక విద్య |
| | 13. నైతిక విద్య |

మదింపు చేయబడిన అంశాలను పరిశీలించనట్లయితే సాంప్రదాయ విషయాంశాలతోపాటు పిల్లల మానసిక, సాంఘిక, ఉద్వేగ, శారీరక వికాసాలను కూడా మదింపు చేయడం అవసరం అని అర్థమవుతుంది.

పిల్లల ప్రగతిని మదింపు చేయడంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో 12 అంశాలు ఉన్నత పాఠశాల స్థాయిలో 13 అంశాలు ఉన్నాయి. ఆయా అంశాలకు నిర్దేశించిన విద్యాప్రమాణాల ఆధారంగా పిల్లలను మదింపు చేయాలి.

ఫార్మాటివ్ పద్ధతిలో మదింపు చేసేటప్పుడు పిల్లలు వివిధ సందర్భాలలో ఎలా ప్రతిస్పందిస్తారో పరిశీలించి నమోదు చేసుకోవాలి. పిల్లలు నేర్చుకొనేటప్పుడు ఇచ్చిన పనిని చేసేటప్పుడు గ్రూపు పనులను నిర్వహించేటపుడు పిల్లలు ఎలా పాల్గొంటున్నారో పరిశీలించాలి. ఉదాహరణకు ప్రాజెక్టు పనిలో జట్టుతో కలిసి పనిచేసే తీరును, ఇతరుల భావాలను అంగీకరించే / వ్యతిరేకించే పద్ధతిని, కలుపుగోలుతనాన్ని, నాయకత్వ లక్షణాలను, జట్టు సభ్యునిగా ప్రవర్తిస్తున్న పద్ధతిని, భాగస్వామ్యాన్ని పరిశీలించాలి. అంటే ప్రాజెక్టుకు చెందిన విషయాంశాలతోపాటు పై విషయం కూడా మదంపు చేయడం వలన సాంఘిక, ఉద్వేగ అంశాలను కూడా పరిశీలించినట్లవుతుంది.

సమ్మేటివ్ పద్ధతిలో మదింపు చేసేటపుడు ఉపయోగించే రాత పరీక్ష, మౌఖిక పరీక్షలవంటి మదింపు సాధనాలతో ప్రాథమికస్థాయిలో 12 అంశాలు ఉన్నత పాఠశాల స్థాయిలో 13 అంశాలు మదింపు చేయాలి. మదింపు చేయడంలో ఆయా తరగతులకు నిర్దేశించిన అభ్యసన ఫలితాలు / విద్యా ప్రమాణాలు గురించి ఉపాధ్యాయులు స్పష్టమైన అవగాహన కలిగి వుండాలి. అంటే ఒక సబ్జక్టుకు పాటించవలసిన సామర్థ్యాలు పిల్లల్లో పెంపొందాయో లేదో తెలుసుకోవడానికి ఏ ఏ రకాలైన ప్రశ్నలు, పద్ధతులు ఉపయోగపడతాయో ఉపాధ్యాయుడు స్పష్టత కలిగి వుండాలి మరియు ఏ ఏ సామర్థ్యాలు పరీక్షించాలి. ఎలాంటి ప్రశ్నలు అడగాలో ఏ ఏ మదింపు విధానాలు, సాధనాలు ఉపయోగించాలో క్షుణ్ణంగా అవగాహన కలిగిఉండాలి. ఇలాంటి వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోడానికి ఉపాధ్యాయుడు నిరంతరం కృషిచేయాలి.

## 7 ఎ. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో మదింపు చేయవలసిన అంశాలు

- భాషలు (Languages)
- గణితం (Mathematics)
- పరిసరాల విజ్ఞానం (Environmental Science)
- విజ్ఞానశాస్త్రం (Science)
- సామాజిక / సాంఘికశాస్త్రం (Soical Science)
- కళావిద్య (Art and Crafts)
- ఆరోగ్య విద్య (Health and Hygene)
- వ్యాయామ విద్య (Games and Physical Education)
- సంగీతం – నృత్యం (Music and Dance)
- పని విద్య (Work and Education)
- సాంకేతిక విద్య (Computer Eduation)
- నైతిక విద్య (Value Education)

# విషయవారీగా విద్యాప్రమాణాలు

**తెలుగు**
1. వినడం, ఆలోచించి మాట్లాడడం
2. చదవడం,అర్థంచేసుకుని చెప్పడం
3. రాయడం
4. పదజాలాభివృద్ధి
5. సృజనాత్మక వ్యక్తీకరణ
6. భాషను గురించి తెలుసుకోవడం
7. ప్రశంస – ప్రాజెక్టు పనులు

**హిందీ**
1. సున్‌నా – బోల్‌నా
2. అర్థ్‌గ్రహణ్ కె సాత్ పడ్‌నా
3. లేఖన్
4. శబ్దావళి
5. సృజనాత్మక్ అభివ్యక్తి

**ఇంగ్లీష్**
1. Listening and Speaking
2. Reading Comprehension
3. Convention of Writing
4. Creative Writing
5. Vocabulary
6. Gramitical Awareness

**గణితం**
1. సమస్య సాధన
2. కారణాలు చెప్పడం–నిరూపణ
3. వ్యక్తీకరణ
4. సంధానాలు
5. ప్రానిధ్యం

**విజ్ఞానశాస్త్రం**
1. విషయావగాహన
2. ప్రశ్నించడం – పరికల్పనలు
3. ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు
4. సమాచార సేకరణనైపుణ్యాలు – ప్రాజెక్టు పనులు
5. బొమ్మలు గీయడం, నమూనాలు తయారుచేయడం
6. సౌందర్యాత్మక స్పృహ – వైఖరులు ప్రశంస
7. జీవ వైవిధ్యం – నిత్యజీవిత వినియోగం

**సాంఘికశాస్త్రం**
1. విషయావగాహన
2. విషయాన్ని చదివి అర్థంచేసుకోవడం విశ్లేషించడం
3. సమాచార సేకరణ నైపుణ్యాలు / ప్రాజెక్టు పనులు
4. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన
5. పటనైపుణ్యాలు
6. సునిశితత్వం – ప్రశంస

**కళావిద్య**
1. రంగులు వేయడం, చిత్రాలు గీయడం, అలంకరణ
2. నమూనాలు, బొమ్మల తయారీ
3. ఒరిగామి, టాన్‌గ్రామ్
4. కుట్లు, అల్లికలు

**సంగీతం – నృత్యం**
1. పాటలు పాడడం
2. స్థానిక కళారూపాలు ప్రదర్శించడం
3. నాటకీకరణ,పాత్రపోషణ, మైమ్
4. వాద్యపరికరాల వినియోగం

**ఆటలు వ్యాయామవిద్య**
1. ఆసక్తిగా పాల్గొనడం
2. నియమ నిబంధనలు పాటించడం
3. క్రీడాస్ఫూర్తి, ప్రశంస
4. ప్రత్యేక నైపుణ్యాలు

**ఆరోగ్య విద్య**
1. శారీకర వికాసం
2. వ్యక్తిగత పరిశుభ్రత
3. పరిసరాల పరిశుభ్రత
4. ఆరోగ్య, ఆహారపుటలవాట్లు

**పని – విద్య**
1. నమూనాలు వస్తువుల తయారీ
2. పనిముట్లు సామగ్రి వినియోగం
3. వ్యక్తుల సేవల వినియోగం
4. ఉత్సవాలలో పాల్గొనడం

**కంప్యూటర్ విద్య**
| ప్రధాన రంగం | దశ - 1 గ్రేడ్ 1 & 2 | దశ - 1 గ్రేడ్ 3 & 5 | దశ - 2 గ్రేడ్ 6 - 8 | దశ - 3 గ్రేడ్ 9 - 10 |
|---|---|---|---|---|
| | | | | • సమభావనను పెంపొందించే గీతాలు, పాటలు రాయడం, బృందగానాలుగా పాడడం.<br>• సమభావనకు తోడ్పడిన సన్నివేశాలను, వార్తలను సేకరించడం - ప్రదర్శించడం - ప్రశంశించడం.<br>• సోదరభావానికి విఘాతం కలిగించే అంశాలను గుర్తించ గలగడం నిరోధించ గలగడం. |
| 3. సహనం, దయ తదానుభూతి | • ఇతరులు చెప్పేది సహనంతో వినటం, ఆటలు, పాటలు ఇతర కార్యక్రమాలలో తమ వంతు వచ్చేవరకు సహనంతో వేచి ఉండడం.<br>• క్యూలో నిలబడడం. | • ఇతరులు చెప్పేది సహనంతో వినటం ఆట, పాటల్లో ఇతర కార్యక్రమాలలో తమ వంతు వచ్చే వరకు వేచిఉండే సహనాన్ని ప్రదర్శించటం.<br>• తోటివారికి భోజనం లేకపోయినపుడు వారి సమస్యలను తనవిగా భావించి వారికి సహకరించడం. | • ఇతరుల అభిప్రాయాలను శ్రద్ధగా వినడం. తమ వంతు వచ్చేవరకు సహనం ప్రదర్శించడం. ఇతర మతాలపట్ల అభిప్రాయాలపట్ల సహనం ప్రదర్శించడం.<br>• వివిధ సందర్భాలలో సంఘర్షణలు తలెత్తినపుడు సహనంతో | • 6, 7, 8 లోని అంశాలతోపాటు నిత్యజీవితంలో ఎదురయ్యే సంఘటనలకు స్పందించి పరిష్కార మార్గాలు సూచించడం.<br>• పర్యావరణానికి వ్యక్తుల సమస్యలకు పరిష్కారాలు సూచిస్తారు. పర్యావరణాన్ని, జీవులను |

| ప్రధాన రంగం | దశ - 1<br>గ్రేడ్ 1 & 2 | దశ - 1<br>గ్రేడ్ 3 & 5 | దశ - 2<br>గ్రేడ్ 6 - 8 | దశ - 3<br>గ్రేడ్ 9 - 10 |
|---|---|---|---|---|
| | | • ఇతరులను నిందించడం, చాడీలు చెప్పడం వంటివి చేయక పోవడం.<br>• కష్టంలో ఉన్నవారికి సహాయం చేయడానికి ఇష్టపడడం.<br>• కుక్కలు, తూనీగలు, తొండలు మొక్కలు జంతువులను ఉద్దేశపూర్వకంగా హింసించకుండా ఉండడం.<br>• ఇంటిలో వుండే వృద్ధులను, వికలాంగులకు సహాయం చేయడం. (ఉదా: మంచినీళ్ళు ఇవ్వడం) తన బాధ్యతగా భావించడం. | సహనంతో స్పందించడం - సమస్యను వివిధ కోణాల్లో విశ్లేషించటం. చుట్టూవున్న జీవుల పట్ల, పర్యావరణం పట్ల ప్రేమ, దయ కలిగిఉండి, వాటికి విఘాతం కలిగినపుదు స్పందించటం సమస్యను వివిధ కోణాల్లో విశ్లేషించటం.<br>• ఆపదలో వున్నవారిని ఆదుకోవటానికి ముందుకు రావటం.<br>• సహనాన్ని ప్రదర్శించిన సందర్భాలను వ్యక్తులను గుర్తించడం, వారిని అభినందించడం. | కాపాడడానికి వివిధ కార్యక్రమాలలో పాల్గొనప్పుడు ప్రకృతి వైపరిత్యాలు, లేదా ఏవైనా ఇబ్బందులు కల్గిన సందర్భంలో పరిష్కారాలు సూచిస్తాడు. తన వంతు కృషిచేస్తాడు. |
| 4. వ్యక్తి విలవలు ప్రవర్తన స్వీయ క్రమశిక్షణ, ప్రతిస్పందన, హక్కుల పరిరక్షణ | • దైనందిన కార్యకలాపాల్లో పాల్గొనే సందర్భంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.<br>• ఎవరి వస్తువులు వారే వినియోగించుట, ఇతరులవి పాడు చేయకుండా ఉండటం. | • తన పనివలన ఇతరుల వస్తువులకు భంగం కలగకుండా చూడడం.<br>• క్రమశిక్షణ లేకపోతే ప్రవర్తన సరిగా లేకపోతే వచ్చే సమస్యలు, వాటికి కారణాలు గ్రహించటం. వాటికి స్పందించడం.<br>• గౌరవంగా సంబోధించడం. | • ఇతర విద్యార్థులతో కలిసి ఆడిపాడేటపుడు కలిసి చదివేటపుడు భోజనసమయంలో ప్రవర్తన క్రమశిక్షణ సరిగా లేకపోతే ఎదురయ్యే సమస్యలకు కారణం వివిధ కోణాల్లో విశ్లేషించడం. ప్రత్యామ్నాయాలు సూచించుట. మంచి చెడులపై స్పందించుట. | • ప్రార్థనా సమావేశం ఇతర సమావేశాల్లో పిల్లలను క్రమశిక్షణగా ఉండేలా చూడడం.<br>• పాఠశాల వనరులు సంపదను జాగ్రత్తగా కాపాడుకోవడం.<br>• స్వీయ క్రమశిక్షణ పాటించకపోతే వచ్చే సమస్యలు గుర్తించగలగడం. |

| ప్రధాన రంగం | దశ - 1<br>గ్రేడ్ 1 & 2 | దశ - 1<br>గ్రేడ్ 3 & 5 | దశ - 2<br>గ్రేడ్ 6 - 8 | దశ - 3<br>గ్రేడ్ 9 - 10 |
|---|---|---|---|---|
| | • అనుమతి లేకుండా ఇతరుల వస్తువులు తీసుకోక పోవడం.<br>• తనకు కేటాయించిన స్థలంలో కోర్చోవడం.<br>• సమయపాలన పాటించడం.<br>• పెద్దలను గౌరవించడం.<br>• తన వస్తువులు వస్తువులు సక్రమంగా ఉంచుకోవడం | | • ఇతరులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించడం. | • ఎన్.సి.సి., స్కౌట్స్, గైడ్స్ వంటి కార్య క్రమాలలో పాల్గొనడం ద్వారా స్వీయ క్రమశిక్షణ పెంపొందించుకోవడం.<br>• వ్యక్తి హక్కులకు భంగం కలగితే ప్రశ్నించగలగడం.<br>• పాఠశాలలో ఇతర సందర్భాలలో నిర్దేశించిన నియమాలను పాటించడాన్ని (ఉదా: టాయిలెట్‌లోనే విసర్జన చేయడం అలవాటుగా మార్చుకోవడం. |

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం పాఠ్యప్రణాళికను, మూల్యాంకన విధానాన్ని నిర్ధారించేటప్పుడు, అధీకృత అకడెమిక్ సంస్థ ఈ కింది అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది.

హెచ్)జ్ఞానాన్ని బాలలు అర్థంచేసుకున్న విధానం దానిని అన్వయించే సామర్థ్యాలపై నిరంతర సమగ్ర మూల్యాంకనం జరగాలి.

30. (1) ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు బాలలు ఎటువంటి బోర్డు పరీక్షలకు హాజరు కానవసరం లేదు.

(2) ప్రాథమిక విద్య పూర్తిచేసిన తరువాత ధృవీకరణపత్రం జారీచేయాలి.

***ఆర్.టి.ఇ. విద్యాహక్కు చట్టం - 2009***

## *అధ్యాయం - 8*

# మదింపు విధానాలు

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పాఠశాలలో నిర్వహించే మదింపు విధానాలు ప్లిలలను సంపూర్ణంగా పరిశీలించి నమోదుచేసేవిగా ఉండాలి. ఉపాధ్యాయులు తరగతిగది లోపల బయట పిల్లలను పరిశీలిస్తూ చేసే అంశాలతోపాటు క్రమానుగతంగా నిర్ణీత కాలవ్యవధులలో నిర్వహించే మదింపు కూడా అవసరమే. ఇవి వారాంత, పక్ష, మాస, టర్మినల్ రూపాలలో కూడా ఉండడం అవసరం. అయితే ఏ మదింపు విధానం అయినప్పటికి వచ్చే ఫలితాలను బట్టి ఏ ఇద్దరిని ఒకరితో ఒకరిని పోల్చకూడదు. అంటే మదింపు పిల్లలు ఎలా నేర్చుకున్నారు? ఏమి నేర్చుకున్నారు? అని అంశాలు పరిశీలించడంతోపాటు నేర్చుకున్న అంశం స్థిరంగా ఉండేందుకు కూడా మదింపు తోడ్పడాలి. జ్ఞానము, అవగాహన వినియోగం, విశ్లేషణ, నూతన సందర్భాలలో సర్దుబాటుచేసుకోవడమనే అంశాలతోబాటు అభిరుచులు, వైఖరులు, ఉద్వేగాలు, ప్రత్యేక ఆసక్తులు, శారీరక ఎదుగుదల ఆరోగ్యకరమైన విషయాలుకూడా నిశితంగా మదింపు చేయాలి. ఈ విధమైన మదింపు రెండు రకాలు.

1. నిర్మాణాత్మక మదింపు (ఫార్మాటివ్ అసెస్‌మెంట్)
2. సంగ్రహణాత్మక మదింపు (సమ్మేటివ్ అసెస్‌మెంట్)

**నిర్మాణాత్మక మదింపు (పార్మాటివ్ అసెస్‌మెంట్):**

ఫార్మాటివ్ (నిర్మాణాత్మక) మదింపు అనేది భయరహిత వాతావరణంలో, పిల్లలకు ఆసరాగా నిలిచి అభ్యసనను వేగవంతం చేసుకోడానికి ఉపాధ్యాయుడు పిల్లల ప్రగతిని నిరంతరం పరిశీలించే పద్ధతి. కేవలం మార్కులు, గ్రేడులు రూపంలో కాకుండా పిల్లలుకు వారి సామర్థ్యాల సాధనా స్థితిగతులను వివరణాత్మకంగా తెలిపి వారికి సరైన సూచనలు సలహాలు ఇచ్చే పద్ధతి.

భోధనాభ్యసన జరుగుతున్న సమయంలో నిరంతరం ఫీడ్‌బ్యాక్ ఇస్తూ ఉపాధ్యాయునికి, విద్యార్థికి తమను తాము సరిచేసుకునే వీలుకల్పిస్తుంది. అవసరమైన మార్పులు చేసుకోవడానికి తోడ్పడుతుంది. స్వీయ మూల్యాంకనంగా పనికొచ్చే ఫార్మాటివ్ అసెస్‌మెంట్ లక్షణాలు పరిశీలిద్దాం.

- ఇది లోపనిర్ధారణకు – సవరణకు ఉద్దేశించినది.
- పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారు అనే దానిపై సమర్థవంతమైన ఫీడ్‌బ్యాక్‌ను అందిస్తుంది.
- పిల్లలు తమకై తామే భాగస్వాములై నేర్చుకోవడంలో ప్రధాన భూమిక వహిస్తుంది.
- ఒక పాఠ్యాంశం / యూనిట్‌లో పిల్లలు వెనుకబడడానికి కారణాలు గ్రహించి ప్రత్యామ్నా బోధనను చేయడానికి సహకరిస్తుంది.
- మదింపు ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుడు తన బోధనా వ్యూహం మార్చుకోడానికి వీలు కలిగిస్తుంది.

- పిల్లలు తమకు తామే మదింపు చేసుకోవడానికి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ఎలాగో అర్థంచేసుకోవడానికి ఉపకరిస్తుంది.
- ఈ విధమైన మదింపు విధానం పిల్లల గత అనుభవాల మీద ఆధారపడి వుండంతొపాటు ఏ ఏ అంవాలు నేర్వాలో ప్రణాళిక చేసుకోవడానికి సహకరిస్తుంది.
- విభిన్న రకాల అభ్యసన శైలులను పాటించడానికి వీలుకలిగిస్తుంది.
- తాము చేసిన పనిని అంచనా వేసుకోవడానికి, నిర్థారించడానికి పిల్లలను ప్రోత్సహిస్తుంది.
- ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పిల్లలు తమ అభ్యసన పద్ధతులను సరిచూసుకోవడానికి, దేనికి ప్రాధాన్యత నివ్వాలో నిర్థారించుకోవడానికి పిల్లలకు స్వేచ్ఛనిస్తుంది.
- జట్లలో పరిశీలించుకోవడానికి, సహకరించుకోవడానికి పనికివస్తుంది.
- ఇది ఒక పరీక్ష రాస్తున్నామనే భావన లేకుండా సహజమైన వాతావరణంలో నిర్వహించడం జరుగుతుంది.

**సంగ్రహణాత్మక మదింపు (సమ్మేటివ్ అసెస్‌మెంట్):**

ఇవి కోర్సు మొత్తం పూర్తిఅయిన తర్వాత పిల్లలు సాధనను పరీక్షించే పద్ధతి. ఈ పద్ధతిలో విద్యార్థి తాను చదివిన కోర్సుద్వారా ఏమి నేర్చుకున్నారో పరిశీలించడం జరుగుతుంది. సాధారణంగా పేపర్ – పెన్సిల్ పరీక్షల రూపంలో మాత్రమే నిర్వహించే సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లో పాఠ్యవిషయాలపై మాత్రమే పరీక్షించడం జరుగుతుంది. పిల్లలు ఎంత నేర్చుకున్నారు ఎంత గుర్తుపెట్టుకోగలిగారో పరీక్షించడం వల్ల ఇది నేర్చుకోవడం – మర్చిపోవడం అనే తత్వాన్ని పిల్లల్లో పెంపొందిస్తుంది. టర్మినల్, వార్షిక పేరిట నిర్వహించే సమ్మేటివ్ అసెస్‌మెంట్ విద్యార్థులను వారి సాధనను, మార్కులు, ర్యాంకుల రూపంలో అందజేస్తుంది. ఉత్తీర్ణత సాధించారో లేదో మాత్రమే తెలియజేస్తుంది. ఎక్కువకాలంపాటు చదివిన అంశాలన్నీ బట్టీపట్టి, గుర్తుపెట్టుకుని పరీక్షలలో రాయవలసి రావడంవల్ల పిల్లల్లో పరీక్షలపట్ల భయం, వ్యాకులత కలిగిస్తుంది. కొన్ని సందర్భాలలో ఈ తరహా మదింపు విధానం అవాంఛనీయ పోటీని కూడా పెంపొందిస్తుంది. దీని స్వభావాన్ని మరింతగా నిశితంగా అర్థంచేసుకుందాం.

- ఇది అభ్యసనను మదింపుచేసే పద్ధతి
- సాధారణంగా టర్మ్, వార్షిక పరీక్షల రూపంలో నేర్చుకున్న మొత్తాన్ని పరీక్షిస్తుంది.
- సాంప్రదాయకమైన పరీక్ష పద్ధతి.

ప్రస్తుతం మన విద్యావిధానంలో సమ్మేటివ్ రూపంలోనే పిల్లల ప్రగతిని మదింపు చేయడం జరుగుతుంది. ఒక తరగతి లేదా కోర్సుకు నిర్థారించిన ప్రణాళిక అంతా నేర్చుకున్న తర్వాత పిల్లల సామర్థ్యాలను పరిశీలనలో ఒక విస్తృతస్థాయి యంత్రాంగం ద్వారా దీనిని నిర్వహిస్తుంది. ఫలితాలే ప్రధానాంశంగా పరీక్షలను నిర్వహించడం కోసం కృషిచేయడం కనిపిస్తుంది. అందువల్ల విద్యాసంస్థలు పిల్లలను పరీక్షలకు సిద్ధంచేయడమే తమ ప్రథమ కర్తవ్యంగా భావించి బట్టీపద్ధతులకు విపరీత ప్రాధాన్యత

నిస్తున్నాయి.  పిల్లలు ఎంత ఎక్కువ సమాచారం గుర్తుపెట్టుకోగలిగితే  అంత ఎక్కువగా మార్కులు సాధించగలగడం వలన విషయాలను గుర్తుపెట్టుకొనే పద్ధతులకు, విధనాలకు ప్రాధాన్యత పెరిగిపోయింది. అందువల్ల ఆనారోగ్యకరమైన పోటీ పెరుగుతుంది.  పరీక్షలకోసం నేర్చుకోవడం తప్ప సొంతగా జ్ఞానం పొందేందుకు దానిని నిజ జీవిత సమస్యల పరిష్కారానికి ఉపయోగించేందుకు ఏమాత్రం అవకాశం లేకుండా పోతున్నది.  పైగా పిల్లలను ప్రగతిని నిరంతరం పరిశీలించడం దానిని నమోదు చేయడం కష్టమైన ప్రక్రియలో భావించడంవల్ల ప్రాధాన్యత లేనిదైనప్పటికి సమ్మేటివ్ అసెస్మెంట్ వైపుకే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, అధికారలు మొగ్గుచూపడం కనిపిస్తోంది.  పిల్లలను వారి ప్రగతికి శాస్త్రీయంగా మదింపు చేయలేని పద్ధతులు పట్టుకుని వేళ్ళాడడం ప్రమాదకరం.

రెండింటి మద్య గల వ్యత్యాసాన్ని గమనిద్దాం.

| **Formative** | **Summative** |
|---|---|
| • బోధనాభ్యసన జరుగుతున్నప్పుడే పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారో పరిశీలించడం.<br>• అభ్యసనను మెరుగుపరచుకోవడానికి నిరంతరం జరిగేది.<br>• అభ్యసనాన్ని మానిటరింగ్ చేస్తుంది.<br>• అభ్యసనం ఎలా జరుగుతుంది అనే విధానంపై ఆధారపడుతుంది.<br>• అంతర్గతంగా నిర్ణయించుకున్న పద్ధతులు, లక్ష్యాలపై ప్రభావం చూపుతుంది.<br>• అభివృద్ధిపరచవలసిన అంశాలను గుర్తించడానికి పనికివస్తుంది.<br>• పద్ధతులు, విధానాలు మొదలైనవన్నీ నిరంతరం మార్చుకోవడానికి వీలైన సరళీకృతం కలిగివుంటుంది.<br>• ఉన్నతమైన ఫలితాలకోసం ప్రయత్నిస్తుంది.<br>• పరస్పరం నేర్చుకోవడానికి వీలుకల్పిస్తుంది.<br>• సూక్ష్మస్థాయి పరిశీలన.<br>• పిల్లల డైరీలు, నోటుపుస్తకాలు మొదలైన సాధనాల ద్వారా మదింపు జరుగుతుంది. | • బోధనాభ్యసనం అయిన తరువాత విడిగా పిల్లలు నేర్చుకున్న దానిని పరిశీలించడం.<br>• అభ్యసనలో చిట్టచివరిగా నిర్వహించేది.<br>• అభ్యసనాన్ని తీర్పునిస్తుంది.<br>• అభ్యసన ఫలితంగా ఏమి నేర్చుకున్నారనే దానిపై ఆధారపడుతుంది.<br>• బయటి వ్యక్తులు / వ్యవస్థలతో నిర్థారించబడిన ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. మొత్తంమీద నిర్ధారిస్తుంది.<br>• ఫలితాల ఆధారంగా అభినందించడానికి, దండించడానికి సిద్ధంగా ఉంటుంది.<br>• ఉత్తీర్ణులయ్యారు, కాలేదు అని వేరుచేయడం జరగుతుంది.<br>• ఇతరులతో పోటీపడటానికి ప్రాధాన్యతను ఇస్తుంది.<br>• మొత్తంగా పరిశీలించడం<br>• పరీక్షల రూపంలో అమలు జరుగుతుంది. |

## సరయిన మదింపుకు ఐదు సూత్రాలు

- బోధనను మెరుగుపరచుకోవాలంటే ఉపాధ్యాయుడు ఆశించే ఫలితాలు మదింపు విధానాలను స్పష్టంగా నిర్వహించుకోవాలి.
- పిల్లలు తమ అభ్యసనను మెరుగుపరుచుకోవడానికి మదింపు తర్వాత వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలో స్వయంగా తెలుసుకోగలగాలి.
- మంచి మదింపు అనేది ఉపాధ్యాయుడు తన బోధన మీద తాను స్వయంగా సంధించుకొనే ప్రశ్నలపై ఆధారపడివుంటుంది.
- వృత్తిపరమైన సంతృప్తి పొందడానికి బౌద్ధిక సవాలు విసిరేదిగా క్రమబద్ధంగా మదింపు నిర్వహించుకోవాలి.
- పిల్లలు ఆసక్తిగా పాల్గొనే మంచి మాదిరిగా మదింపు నిర్వహించాలి.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం - పరిశీలించవలసిన అంశాలు

విద్యాద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలి కాబట్టి పిల్లలు నేర్చుకునే అంవాలలో స్పష్టత ఉండడం అవసరం. మనం ఇంతకాలంగా విషయాలు – సమాచారం తెలుసుకోవడమే 'చదువు'గా భావించాం. ఏ ఏ అంశాలయితే పాఠ్యపుస్తకాల రూపంలో ముందుకొచ్చాయో వాటిలోని విషయాలు మాత్రమే పరీక్షించడం – అవే కీలకమైనవని భావించడం జరుగుతుంది. జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005, విద్యాహక్కుచట్టం – 2009, రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం – 2011 మొదలయినవన్నీ పిల్లలను భావిజీవితానికి తగిన వక్తులుగా రూపుదిద్దడమే చదువు అని నిర్వహించారు. కాబట్టి పాఠశాలలో కొన్ని ప్రాధాన్యత కలిగినవిగా (కరికులమ్ ఏరియా) కొన్ని సహాయక, అంత ప్రాధాన్యత లేనివిగా (కో–కరికులమ్) విభజించరాదు. రెండింటిని విద్యా ప్రణాళికాంశాలుగానే పరిగణించాలని సూచించారు. కాబట్టి నిరంతర సమగ్ర మూల్యాంకనంలో పరిశీలించవలసిన అంశాలను మరింత స్పష్టంగా చూడడం అవసరం అవి:

భాష, గణితం, పరిసరాల విజ్ఞానాలు, విజ్ఞానశాస్త్రాలు, సాంఘిక, సామాజిక శాస్త్రాలు, జీవన నైపుణ్యాలు, పని విద్య, కళలు (సంగీతం, నాట్యం, చిత్రకళ) ఆరోగ్యం, వ్యాయామవిద్య, అభిరుచులు, వైఖరులు, విలువలవిద్య.

సాధారణ పాఠశాల విద్యలో భాషలు, గణితం, సామన్య, సాంఘిక శాస్త్రాలతో మాత్రమే అత్యధిక. ప్రాధాన్యత వుంటుంది. శారీరక వికాసానికి దోహదపడే అంశాలైన వ్యాయామం, క్రీడలు, ఆరోగ్యాలకు, మానసిక వికాసానికి దోహదపడే కళలు, జీవననైపుణ్యాలకు ఉద్వేగ వికాసానికి దోహదపడే అభిరుచులు వైఖరులు విలువలకుకూడా సమాన ప్రాధాన్యత ఉండాలి. వీటికి అమలుపరచడంలో రెండు విధానాలు

ప్రముఖంగా కనిపిస్తాయి. వీటిని సహపాఠ్యాంశాల పేరిట విడిగా ప్రవేశపెట్టడం. ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టులుగా ప్రవేశపెట్టకపోవడం. పాఠ్యేతర అంశాలుగా చూడడం వల్ల వీటిపట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మొత్తం సమాజం వీటిని అప్రధాన్య అంశాలుగానే పరిగణిస్తోంది. అందువల్ల పాఠ్యాంశాల్లో పూర్తిగా కలగలిపి నిర్వహించడం లేదా సమాన ప్రాధాన్యత కలిగిన ప్రత్యేక సబ్జెక్టులుగా చూడడం అవసరం. పిల్లల మానసిక వికాసం వారి శారీరక, సాంఘిక, ఉద్వేగ వికాసాలపై ఆధారపడి ఉంటుంది. నిరూపిత సత్యదం విద్యార్థిలో పూర్తి వికాసానికి దోహదపడే 75% అంశాలు ఉన్న శారీరక, సాంఘిక, ఉద్వేగ విషయాలకు తక్కువ ప్రాధాన్యత ఇచ్చి 25% అంశంగా ఉన్న మానసిక వికాసంకోసం పాఠశాల వ్యవస్థ పనిచేయగా మన పిల్లల సంపూర్ణ వికాసానికి తీవ్ర విఘాతం కలుగుతుంది. ఇప్పటివరకు సహపాఠ్యాంశాలుగా చూడబడ్డ అంశాలే వ్యక్తి నిర్మాణంలో కీలకపాత్ర వహిస్తాయి. కాబట్టి వాటికి తప్పనిసరి ప్రాధన్యత అవసరం.

## పాఠశాల స్థాయిలో నిరంతర సమగ్ర మూల్యాంకనం

నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని పాఠశాల స్థాయిలో నిర్వహించడం ప్రస్తుత విద్యావిధానంలో అత్యంత కీలమైన అంశం. పిల్లలమీద భారం తొలగించడానికి సమగ్రంగా మదంపు చేయడానికి, ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధన చేయుడానికి, లోపనిర్ధారణ మాపనులను రూపొందించుకోడానికి, సవరణాత్మక బోధనావ్యూహాలు రచించుకోడానికి, పిల్లలను నిపుణులైన అభ్యాసకులుగా తీర్చిదిద్దడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం తోడ్పడాలి.

పాఠశాల స్థాయిలో నిర్వహించే సమగ్ర మూల్యాంకనంలో వస్తునిష్పత్తి (Subjectivity) తగ్గించి బట్టీవిధానాన్ని నిరుత్సాహపరచడానికి మదింపును అన్ని విద్యాప్రణాళికాంశాలలోనూ నిర్వహించబడాలి. బోధనాభ్యసనంలో బోధనాసమయం అంతటా మూల్యాంకనం విస్తరించినదైవుండాలి. దీని ద్వారా వచ్చే ఫలితాలు విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు, మొత్తం సమాజం అర్థవంతంగా, ప్రతిభావంతంగా వినియోగించుకోగలగాలి. పిల్లలు ఎక్కడ వెనుకబడి వున్నారనే దానిని గుర్తించి లోపనిర్ధారణ ద్వారా సమర్థవంతమైన సవరణాత్మక బోధనా వ్యూహాలు రూపొందించుకోవాలి. ఇవి పిల్లల సాధనను మెరుగుపరిచేందుకు తోడ్పడాలి. పరీక్షల సంఖ్యకాకుండా వాటి గుణాత్మకతకు ప్రాధాన్యతనివ్వాలి. నిరంతర సమగ్ర మూల్యాంకనంమంటే ప్రస్తుతం ఉన్న దానికన్నా ఎక్కువ పరీక్షలు పెట్టడం కాదని గుర్తించాలి. సంవత్సరాంతంలో పెట్టే పరీక్షల స్థానంలో సెమిస్టర్ ట్రైమిస్టర్ విధానాలు చోటుచేసుకోవాలి. ఇవి పరీక్షల భయాన్ని, భారాన్ని తొలగించేవిగా వుండాలి. మదింపు ఫలితాలు పిల్లల ప్రతిభా ప్రదర్శన స్థాయిని తెలియజేసేవిగా ఉండాలి తప్ప మార్కులు, ర్యాంకులతో తూచేవిగా ఉండరాదు.

నిరంతర సమగ్ర మూల్యాంకనం సాంప్రదాయ పద్ధతులలోని లోపాలు తొలగించేదిగా ఉండాలి. ఒక క్రమబద్ధమైన పద్ధతిలో పిల్లలు నేర్చుకునేందుకు అభివృద్ధిచెందేందుకు సహకరించాలి. పిల్లల అవసరాలు గుర్తించి భావిపౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమవయస్కులు దీనిలో భాగస్వాములు కావాలి. అందువల్ల ఇది మరింత పారదర్శకంగా సమర్థవంతమైన ఫలితాలను

ఇచ్చేదిగా మారుతుంది. ఈ తరహా మూల్యాంకనం పిల్లలు ఏమి నేర్చుకోవాలి? ఎలా నేర్చుకోవాలి? వారు ఎదుర్కొనే అభ్యసన సమస్యలేమిటి? పిల్లలు ఎలా ఆలోచిస్తున్నారు? ఎలా ప్రతిస్పందిస్తున్నారు? వారి అభిరుచులు ఏమిటి? వారికి నిరాశక్తత కలిగించే అంశాలేమిటి? మొదలైన అంశాలన్నిపట్ల ఒక స్పష్టమైన అవగాహన పొందడానికి ఉపాధ్యాయునికి వీలుకలుగుతుంది.

పాఠశాల స్థాయిలో నిరంతర సమగ్ర మదింపు చేయడానికి కింది రకాల విదివిధానాలను (paradigms) అర్థంచేసుకోవాలి.

- నేర్చుకున్న దానిని మదింపు చేయడం (Assessment of learning)
- నేర్చుకోవడానికి మదింపు చేయడం (Assessment for learning)
- నేర్చుకుంటూ మదింపు చేయడం (Assessment as learning)
- నేర్చుకోవడంలో మదింపు (Assessment in learning)

| **విధివిధానం** | **అభ్యసన నిర్ణేత** | **మదింపు నిర్ణేత** | **ఏమి నేర్చుకున్నారో నిర్ణయించేది** |
|---|---|---|---|
| Assessment of learning | Teacher | Teacher | Teacher |
| Assessment for learning | Teacher | Teacher పిల్లలకు ఫీడ్‌బ్యాక్ అందిస్తాడు | Student / Teacher |
| As sessment as learning | Teacher, Student | Teacher, Student కలిసి | Teacher, Student కలిసి |
| Assessment in learning | Student | Student | Self peer student |

**Learning to Learn and the willingness to unlearn and relearn are important as means of responding new situations in flexible and creative manner. The curriculum needs to emphasis the processes of constructing knowledge.**

***NCF - 2005***

# అధ్యాయం 9

# మదింపు సాధనాలు - వివరణ

నిరంతర సమగ్ర మూల్యాంకనం ద్వారా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు మదింపు చేయాలి. తరగతిగదిలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియలన్నింటిని పరిశీలించి పిల్లల ప్రగతిని మదింపు చేయాలి. ఇందుకోసం ఉపాధ్యాయునికి వివిధ రకాలైన ముదింపు సాధనాలు అవసరమవుతాయి. ప్రధానంగా నిర్మాణాత్మక మదింపులో ఉపాధ్యాయుడు చెక్‌లిస్ట్‌లు, పిల్లల నోట్ పుస్తకాలు, పిల్లల డైరీలు, రేటింగ్ స్కేలు, పోర్టుఫోలియోలు, అనక్డోట్‌లు, వ్యక్తిగత పరిశీలనలు, ఉపాధ్యాయుని డైరీలు మొదలైన సాధనాల ద్వారా మదింపు చేయాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో కూడా మౌఖిక పరీక్షలు, రాతపరీక్షలు, పరిశీలనలు వంటి సాధనాలు అవసరమవుతాయి. వాటిని గురించి వివరంగా తెలుసుకుందాం.

**చెక్‌లిస్ట్:**

మనం ఏదైనా ఒక పనిని చేయడానికి ముందు ఒక ప్రణాళిక వేసుకుంటాం. చేయవలసిన పనులను ఒక పట్టికగా రాసుకుంటాం. ఏవి ముందుచేయాలో, ఏవి తరువాత చేయాలో వర్గీకరించుకుంటాం. అవసరమైన పనులకు ప్రాధాన్యతనిస్తాం. ఇలా ప్రణాళిక చేసుకొని సమర్థవంతంగా పనిని పూర్తిచేసుకుంటాం. చేసిన పనులను మదింపు చేసుకోవడానికి ఉపయోగించుకున్న ఇలాంటి సాధనాన్ని చెక్‌లిస్ట్ అంటారు. ఉదాహరణకు ఒక ఉద్యోగ దరఖాస్తును నింపేటప్పుడు ఏ ఏ సర్టిఫికేట్లు జతచేయాలో అనే వివరాలు సూచించే పట్టిక.

పిల్లల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి చెక్‌లిస్ట్ ఒక సాధనం. చెక్‌లిస్ట్ తయారీ చేసేటప్పుడు కింది అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.

1. విషయం పట్ల పూర్తి అవగాహన
2. ఆశించే లక్ష్యం
3. ప్రశ్నల స్వభావం

చెక్‌లిస్ట్ ద్వారా పిల్లల సామర్థ్యాన్ని అంచనా వేయడంతోపాటు, పిల్లల అభిరుచులను కూడ తెలుసుకోవచ్చు. ఒక అంశం పట్ల విద్యార్థి ప్రవర్తన పాజిటివ్ గా ఉందా? నెగిటివ్‌గా ఉందా అనే విషయం తెలుసుకోడానికి చెక్‌లిస్ట్ బాగా ఉపయోగపడుతుంది. ఇది స్వయం మూల్యాంకనం కూడ విద్యార్థులు చేసుకోవచ్చు. ఈ కింది చెక్‌లిస్ట్‌ను పరిశీలించండి. ఉదాహరణకు మీరు ప్రయోగాన్ని చేసినపుడు లేదా సమాచార నివేదికను రూపొందించినప్పుడు నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా కృత్యాన్ని నిర్వహించారో లేదో తెలుసుకోవడం కోసం కింది చెక్ లిస్ట్‌ను పూర్తిచేయండి.

1. ప్రయోగ ఉద్దేశాన్ని స్పష్టంగా నిర్వచించుకున్నారు ( )

2. ప్రయోగానికి కావలసిన పరికరాలు సిద్ధం చేసుకున్నారు ( )

3. ప్రయోగాన్ని సమర్థంగా నిర్వహించారు. ( )

4. పరిశీనలను నమోదు చేశారు ( )

5. ప్రయోగం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ( )

6. ప్రయోగ ఫలితాల ఆధారంగా నిర్ధారణకు వచ్చారు. ( )

పై చెక్‌లిస్ట్‌లో అంశాలన్నింటికి ఔను అని సమాదానాలు వచ్చినట్లయితే ఆ విషయంపై పిల్లలకు పూర్తిగా అవగాహన ఉన్నట్లు నిర్ధారించుకోవచ్చు. రెండు లేదా మూడింటికి మాత్రమే సరైన సమాదానంగా అవును అని గుర్తిస్తే విషయంపై అవగాహన లేనట్లుగా నిర్ధారించుకోవచ్చు. వీరికి మరొకసారి నేర్చుకోవడానికి వీలుగా అభ్యసన అనుభవాలు కల్పించాలి.

**నోటు పుస్తకాలు:**

పిల్లలు తమ నోటు పుస్తకాలో రాసిన జవాబులు, చేసిన లెక్కలు మొదలైన వాటిని పరిశీలించి విద్యార్థి ప్రగతిని తెలుసుకోవాలి. ఏ విషయంలో ఎంత వెనుకబడి ఉన్నాడనేది తెలుసుకోవడం ద్వారా విద్యార్థికి అనువైన బోధనాభ్యసనను అందించడానికి వీలుకలగుతుంది. పిల్లలందరినీ నోట్‌పుస్తకములు తెచ్చుకోవడానికి ప్రోత్సహించాలి. పిల్లల నోట్ పుస్తకంలో పాఠ్యాంశాలకు సంబంధించిన అంశములు, ప్రశ్నలు, జవాబులు, వివిధ అంశములలో వారికి నచ్చిన అంశములు, ప్రయోగ విధానములు, బొమ్మలు గీయటం, వివిధ సమస్యలు, ప్రాజెక్టు పనులు, పరికల్పనలు మొదలైన అంశములను వ్రాయడానికి ప్రోత్సహించాలి.

నోట్‌పుస్తకములు పిల్లలను Asses చేయడానికి ఒక సాధనంగా ఉపయోగపడతాయి. ఉపాధ్యాయుడు పిల్లల నోట్ పుస్తకాలను ఎప్పటికప్పుడు పరిశీలించి పిల్లల ప్రగతిని Assesment చేయగలడు.

పిల్లలు తమ నోట్ పుస్తకంలో వ్రాసిన అంశాలను తమకు తాము సరిచేసుకోగలగాలి. పాఠ్యాంశం పూర్తిచేసిన తరువాత పాఠ్యాంశమునకు సంబంధించిన ప్రశ్న–జవాబులు, బొమ్మలు గీయటం చేయగలగాలి.

**పరిశీలనలు:**

ఉపాధ్యాయుడు CCE లో పిల్లల ప్రవర్తన, Note Books, dairy మొదలగు విషయములను పరిశీలించడం ద్వారా విద్యార్థులను Assessment చేయగలుగుతారు.

ఉపాధ్యాయుడు తరగతి గదిలో, తరగతిగది బయట పిల్లలను పరిశీలించాలి. తరగతిగదిలో ఉపాధ్యాయుడు చెప్పే పాఠం వింటున్నది, లేనిది, పిల్లలు పరస్పర చర్చాపద్ధతిలో participation, discussion లో పాల్గొంటున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి పరిశీలన అనేది ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.

తరగతిగది బయట పిల్లల క్రమశిక్షణ, ప్రవర్తన, వివిధ అంశాలకు ప్రతిస్పందన, చిత్రాలు గీయటం, పాటలు పాడటం, ఆటలు ఆడటం, ఆహారపుటలవాట్లు, ఆరోగ్యపు అలవాట్లు, వ్యక్తిగత పరిసరముల పరిశుభ్రత, విచక్షణా పరిజ్ఞానం మొదలైన విషయాలలో పిల్లలను పరిశీలించడం ద్వారా మదింపు చేయవచ్చు. మరియు పరిశీలనల ఆధారంగా వివిధ సామర్థ్యాలలో ఎలా ఉన్నాడో అంచనా వేయవచ్చు. వీరికి సలహాలు ఇచ్చి ఇంకా మెరుగుపరుకునేటట్లు తప్పులు సరిదిద్దుకునేటట్లు చేయవచ్చు.దీనికోసం తరగతిగది లోపల, తరగతిగది బయట ఎల్లప్పుడూ ఉపాధ్యాయుడు, విద్యార్థిని పరిశీలిస్తూ ఉండాలి.

## రేటింగ్ స్కేలు:

పిల్లల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి రేటింగ్ స్కేల్ ఉపయోగిస్తారు. రేటింగ్ స్కేల్‌లో five point scale, three point scale అని రెండు రకాలుంటాయి. Five point scale లో Excellent, very good, good, avegare, dull ఉంటాయి. దీని ద్వారా పిల్లల స్థాయిని అంచనావేయడం ద్వారా ఉపాధ్యాయుడు ఏ స్థాయి వారికి ఏమి చేయాలో నిర్ణయించుకోవడానికి అవకాశముంటుంది. Three point scale లో good, avegare, dull అని ఉంటాయి. ఇవి కూడా ఉపాధ్యాయుడు అంచనా వేయడం వలన పిల్లలకు ఏమి చేయాలో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. రేటింగ్ స్కేల్‌లో ప్రశ్నల తయారీలో స్పష్టత ఉండాలి. ఉదా: పిల్లల ఉపన్యాస సామర్థ్యాన్ని పరిశీలించడం.

| క్ర. సం. | అంశం | Excellent | very good | good | avegare | dull |
|---|---|---|---|---|---|---|
| 1. | ప్రారంభం | | | | | |
| 2. | విషయ వివరణ | | | | | |
| 3. | ఉపమానాలు, ఉదాహరణలు | | | | | |
| 4. | హావభావాలు | | | | | |
| 5. | ఉచ్చారణ, స్పష్టత | | | | | |
| 6. | ముగింపు | | | | | |

## పిల్లల డైరీ

పిల్లల దినచర్య వారి స్పందనలు, చూసిన విన్న ఘటనల అనుభూతులు, అనుభవాలు మొదలైన వాటిని పొందుపరచి రాసినదే పిల్లల డైరీ.

పిల్లల డైరీ ద్వారా వారి నిజాయితీ, అభిరుచులు, ఆసక్తులు, భాషను ఉపయోగించు తీరు తెలుసుకోవచ్చు.

## టీచర్ డైరీ

తను చెప్పవలసిన విషయాన్ని ఆ విషయంలోని భావన / అంశంను, వాటికి ఉపయోగపడే / అవసరమగు బోధన సామగ్రి మొదలైన వాటితో తన బోధనాభ్యసన ప్రక్రియను తెలిపే ప్రణాళికయే టీచర్ డైరీ. చివరగా దీనిలో బోధనానంతర విద్యార్థుల ప్రతిస్పందనలను, కొందరి విశేష ప్రతిభను, లేదా అవగాహనా లోపాలను కూడా నమోదు చేయబడును. పిల్లల సామర్థ్యాలను మదింపు చేసి నమోదుచేసుకోడానికి ఉపాధ్యాయునికి రోజువారీ ఉపయోగపడే సాధనం.

## సంఘటన రచన (అనగ్డోటల్ రికార్డ్)

విద్యార్థి తనకెదురైన ఒక సంఘటనను లేదా సన్నివేశాన్ని గురించి రాయడానికి ఉద్దేశించిన రికార్డును సంఘటన రచన లేదా అనగ్డోటల్ రికార్డ్ అంటారు. ప్రస్తుం ఇది అమలులో ఉంది. (LEP వినూత్న కార్యక్రమాలు) ప్రతి మూడు నెలలకు ఒకసారి నమోదు చేయుచున్నాము. Anecdote అనగా ఒక ప్రత్యేక చిన్న సంఘటనను సంక్షిప్తంగా రాయడం.

కొన్ని సందర్భాలలో పిల్లలు పెద్దవారిని ఆశ్చర్యపర్చే తీరులోనో ప్రవర్తిస్తారు. ఒక అంశం పట్ల పిల్లలు ధనాత్మకంగా లేదా ఋణాత్మకంగా ప్రతిస్పందించే తీరును పరిశీలించడాననికి ఇది ఉపయోగపడుతుంది.

- పిల్లల విశేష ప్రతిభను కనబర్చే సంభాషణ లేదా సందర్భం గురించి రాయడం.

## పోర్ట్‌ఫోలియో (Portfolio):

- విద్యార్థులు చేసిన కృత్యాలను సేకరించిన వాటిని ప్రదర్శనలను, పనితీరు వివరాలను సంకలనం చేసి భద్రపరచడమే portfolio. వివిధ స్థాయిలలో వారు రాసిన వాటిని ప్రదర్శించవచ్చు. వీటిని వ్యక్తిగత portfolio అంటారు.
- ప్రత్యేక సంఘటనలను, విశేష ప్రతిభ కనబరిచినప్పుడు ఆ ఆధార పత్రాలను భద్రపరచవచ్చు.
- పిల్లలు రాసిన గేయాలు, కథలు, పాడించిన గేయాలు, గీసిన చిత్రాలు, ఉత్తరాలు మొదలైనవి.

## నివేదిక రూపకల్పన (Documentation):

పిల్లలు తాము సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నివేదికను తయారుచేస్తారు. పిల్లలు నిర్వహించే కార్యక్రమాలను క్రమపద్ధతిలో రాసి ఇవ్వగలిగితే అది నివేదిక అవుతుంది. ప్రాజెక్టు పనులు, సమాచార సేకరణ మొదలగు వాటిని ఒక రిపోర్ట్ రూపంలో రాయడాన్ని డాక్టుమెంటేషన్ లేదా నివేదిక రూపకల్పన అంటారు. ఈ పనులలో వారు నిర్వహించిన తీరు, సేకరించిన సమాచారం రాయాలి.

జాతీయపండుగలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించినపుడు దానిని పేపరుపై క్రమపద్ధతిలో రాయగలుగుతాడు. ఆరోజు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించారో పొందుపరుస్తారు. వివిధ సందర్భాలలో జరిగే కార్యక్రమాలను విషయవారిగా ఉంచుతారు. ప్రతి విషయాన్ని రాతపూర్వకంగా చూపించడానికి ప్రయత్నిస్తారు. సన్నివేశాలను వివరిస్తారు. మంచి మాటలను గుర్తించి రాయగలుగుతారు. ఉత్తమమైన దానిని గుర్తించి రాయగలుగుతారు. క్షేత్రప్రదర్శనల వివరాలను రాయగల్గుతారు. విజ్ఞాన, విహారయాత్రలకు వెళ్ళినప్పుడు చూసిన ప్రదేశాలు, జరిగిన సంఘటనలు మొదలగునవి రాసి ఇవ్వగల్గుతారు. ఈ నివేదికలో సమాచారం, అభిప్రాయాలు, ప్రత్యేకాంశాలతోబాటు ఫోటోలను జతచేయాలి. ప్రత్యేకాంశాలను బాక్సుల రూపంలో పొందుపర్చాలి.

**స్వీయ మూల్యాంకనం (Self Assessment of child):**

తాను నేర్చుకున్నది ఏ మేరకు అర్థమైందో తెలుసుకుంటాడు. నేర్చుకున్నది నిజజీవితంలో ఉపయోగించగలుగుతాడు. తనకు తాను ప్రశ్నించుకుంటాడు. అంతరాలను గుర్తిస్తాడు. గుర్తించిన అంతరాలను సరిచేసుకుంటాడు. విషయావగాహనలో ఏర్పడుతున్న అవసరాలను మళ్ళీ, మళ్ళీ జరగకుండా చూసుకుంటాడు.

పాఠ్యాంశాలలోని సామర్థ్యాల సాధనకు ప్రయత్నిస్తాడు. తోటి పిల్లలకు సహాయపడతాడు. ప్రతిరోజు update అవుతాడు. తనకు తాను ఏ విషయాలలో వెనుకబడ్డాడో గుర్తిస్తాడు. అందుకు అనుగుణంగా మార్పులు చేసుకుంటారు. తద్వారా తరగతిగదిలో, అభ్యసనలో ముందుండడానికి ప్రయత్నిస్తాడు. ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారు.

**రాత పరీక్ష (Paper Pencil Test):**

పేపర్ పెన్సిల్ టెస్ట్ అనగా రాత పరీక్ష. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి ప్రధానంగా రెండు రకాలుగా పరీక్షలు నిర్వహిస్తుంటారు.

1. రాత పరీక్ష
2. మౌఖిక పరీక్ష

రాత పరీక్ష విద్యార్థుల్లోని రచనా కౌశలాన్ని తెలియజేస్తుంది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మదింపు చేసే ప్రక్రియల్లో రాత పరీక్ష అత్యంత ప్రధానమైంది.

విద్యార్థుల ఆలోచనలు, భావాలను ఏ మేరకు వ్యక్తం చేశారో తెలియజేయడానికి అవకాశం కల్పించే ఒక సాధనం రాత పరీక్ష. విద్యార్థి తన ఆలోచనలు ఎలా వ్యక్తంచేశాడు? ఎలా అమర్చుకుంటున్నాడు. ఆ పరీక్షల ద్వారా అంచనావేసి నిర్ణయించవచ్చు.

అంతేకాక విద్యార్థుల చేతిరాత నైపుణ్యాన్ని, రాతలోని మెళుకువలను, పదజాలం మొదలగు అంశాలలో విద్యార్థి సామర్థ్యాన్ని ఈ రాతపరీక్షలు నిర్ధారిస్తాయి.

రాతపరీక్షలు నిర్థిష్ట కాలాన్నిబట్టి నిర్వహించడం జరుగుతుంది. ప్రధానంగా యూనిట్ టెస్టులు, టర్మినల్ పరీక్షలుగా మనం నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం పరీక్షా విధానం అంతా ఈ పేపర్ పెన్సిల్ పరీక్షలపైనే ఆధారపడివుంది.

## మౌఖిక పరీక్ష (Oral Test)

ఒక వ్యక్తియొక్క స్థాయిని, ప్రజ్ఞను, ఆలోచనా రీతిని గుర్తించడానకి నిర్వహించే మౌఖికరూపంలోని మూల్యాంకనమే మౌఖిక పరీక్ష.

పాఠశాలలో యూనిట్, టర్మినల్ మొదలైన రాత పరీక్షలను నిర్వహిస్తున్నాం. అలాగే ప్రతిరోజూ తరగతిగదిలో పాఠం చెబుతు్న సందర్భంలో విద్యార్థికి ఎంతవరకు అర్థమయిందో తెలుసుకోవడానికి ఉపాధ్యాయుడు రకరకాల ప్రశ్నలు వేస్తూ తెలుసుకుంటూ ఉంటాడు. దీనిని కూడా మౌఖిక పరీక్షగా గ్రహించవచ్చు. వినడం / మాట్లాడడం అనే సామర్థ్యాన్ని పరీక్షించడానికి వివిధ సందర్భాలలో రకరకాల కృత్యాలు నిర్వహిస్తుంటాం.

అలాగే 'గణితంలో' మనోగణితానికి (నోటిలెక్కలు) చెందిన అంశాన్ని ఉపాధ్యాయుడు రకరకాలుగా ప్రశ్నించి తెలుసుకొంటూ ఉంటారు. ఇలా రాతపూర్వకంగా కాకుండా 'అడిగే' రూపంలో ప్రశ్నించే విధానాన్ని మౌఖిక పరీక్షగా చెప్పుకోవచ్చు. ఇది ఒక నిర్దుష్టమైన సమయానికి చెందినది కాక నిరంతరంగా, సమగ్రంగానూ కొనసాగే పరీక్షగా గుర్తించాలి.

## ప్రాజెక్టు పనులు (Projects)

"ఇచ్చిన ఒక అంశం మీద విద్యార్థి / విద్యార్థులు కూలంకుషంగా చర్చించి ఆ సమస్యను వివిధ కోణాలలో విశ్లేషించి, పరిశీలించి ఒక నివేదికను సమర్పించడం".

ఇది కొంతమంది విద్యార్థులకు జట్టు కృత్యంగా కూడా నిర్వహించవచ్చును. ఈ విధానం వలన విద్యార్థిలో స్వయం అభ్యసనం, తాను తెలుసుకున్న అంశాల మీద నిజనిర్ధారణ, కొత్త విషయాలను సేకరించడం, నమూనాలను తయారుచేయడం, సమస్యను విశ్లేషించడం, ఇతరులతో మాట్లాడడం మొదలైన గుణాలు అలవడతాయి.

ఉదా: 5వ తరగతి విద్యార్థులకు మార్కెట్‌లో లభించే వివిధ రకాల కూరగాయల ధరలు గురంచి ఒక నివేదిక తయారుచేయుట.

కూరగాయల ధరలు రోజురోజుకి మారుతున్నాయా? లేదా అనే అంశంమీద పరిశీలన చేయమనుట. ఈ విషయంలో సమాచారం సేకరించడం కోసం విద్యార్థులు కింది పనులను చేయడం ద్వారా ప్రాజెక్టును పూర్తిచేస్తారు.

1. కూరగాయల ధరలు సేకరించుట
2. ఒక వారం రోజులపాటు వీటిని సేకరించడం
3. ప్రతిరోజు మార్కెట్‌ను సందర్శిస్తారు.

4. వివిధ రకాల కూరగాయల ధరలను తెలుసుకొనుట, పట్టికలో నమోదుచేసుకొనుట చేస్తారు.

5. ఈ ధరలు తదుపరి రోజు ధరలకు తేడాలను గుర్తించి పోల్చుకుంటాడు.

6. ఏ ధరలు నిలకడగా వున్నాయి? ఏ ధరలు నిలకడగా లేవు అనే విషయాలు చర్చించుకుంటారు.

7. నివేదికను సమర్పించుదురు.

8. గణితంలో నేర్చుకొన్న అంశాలు, సామాన్యశాస్త్రంలో నేర్చుకున్న అంశాలు భాషలో నేర్చుకొన్న అంశాలు అన్నీ విద్యార్థి ఉపయోగించుకోగలుగుతాడు.

**అసైన్‌మెంట్ (Assignment)**

తగరతిలో పాఠ్యాంశం బోధించిన తరువాత ఆ బోధనాంశం మీద విద్యార్థి ఏ మేరకు అవగాహన చేసుకున్నాడు? అని తెలుసుకొనుటకు, విద్యార్థి ధారణ సామర్థ్యాన్ని పెంపొందించుటకు ఎసైన్‌మెంట్ ఉపయోగపడుతుంది. ఉదాహరణకు తెలుగులో 'లేఖ' అనే అంశం మీద పాఠ్యాంశమును బోధించిన పిదప – విద్యార్థులకు ఈ విధంగా ఎసైన్‌మెంట్‌ను ఇవ్వవచ్చు.

ఉదా: 1 1) మీ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను వివరిస్తూ నీ మిత్రునికి ఒక లేఖ వ్రాయుటు.

2) మీ ప్రాంతంలో వీధి దీపాలు వెలగడంలేదని పంచాయితీ కార్యనిర్వహణాధికారి గారికి ఫిర్యాదు చేస్తూ లేఖ వ్రాయుము.

ఉదా: 2 నీటి అవసరాలు అనే పాఠం బోధించిన తరువాత

1) మీ ప్రాంతంలో లభించే వివిధ నీటివనరులు జాబితాను వ్రాయుము.

2) నీరు ఎలా కలుషితం కాకుండా చూడగలవు?

పై విషయాల మీద Assignment ఇవ్వవచ్చు.

ఈ విధానం వలన విద్యార్థి కేవలం పాఠ్యాంశంలో తెలిసిన / సంబంధించిన అంశాలను కాక దానిని నిజజీవిత సమస్యలను అన్వయించుకుంటారు. అందువల్ల ఇవ్వబడిన సమాచారం మీద ఒక అగాహన కలుగుతుంది.

## *అధ్యాయం - 10*

# విషయవారీ - స్థాయిలవారీగా - సామర్థ్యాలను అంచనా వేయడానికి మదింపు సాధనాలు

| వ. స. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 1 | వినడం ఆలోచించి మాట్లాడడం | • తరగతిలో ప్రశ్నించడం,<br>• మాట్లాడింపజేయడం<br>• కథలు / గేయాలు / సన్నివేశాలు వినిపించడం - దానిపై ఆలోచింప జేసే ప్రశ్నలు అడగడం. | • పరిశీలన<br>• ఎనెక్టోట్స్<br>• మౌఖిక పరీక్ష | • టీచర్ డైరీ<br>• ఎనెక్టోడ్స్ |
| 2 | ధారాళంగా చదవడం అర్థంచేసుకొని చెప్పడం | • ఆలోచన రేకెత్తించే ప్రశ్నలు వేయడం<br>• విషయం గురించి మాట్లాడింప జేయడం<br>• వ్యక్తిగతంగా చదివించడం.<br>• తెలియని వాటిని గుర్తింపజేయడం<br>• జట్లలో చర్చింపజేస్తూ చదవడం<br>• చదివిన దానిపై వ్యక్తిగతంగా స్పందించడం. అభిప్రాయలు చెప్పడం | • పరిశీలన<br>• పాఠ్యపుస్తకాలు<br>• నోటుపుస్తకాలు<br>• చర్చలు<br>• ఎనెక్టోడ్స్<br>• మౌఖిక పరీక్ష<br>• వ్యక్తిగతంగా పుస్తకాలు పత్రికలు చదవడం | • టీచర్ డైరీ<br>• పాఠాల్లో గీతలు గీసి ఉండడం<br>• నోటు పుస్తకాల్లో సరిచేసి ఉండడం<br>• ఎనెక్టోడ్స్ |
| 3 | రాయడం/ స్వీయరచన | • పాఠ్యాంశంలోని / పాఠ్యేతర విషయం గురించి మాట్లాడింపజేయడం.<br>• వరుసక్రమాన్ని గుర్తింపజేయడం<br>• భావనలతో కూడిన చిత్రాన్ని తయారు చేయించడం.<br>• భావనాచిత్రం ఆధారంగా స్వీయరచన రాయించడం<br>• ఎడిటింగ్ చేయించడం, ప్రదర్శింప జేయడం. | • పరిశీలన<br>• నోటుపుస్తకాలు<br>• పోర్టుఫోలియోలు<br>• ఎనెక్టోడ్‌లు<br>• పేపర్ పెన్సిల్ పరీక్షలు రి<br>• పిల్లల డైరీ | • టీచర్ డైరీ<br>• నోటుపుస్తకాలు సరిచేసి ఉండడం<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• ఎనెక్టోడ్స్<br>• దిద్ది ఉన్న పేపర్లు దిద్ది<br>• పిల్లల డైరీ, అసైన్‌మెంట్లు |

| వ. స. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 4 | సృజనాత్మక వ్యక్తీకరణ | • ఆలోచన రేకెత్తించే ప్రశ్నలు వేయడం<br>• మాట్లాడింపజేయడం<br>• కథ / గేయం / మొదలైన వాటిని పొడిగించడం, కొత్త ముగింపులను ఇవ్వడం, వివిధ భాషావ్యవహార రూపాలలోకి మార్చి రాయించడం<br>• ప్రదర్శింపజేయడం. | • పరిశీలన<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• ఎనెక్డోట్‌లు<br>• గోడపత్రిక<br>• పోస్ట్‌బాక్స్<br>• నోటుపుస్తకాలు<br>• పేపరు పెన్సిల్ పరీక్ష<br>• పిల్లల పరిశీలన | • టీచర్ డైరీ<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• ఎనెక్డోట్‌లు<br>• గోడపత్రికలో ప్రదర్శనలు<br>• పోస్ట్‌బాక్స్<br>• నోటుపుస్తకాలు సరిచేయబడి ఉండుట<br>• దిద్దివున్న సమాధాన పత్రాలు |
| 5 | పదజాలాభివృద్ధి | • పాఠ్యపుస్తకాలు చదివించి నూతన పదజాలం గుర్తింపజేయడం<br>• వచనాలు, సమనార్థాలు, వ్యతిరేక పదాలు, అర్థాలను సందర్భోచితంగా గుర్తింపజేయడం.<br>• వాటి ఆధారంగా నూతన వాక్యాలను రూపొందింపజేయడం. | • పిల్లల నోటుపుస్తకాలు<br>• పేపర్ పెన్సిల్ పరీక్ష<br>• మౌఖిక పరీక్ష<br>• పిల్లల డైరీ | • దిద్దిన నోటు పుస్తకాలు<br>• దిద్దివున్న సమాధాన పత్రాలు<br>• టీచర్ డైరీ<br>• పిల్లల డైరీ |
| 6. | భాషాంశాలు | • పాఠ్యపుస్తకాన్ని చదివించి వివిధ భాషాంశాలను గుర్తింపజేయడం.<br>• విరామ చిహ్నాలు, వ్యాకరణాంశాలు వచనాలు, కాలాలు, వాక్య నిర్మాణాలను గుర్తింపజేయడం. మరియు సరిచేయడం.<br>• నూతన వాక్యాలు, వ్యాసాలను రాయించడం. | • నోటుపుస్తకాలు<br>• ఎస్సైన్‌మెంట్లు<br>• పేపర్ పెన్సిల్ పరీక్ష<br>• మౌఖిక పరీక్షలు | • దిద్దిన నోటు పుస్తకాలు<br>• సరిచేసి ఉన్న ఎస్సైన్‌మెంట్లు<br>• దిద్దివున్న సమాధాన పత్రాలు<br>• టీచర్స్ డైరీ |
| 7 | ప్రశంసా పూర్వక సున్నితత్వం | • పాఠ్యాంశానికి అనుబంధంగా స్థానిక అంశాలను భాషద్వారా వ్యక్తం చేయించడం.<br>• తాను చదివిన కథ / గేయం గురించి ప్రశంసిస్తూ వ్యాఖ్యానింపజేయడం.<br>• నచ్చిన, నచ్చని అంశాలపై చర్చింపజేయడం<br>• ఇతర భాషాపదాలను తెలుసుకొనేలా ప్రోత్సహించడం, ప్రశంసించేలా చూడడం. | • ప్రాజెక్టుపనులు<br>• పిల్లల నోటుపుస్తకాలు<br>• పేపర్ పెన్సిల్ పరీక్ష<br>• ఎనెక్డోట్స్<br>• గోడపత్రిక<br>• ఇంటర్వ్యూ | • సమర్పించిన నివేదికలు<br>• దిద్దిన నోటుపుస్తకాలు<br>• దిద్దివున్న సమాధానపత్రాలు<br>• ఎనెక్డోట్స్<br>• పాఠశాల మ్యాగజైన్<br>• నివేదికలు |

# Tools for Assessment (EVS)

| వ. స. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 1 | Conceptual under Standing<br>విషయావగాహన | • విద్యార్థులను పూర్వజ్ఞాన పరిశీలన ప్రశ్నలు అడగడం ద్వారా ఆలోచనలు రేకెత్తించడం.<br>• పిల్లల అనుభవాల ఆధారంగా భావనల చిత్రం రూపొందించడం<br>• పిల్లల సమాదానాలను ప్రస్తుత పాఠ్యాంశానికి అనుసంధానం చేయడం<br>• ఉపాధ్యాయుడు పిల్లలకు పాఠ్యాంశ సారాన్ని వివరించడం.<br>• పిల్లలచే వ్యక్తిగతంగా పాఠ్యాంశాన్ని చదివింపజేయడం.<br>• ఉపాధ్యాయుడు పాఠ్యాంశ అవగాహనకు జట్టుకృత్యాలు నిర్వహించడం.<br>• పాఠ్యాంశంలోని ప్రయోగాన్ని ఉపాధ్యాయుడు నిర్వహించడం. | • పరిశీలన<br>• నోటుబుక్కులు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• విద్యార్థుల డైరి<br>• మౌఖిక ప్రశ్నలు<br>• ప్రదర్శన | • నోటుపుస్తకాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• విద్యార్థుల డైరి<br>• ఎనెక్టోడ్స్<br>• ప్రాజెక్టు నివేదికలు |
| | | • పాఠ్యాంశంలోని ప్రయోగాన్ని ఉపాధ్యాయుడు నిర్వహించడం.<br>• ప్రదర్శించిన ప్రయోగాన్ని పిల్లలచే గ్రూపులలో చేయించాలి. | • నోట్ బుక్స్<br>• పోర్ట్‌ఫోలియోలు | • నోట్ బుక్స్ |
| | | • పూర్తిచేసిన పాఠ్యాంశ పరిశీలన కొరకు ప్రశ్నలు వేసి భావనలు రాబట్టాలి.<br>• పిల్లలచే పాఠ్యాంతర అభ్యాసాలను చేయించాలి.<br>• మూల్యాంకనం చేయాలి.<br>• పోలికలు భేదాలు చెప్పించడం.<br>• కారణాలు చెప్పించడం<br>• ఉదాహరణలు చెప్పడం | • మౌఖిక ప్రశ్నలు | |

| వ. స. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 2 | ప్రశ్నలు అడగడం పరికల్పనలు చేయడం | • పాఠ్యాంశాన్ని చదివి విశ్లేషించడం.<br>• ప్రశ్నలు వేయడం<br>• ఊహించడం<br>• ప్రయోగాలు, కృత్యాలు<br>• క్షేత్ర పరిశీలినలు<br>• ప్రాజెక్టులు నిర్వహించడం | • గ్రూపుచర్చ<br>• పేపర్ పెన్సిల్ టెస్టు<br>• చెక్‌లిస్టు<br>• ఎపరిశీలన నివేదికలు<br>• పరిశీలన పత్రాలు | • సమాధాన పత్రాలు<br>• చెక్‌లిస్ట్<br>• పరిశీలన నివేదికలు<br>• పిల్లల డైరీ |
| 3 | ప్రయోగాలు మరియు క్షేత్ర పరిశీలనలు | • పాఠ్యపుస్తకంలో ఇచ్చిన సమాచార ఆధారంగా ప్రయోగా నిర్వహణ - వ్యక్తిగతంగా జట్టుగా<br>• ప్రత్యామ్నాయ పద్ధతిలో ప్రయోగ నిర్వహణ<br>• ప్రత్యామ్నాయ పరికరాలతో ప్రయోగాల నిర్వహణ - వ్యక్తిగతం - జట్టు మొత్తం తరగతిది. | • నోట్‌బుక్<br>• పరిశీలన నివేదికలు<br>• టీచర్ డైరీ, పిల్లల డైరీ<br>• నోటుబుక్ | • నోట్‌బుక్<br>• డైరీలు<br>• నోట్‌బుక్స్ |
| 4 | సమాచార సేకరణ నైపుణ్యాలు మరియు ప్రాజెక్టులు | • జట్టు కృత్యాలు<br>• పరిశీలనలు మరియు రికార్డింగ్<br>• ప్రాజెక్టు పని | • నోటుబుక్స్<br>• చెక్‌లిస్ట్‌లు<br>• పిల్లల డైరి<br>• నివేదికలు | • నోట్‌బుక్స్<br>• పిల్లల డైరీ<br>• కృత్యపత్రాలు<br>• నివేదికలు |
| 5 | బొమ్మల ద్వారా సమాచారం ఇవ్వడం మరియు నమూనాలు తయారు చేయడం | • ప్రయోగాన్ని నిర్వహించడానికి అవసరమయ్యే పరికరాలను బొమ్మలు గీయడం. వ్యక్తిగతంగా.<br>• పిల్లలు పూర్తిప్రయోగాన్ని బొమ్మలుగా గీయడం వ్యక్తిగతంగా భాగాలు గుర్తించడం.<br>• ఇచ్చిన సమాచారం మేరకు పిల్లలు జట్లలో బొమ్మలు గీయడం.<br>• జట్లలో పిల్లలచె మట్టితో, పేపరుతో నమూనాలు తయారుచేయించాలి. | • పిల్లల నోట్‌బుక్స్<br>• పిల్లల డైరి<br>• నోట్‌బుక్స్<br>• పోర్టుఫోలియో<br>• పిల్లల పేపర్లు<br>• ప్రదర్శనలు<br>• నమూనాలు<br>• అనక్టోట్స్<br>• పరిశీలన | • నోట్‌బుక్స్<br>• పోర్టుఫోలియో<br>• పేపర్లు<br>• పిల్లలు తయారు చేసిన నమూనాలు<br>• అనక్టోట్స్<br>• గోడపత్రిక |

| వ. స. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 6 | అభినందించడం సౌందర్యాధన మరియు విలువలు | • మాట్లాడింపజేయడం వ్యక్తిగతం.<br>• కథలు, గేయాలు రాయించడం – వ్యక్తిగతం<br>• పరిసరాలను జట్లుగా పరిశీలింపజేసి వివరింపజేయడం.<br>• నూతన సంబంధాలను గుర్తింపజేయడం<br>• ఉత్సవాలు – పిల్లలందరు పాల్గొనేలా చేయడం.<br>• నిత్యజీవితంలో వినియోగించడం. | • ఉపన్యాసం<br>• గోడపత్రిక<br>• అనక్‌డోట్స్<br>• పోస్ట్‌బాక్స్ | • టీచర్ డైరి<br>• పోర్ట్‌ఫోలియో<br>• అనక్డోడ్స్<br>• పిల్లల ఉత్తరాలు<br>• ప్రాజెక్టు నివేదికలు |
| 7. | నిజజీవితంలో వినియో గించడం మరియు జీవవైవిధ్యంపై స్పృహకలగి ఉండడం | • పర్యావరణ పరిరక్షణ, జీవకారుణ్యం పట్ల కృషిచేయడం.<br>• పాఠ్యాంశాల విషయాలు నిత్యజీవితంలోకి అనువదించడం– తరగతిగది మొత్తం<br>• పరిశీలనల ఆధారంగా నివేదికలు రాయగల్గడం. | • పరిశీలనలు<br>• నోట్‌బుక్స్<br>• గోడ పత్రిక | • నోట్‌బుక్స్<br>• పాఠశాల పారిశుద్య కార్యక్రమాలు,<br>• గోడ పత్రిక |

# Tools for Assessment (Mathematics)

| విద్యాప్రమాణాలు | బోధనాభ్యసన విధానం | మూల్యాంకన విధానం | మూల్యాంకన సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| **సమస్యా సాధన**<br>♦ గణిత భావనల అవగాహన | – రాత సమస్యలను, సందర్భములతో కూడిన సమస్యలను చదివి అవగాహన చేసుకోవడం.<br>– సరైన ప్రక్రియను/ భావనలను ఉపయోగించి సాధించడం.<br>– ఇచ్చినటువంటి సమస్యలను పద్ధతి ప్రకారం చేయగలగడం.<br>– వివిధ పద్ధతులలో సమస్యను సాధించడం.<br>– ప్రాజెక్టు పనులలో సమస్యా సాధన వ్యూహాల అమలు.<br>– సూత్రాలను, క్రమాలను గుర్తించగలగడం. | మౌఖిక పరీక్ష | – ప్రశ్నించడం<br>– చర్చించడం<br>– పరిశీలించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు<br>– అనెక్‌డోట్స్<br>– పిల్లల డైరీ |
| | | రాత పరీక్ష | – పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – సమాధాన పత్రాలు |
| | | మౌఖిక పరీక్ష | – మనోగణితానికి సంబంధించిన సమస్యలు అడగడం.<br>– పరిశీలించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు |

| విద్యాప్రమాణాలు | బోధనాభ్యసన విధానం | మూల్యాంకన విధానం | మూల్యాంకన సాధనాలు | ఆధారాలు |
| --- | --- | --- | --- | --- |
| **కార్యకారణ విచారణ**<br>♦ తార్కిక ఆలోచన | – ఇచ్చిన సమస్యకు సరియైన ఫలితాన్ని అంచనా వేసి చెప్పగలగడం.<br>– ఇచ్చిన సమస్యా సాధనలోని సోపానాలను సరిగా వివరించాలి. | మౌఖిక పరీక్ష | – ప్రశ్నించడం<br>– చర్చించడం<br>– పరిశీలించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు<br>– అనెక్‌డోట్స్ |
| | – క్రమాల (Patterns) ఆధారంగా సాధారణీకరించడం. | రాత పరీక్ష | – పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – సమాధాన పత్రాలు |
| | – ఇచ్చినటువంటి సమస్యలలో తప్పులను గుర్తించి, కారణాలు చెప్పి సరిచేయడం.<br>– ఒక సమస్యా సాధనకు కావలసిన పూర్తి సమాచారం వుందో లేదో గుర్తించి చెప్పగలగడం. | మౌఖిక పరీక్ష | –మనోగణితానికి సంబంధించిన సమస్యలు అడగడం.<br>– పరిశీలించడం<br>– చర్చించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు<br>– పిల్లల డైరీ<br>– అనెక్‌డోట్స్ |

| విద్యాప్రమాణాలు | బోధనాభ్యసన విధానం | మూల్యాంకన విధానం | మూల్యాంకన సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| **వ్యక్తీకరణ** | –గణిత పదజాలం, గుర్తులు, సంజ్ఞలు ఉపయోగించడం.<br>–రాత లెక్కలను గణిత వాక్యంలో రాయడం.<br>–ఇచ్చిన గణిత వాక్యాలకు రాత లెక్కలను రాయడం.<br>–సందర్భానికి అనుగుణంగా నూతన సమస్యలను తయారు చేయడం. | మౌఖిక పరీక్ష<br><br>రాత పరీక్ష | –ప్రశ్నించడం<br>–చర్చించడం<br>–పరిశీలించడం<br>–పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>–నల్లబల్లపై లెక్కలు చేయించడం. | –టీచర్ డైరీ<br>–పిల్లల నోట్‌బుక్‌లు<br>–పోర్ట్‌ఫోలియోలు<br>–అనెక్‌డోట్స్<br>–సమాధాన పత్రాలు |
| **సంధానం** | –తెలిసిన భావనలను నూతన భావనలకు అనుసంధానం చేయడం.<br>–పూర్వ భావనలను నేర్చుకోబోయే భావనలతో అనుసంధాన చేస్తూ గణిత భావనలను అవగాహన చేసుకోవడం.<br>–పొందిన జ్ఞానాన్ని పై తరగతులకు గల భావనలు, ఆ తరవాత యూనిట్లలో వచ్చే భావనలకు అనుసంధానం చేయడం. | మౌఖిక పరీక్ష | –ప్రశ్నించడం<br>–సమస్యలు అడగడం.<br>–పరిశీలించడం<br>–చర్చించడం<br>–ప్రాజెక్టు పని | –టీచర్ డైరీ<br>–పిల్లల నోట్‌బుక్‌లు<br>–పోర్ట్‌ఫోలియోలు<br>–పిల్లల డైరీ<br>–అనెక్‌డోట్స్<br>–విద్యార్థి ప్రాజెక్టు పని నివేదికలు |

| విద్యాప్రమాణాలు | బోధనాభ్యసన విధానం | మూల్యాంకన విధానం | మూల్యాంకన సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| **ప్రాతినిధ్యపరచడం** | – ముడి (అవర్గీకృత) దత్తాంశాన్ని పట్టికలో పొందుపరచడం.<br>– ప్రాతినిధ్యం చేస్తున్న పట /రేఖా చిత్రాలను చూసి సమస్యను విశ్లేషించడం.<br>– ఇచ్చిన సమస్యను పట చిత్రాలు / రేఖా చిత్రాలలో చూపించడం. | మౌఖిక పరీక్ష | – ప్రశ్నించడం<br>– చర్చించడం<br>– పరిశీలించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు<br>– అనెక్‌డోట్స్<br>– సమాచార నివేదిక |
| | | రాత పరీక్ష | – పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – సమాధాన పత్రాలు |

ఈ గణిత బోధనా లక్ష్యాలను ఆధారం చేసుకొని గణిత ఆధారపత్రం పిల్లల్లో ప్రధానంగా ఐదు (5) సామర్థ్యాలు (విద్యా ప్రమాణాలు) పిల్లలందరూ సాధించాలని సూచించింది. కావున గణిత బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ ద్వారా 1) సమస్యా సాధన (Problem Solving) 2) కార్యాకరణ విచారణ (Reasoning proof) 3) భావ వ్యక్తీకరణ (Communications) 4) అనుసంధానం (Connection) 5) ప్రాతినిధ్యం (Representation) ల సాధన ఏ మేరకు జరిగిందో పైన తెలిపిన విధంగా మూల్యాంకనం చేయాలి.

# Tools for Assessment (Science)

Class VI to X

| వ. స. | సామర్థ్యాలు | బోధనాంశ విధానం | సాధనాలు | నమోదు |
|---|---|---|---|---|
| 1 | విషయావగాహన | • కీలక ప్రశ్నలు అడగడం<br>• మాట్లాడించడం (brain storming) ద్వారా కాన్సెప్ట్ మ్యాపింగ్ చేయడం.<br>• ప్రయోగాలు, కృత్యాలు నిర్వహించడం<br>• ఫలితాలపై చర్చించడం<br>• పాఠ్యపుస్తకాన్ని చదివి జట్లలో విశ్లేషించడం.<br>• పాఠ్యానంతర కాన్సెప్ట్ మ్యాప్ రూపొందించడం.<br>• ఉదాహరణలివ్వడం<br>• పోలికలు, భేదాలు చెప్పడం<br>• కార్యాకారణ సంబాంధాన్ని చెప్పడం<br>• విషయాన్ని అర్థంచేసుకొని సొంత మాటల్లో చెప్పడం | • మౌఖిక ప్రశ్నలు<br>• పరిశీలన<br>• ప్రశ్నించడం, చర్చించడం<br>• నోటుపుస్తకాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• చక్‌లిస్ట్‌లు<br>• ప్రయోగపత్రాలు<br>• మౌఖిక ప్రశ్నలు<br>• జట్టు రిపోర్ట్<br>• పేపర్ పెన్సిల్ టెస్ట్<br>• నోట్‌బుక్ | • ఉపాధ్యాయ డైరీ<br>• నోటుపుస్తకాలు<br>• పోర్టుఫోలియో<br>• చక్‌లిస్ట్‌లు<br>• ప్రయోగ నివేదికలు<br>• సమాధాన పత్రాలు<br>• నోటుపుస్తకాలు |
| 2 | ప్రశ్నలు అడగడం పరికల్పనలు చేయడం | • ప్రయోగాలు, కృత్యాలు చేయడం.<br>• ప్రాజెక్టులు నిర్వహించాలి.<br>• పాఠ్యాంశాన్ని చదివి విశ్లేషించడం<br>• క్షేత్రపరిశీలనలు<br>• రిఫరెన్స్ పుస్తకాలు<br>• ఉన్నతశ్రేణి పరిశీలనాంశాలు<br>• ఆలోచనలు చేయడం. | • చెక్‌లిస్ట్<br>• పరిశీలన నివేదికలు<br>• పేపర్ పెన్సిల్ టెస్ట్<br>• పరిశీలన నివేదికలు | • చెక్‌లిస్ట్<br>• టీచర్స్ డైరీ<br>• సమాధాన పత్రాలు<br>• నోటుపుస్తకాలు, నివేదికలు<br>• సమాధాన పత్రాలు |
| 3 | ప్రయోగాలు మరియు క్షేత్రపరిశీలనలు | • వ్యక్తిగ, జట్టు మొత్తం తరగతి కృత్యాల ద్వారా<br>• ప్రత్యామ్నాయ ప్రయోగాలు / పరికరాలు | • నోటుపుస్తకాలు<br>• పోర్టుఫోలియోలు<br>• పరిశీలన నివేదికలు<br>• పేపర్ పెన్సిల్ టెస్ట్<br>• అనక్డోట్స్ | • నోటుపుస్తకాలు<br>• పోర్టుఫోలియోలు<br>• టీచర్స్ డైరీ<br>• సమాధాన పత్రాలు<br>• అనక్డోట్స్ |

| వ. స. | సామర్థ్యాలు | బోధనాంశ విధానం | సాధనాలు | నమోదు |
|---|---|---|---|---|
| 4 | సమాచార సేకరణ నైపుణ్యాలు మరియు ప్రాజెక్టు పనులు | • జట్టు కృత్యాలు | • నోటుపుస్తకాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• పరిశీలన నివేదికలు<br>• మౌఖిక పరీక్ష (ఇంటర్వ్యూ) గ్రాఫ్‌లు | • కృత్యప్రతాలు<br>• ప్రాజెక్ట్ రిపోర్ట్<br>• సమాచార విశ్లేషణ పత్రాలు<br>• గ్రాఫ్ |
| 5 | బొమ్మలద్వారా సమాచారం ఇవ్వడం మరియు నమూనాలు తయారుచేయడం | • ప్రయోగాన్ని నిర్వహించి పరికరాల అమర్చును బొమ్మ గీయించడం/ నమోదుచేయడం.<br>• సమాచారాన్ని బొమ్మగా గీయించడం / సమానం చేయడం.<br>• పరిశీలించి (మైక్రోస్కోపు) బొమ్మలు గీయడం / నమూనా చేయడం.<br>• పరికల్పనల ఆధారంగా బొమ్మలు గీయడం.<br>• వర్కింగ్ మోడల్స్ తయారుచేయడం | • పేపర్ పెన్సిల్ పరీక్ష<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• నోటుపుస్తకాలు<br>• ప్రయోగదీపికలు<br>• చక్‌లిస్ట్<br>• ప్రదర్శనలు | • సమాధానాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• నోటుపుస్తకాలు<br>• ప్రయోగదీపికలు<br>• చక్‌లిస్ట్<br>• టీచర్‌డైరీ, సెమినార్స్ సేకరణలు<br>• స్రాప్ పుస్తకాలు<br>• హెర్బేరియం |
| 6 | అభినందించడం – సౌందర్యారాధన మరియు విలువలు | • క్షేత్రపర్యటనలు చేయడం<br>• మాట్లాడింపచేయడం<br>• కథలు, గేయాలుగా రాయించడం<br>• ప్రకృతిని పరిసరాలను పరిశీలింప చేయడం.<br>• నూతన సంబంధాలను గుర్తింపజేయడం.<br>• కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించడం. | • చక్‌లిస్ట్<br>• సెమినార్<br>• పోర్ట్‌ఫోలియో<br>• గోడపత్రిక<br>• అనక్టోడ్స్<br>• కేస్ స్టడీ<br>• పోస్ట్‌బాక్స్ | • చక్‌లిస్ట్<br>• సెమినార్<br>• పోర్ట్‌ఫోలియో<br>• సేకరణలు<br>• తరగతిగది ప్రదర్శనలు<br>• అలంకరణలు<br>• పిల్ల ఉత్తరాలు<br>• వ్యాసాలు |

| వ. స. | సామర్థ్యాలు | బోధనాంశ విధానం | సాధనాలు | నమోదు |
|---|---|---|---|---|
| 7 | నిజ జీవితంలో వినియోగించడం మరియు జీవ వైవిద్యంపట్ల స్పృహ కలిగివుండడం | • పాఠ్యాంశాల విషయాలకు నిజ జీవితానికి సంబంధం గుర్తింప జేయడం.<br>• జట్టు, మొత్తం తరగతి చర్చలు చేయడం.<br>• సెమినార్‌లో మాట్లాడింపజేయడం.<br>• ప్రాజెక్టులు నిర్వహించడం<br>• క్షేత్రపర్యటనలు<br>• వెబ్‌సైట్‌లలో పరిశీలించి నివేదికలు రాయడం.<br>• పాఠశాలల మధ్య – పిల్లల మధ్య అనుసంధానం ఏర్పాటుచేయించడం. | • నోటుపుస్తకాలు<br>• పరిశీలనలు<br>• పిల్లల డైరీ<br>• ప్రోగ్రాం రిపోర్ట్<br>• ప్రదర్శనల రిపోర్ట్<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• అనక్డోడ్స్ | • టాలెంట్ టెస్ట్ లలో పాల్గొనడం<br>• eco-day నిర్వహణలు<br>• ప్రదర్శనలు – ఎగ్జిబిషన్‌లో పాల్గొనడం<br>• టీచర్ ఒరూపొందించిన వ్యాసాలు, రచనలు |

# Tools for Assessment (Social Sciences)

| వ. స. | సామర్థ్యాలు | బోధనాంశ విధానం | సాధనాలు | నమోదు |
|---|---|---|---|---|
| 1 | విషయావగాహన | • కీలక ప్రశ్నలు అడగడం<br>• మేథోపథనం ద్వారా పిల్లలచే మాట్లాడించడం, భావనల చిత్రం రూపొందించడం<br>• కృత్యాలు నిర్వహించడం<br>• పాఠ్యపుస్తకాన్ని చదివి జట్లలో చర్చించడం.<br>• ఏటా ఆధార కృత్యాలు నిర్వహించడం.<br>• పాఠ్యానంతర బావనల చిత్రం రూపొందించడం (Concept maping) | • మౌఖిక ప్రశ్నలు<br>• పరిశీలన<br>• నోటుపుస్తకాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• ప్రశ్నించడం, చర్చించడం<br>• జట్టు రిపోర్ట్<br>• పేపర్ పెన్సిల్ టెస్ట్ | • ఉపాధ్యాయ డైరీ<br>• నోటుపుస్తకాలు<br>• పోర్టుఫోలియో<br>• జట్టు రిపోర్ట్<br>• సమాధాన పత్రాలు |
| 2 | Reading comprahensision interpreting any text<br>భావాలను చదివి అర్థంచేసుకొని వాఖ్యానించడం | • ఆలోచన రేకెత్తించే ప్రశ్నలు వేయడం.<br>• జట్లలో చర్చించింప జేయడం.<br>• పాఠ్యపుస్తకంలోని విషయాన్ని వ్యక్తిగతంగా, జట్లలో చదివించడం.<br>• చదివిన టెక్స్ట్ ఆధారంగా అభిప్రాయాలు వ్యక్తంచేయడం. | • పేపర్ పెన్సిల్ టెస్ట్<br>• మౌఖిక పరీక్ష<br>• నోటుపుస్తకాలు<br>• నివేదికలు<br>• పిల్లల డైరీ | • సామాధాన పత్రాలు.<br>• ఉపాధ్యాయుని డైరీ<br>• నోటుపుస్తకాలు<br>• నివేదికలు<br>• పిల్లల డైరీ |
| 3 | Information skills<br>ప్రాజెక్టు పనులు సమాచార సేకరణ నైపుణ్యాలు | • సమస్యను గుర్తింపజేయడం.<br>• సమస్యను చర్చించడం<br>• సమాచారాన్ని సేకరించడం<br>• పట్టిక రూపంలో ప్రదర్శించడం<br>• విశ్లేషించడం<br>• నిర్ణయానికి రావడం.<br>• ప్రాజెక్టులను నిర్వహించడం | • పరిశీలన<br>• ఉపాధ్యాయుని డైరీ<br>• నివేదికలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• నోటుపుస్తకాలు<br>• వివరించడం | • ఉపాధ్యాయుని డైరీ<br>• సమాచార పట్టికలు.<br>• పోర్టుఫోలియో<br>• నోటుపుస్తకాలు<br>• ప్రాజెక్టు రిపోర్ట్ |

| వ. స. | సామర్థ్యాలు | బోధనాంశ విధానం | సాధనాలు | నమోదు |
|---|---|---|---|---|
| 4 | Causation and Reasoning<br>సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన | • సమస్యను గుర్తించడం<br>• సమస్యపై చర్చించడం<br>• సమస్యకు కారణాలు కనుగొనుట<br>• సమస్యకు పరిష్కారాలను సూచించుట.<br>• సమకాలీన అంశాలపై తన అభిప్రయాలను వ్యక్తంచేయడం<br>• ఆలోచన రేకెత్తించే ప్రశ్నలు వేయడం. | • పిల్లల డైరీ<br>• పేపర్ పెన్సిల్ టెస్ట్<br>• సెమినార్‌లు<br>• గ్రూపుచర్చ<br>• మౌఖిక పరీక్ష<br>• పోర్ట్‌ఫోలియోలు | • పిల్లల డైరీ<br>• సమాధాన పత్రాలు<br>• నివేదికలు<br>• ఉపాధ్యాయ డైరీ<br>• పోర్టుఫోలియో |
| 5 | Mapping skills<br>పట నైపుణ్యాలు | • పాఠ్యాంశాన్ని చదవడం.<br>• పటాన్ని పరిశీలించడం.<br>• పటాన్ని చదవడం.<br>• పటంలో ప్రదేశాలను గుర్తించడం<br>• పటాన్ని గీయడం, సరిచేయడం<br>• నూతన పటాలను నిర్మించడం.<br>• పటాలపై వ్యాఖ్యానించడం | • పరిశీలన<br>• పిల్లల డైరీ<br>• పేపర్ పెన్సిల్ టెస్ట్<br>• మౌఖిక పరీక్ష<br>• వ్యాఖ్యానించడం | • టీచర్స్ డైరీ<br>• పిల్లల డైరీ<br>• నోటుపుస్తకాలు<br>• సమాధాన పత్రాలు<br>• పటాలు |
| 6 | Appriciation and sensitivity<br>సునిసితత్వం ప్రశంస | • పాఠ్యపుస్తక విషయాన్ని స్థానిక అంశాలలో అనుసంధానించడం (పూర్తి తరగతి చర్చ)<br>• అంశాల ప్రాధాన్యతలను జట్లలో చర్చించింపజేయడం.<br>• స్థానిక అంశాలతో అన్వయం చేసుకుంటూ నివేదికలు తయారుచేయించడం.<br>• సంస్కృతి, సంప్రదాయాలను వారసత్వాన్ని కొనసాగింపజేయడానికి అనుకూలంగా ఆలోచనలు రూపొందించడం. | • ప్రదర్శనలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• పేపర్ పెన్సిల్ టెస్ట్<br>• అనెక్‌డోట్స్<br>• చెక్‌లిస్ట్<br>• నివేదికలు | • స్టాంప్‌లు, ఆల్బమ్‌లు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• అనెక్‌డోట్స్<br>• సమాధాన పత్రాలు<br>• నివేదికలు, రిపోర్ట్స్<br>• చెక్‌లిస్ట్<br>• టీచర్స్ డైరీ |

# Tools for Assessment (Arts & Crafts)

| వ. స. | సామర్థ్యాలు | నమోదు | నమోదు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1<br>2<br>3<br>4 | రంగులు వేయడం, చిత్రాలు గీయడం, అలంకరించడం<br>నమూనాలు బొమ్మలు తయారు చేయడం<br>ట్యాన్‌గ్రామ్ ఓరిగామి<br>కుట్లు, అల్లికలు | • పరిశీలన<br>• పోర్టుఫోలియో<br>• అనక్‌డోట్స్<br>• ప్రదర్శనలు<br>• ఉపన్యాసాలు | • పిల్లల డైరీ<br>• ఉపాధ్యాయ డైరీ<br>• గోడపత్రిక<br>• పోర్టుఫోలియో<br>• అనెక్‌డోట్స్<br>• నివేదికలు | |

# Tools for Assessment (Music & Dance)

| వ. స. | సామర్థ్యాలు | నమోదు | నమోదు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1<br>2<br>3<br>4 | పాటలు పాడడం<br>నృత్యం - స్థానిక కళారూపాలు ప్రదర్శించడం<br>నాటకీకరణ-పాత్రపోషణ, మైమ్<br>వాద్యపరికరాల వినియోగం | • ప్రదర్శన<br>• అనక్‌డోట్స్<br>• పోర్టుఫోలియో<br>• పరిశీలన<br>• నివేదిక | • నివేదిక<br>• అనెక్‌డోట్స్<br>• పోర్టుఫోలియో<br>• ఆల్బమ్<br>• గోడపత్రిక | |

# Tools for Assessment (Games & Physical Education)

| వ. స. | సామర్థ్యాలు | నమోదు | నమోదు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1<br>2<br>3<br>4 | ఆటల్లో పాల్గొనడం - ఆసక్తి<br>నియమానుసారంగా నిబంధనలు ప్రకారం ఆడటం<br>క్రీడాస్ఫూర్తి - ప్రశంస<br>విశేష ప్రతిభ ప్రత్యేక నైపుణ్యాలు | • పరిశీలన<br>• అనక్‌డోట్స్<br>• పోర్టుఫోలియో<br>• నివేదికలు<br>• చెక్‌లిస్ట్స్<br>• పిల్లల డైరీ | • ఉపాధ్యాయడైరీ<br>• అనెక్‌డోట్స్<br>• పోర్టుఫోలియో<br>• ఆల్బమ్<br>• చెక్‌లిస్ట్‌లు<br>• పిల్లల డైరీ<br>• పోటీలో పాల్గొన్న సర్టిఫికెట్లు, ఛాయా చిత్రాలు | |

# Tools for Assessment (Health & Hygene)

| వ. స. | సామర్థ్యాలు | నమోదు | నమోదు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1<br>2<br>3<br>4 | శారీరక వికాసం<br>వ్యక్తిగత పరిశుభ్రత<br>పరిసరాల పరిశుభ్రత<br>ఆరోగ్య – ఆహార అలవాట్లు | • పరిశీలన<br>• పేపర్ పెన్సిల్ పరీక్ష<br>• అనక్‌డోట్స్<br>• కార్యక్రమాల నిర్వహణ<br>• చెక్‌లిస్ట్<br>• మౌఖిక పరీక్షలు<br>• ప్రదర్శనలు | • JBAR రికార్డు<br>• ఉపాధ్యాయుని పరిశీలన<br>• అనెక్‌డోట్స్<br>• నివేదికలు<br>• చెక్‌లిస్ట్<br>• సమాధానపత్రాలు | |

# Tools for Assessment (Work Experience)

| వ. స. | సామర్థ్యాలు | నమోదు | నమోదు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1<br>2<br>3<br>4 | వివిధ రకాల వస్తువులు నమూనాల తయారీ<br>పనిముట్లు (సామగ్రి) నిర్వహణ/ వినియోగించే నైపుణ్యం<br>ఉత్సవాలు / కార్యక్రమాలలో పాల్గొనడం. బాధ్యత నిర్వర్తించడం<br>వృత్తులు, కళలు, ఉత్పత్తులు మొదలగు వాటికి చెందిన వ్యక్తుల సేవలను వినియోగించుకోవడం. | • ప్రదర్శనలు<br>• క్షేత్రపర్యటనలు<br>• కార్యక్రమాల నిర్వహణ<br>• చెక్‌లిస్ట్లు<br>• పోర్టుఫోలియో<br>• అనక్‌డోట్స్<br>• సేవాకార్యక్రమము | • నివేదికలు<br>• రిపోర్టులు<br>• ఉపాధ్యాయుని పరిశీలిన<br>• చెక్‌లిస్ట్లు<br>• పోర్టుఫోలియో<br>• అనక్‌డోట్స్<br>• NCC/NSS Record<br>NGC Record | |

# Tools for Assessment (Computer Education)

| వ. స. | సామర్థ్యాలు | నమోదు | నమోదు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1<br><br>2 | కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం<br>కంప్యూటర్‌ను వినియోగించడం | • చెక్‌లిస్ట్<br>• ప్రశ్నావళి<br>• పరిశీలన<br>• పిల్లల డైరీ<br>• అనక్‌డోట్స్<br>• ప్లిలల నోట్‌బుక్<br>• ప్రదర్శనలు | • చెక్‌లిస్ట్<br>• ప్రశ్నావళి<br>• ఉపాధ్యాయ డైరి<br>• పిల్లల డైరి<br>• అనెక్‌డోట్స్<br>• పిల్లల నోట్‌బుక్<br>• నివేదికలు | |

# Tools for Assessment (Ethics & Values)

| వ. స. | సామర్థ్యాలు | నమోదు | నమోదు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1<br>2<br>3<br>4 | విచక్షణా పరిజ్ఞానం<br>సమభావన / సోదరభావన కలిగివుండటం<br>సహనం, దయ, సహానుభూతి, ప్రతిస్పందన<br>వ్యక్తిగత విలువలు / ప్రవర్తన | • పరిశీలన<br>• ప్లిలల డైరి<br>• పోర్టుఫోలియో<br>• అనక్‌డోట్స్<br>• పేపరు పెన్సిల్స్<br>• సెమినార్<br>• క్షేత్రపర్యటన<br>• కార్యక్రమాల్లో పాల్గొనడం | • ఉపాధ్యాయుని డైరి<br>• ప్లిలల డైరి<br>• పోర్టుఫోలియో<br>• అనక్‌డోట్స్<br>• సమాధానపత్రాలు<br>• నివేదిక<br>• రిపోర్టు | |

## అధ్యాయం - 11

# ఎప్పుడు మదింపు చేయాలి

పాఠశాలలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లలు ఆనందంగా నేర్చుకోవడానికి అనుకూలమైనవిగా ఉన్నప్పుడే తరగతి / స్థాయికి నిర్ధారించిన విద్యా ప్రామాణాలను సాధించే వీలుకలుగుతుంది. ఇంతవరకు మనం పిల్లల ప్రగతిని నిర్ధారించడానికి పరీక్షలను ఒక కీలక సాధనంగా ఉపయోగిస్తున్నాం. పరీక్షలు పిల్లలు సమాచారాన్ని ఎంతవరకు గుర్తుపెట్టుకోగలిగారు అనే అంశానికే ప్రాధాన్యత నివ్వడం వలన పరీక్షలు బట్టీపట్టడాన్ని ప్రోత్సహించాయి. అందువల్ల పిలల్లో పరీక్షల ఒత్తిడికి, ఆందోళనకు గురై అభ్యసనం పట్ల విముఖత ఏర్పడుతుంది. భయరహిత వాతావరణంలో అభ్యసన సన్నివేశాలలో పాల్గొంటూ నేర్చుకుంటున్నప్పుడు మదింపు కూడా ఆనందదాయకమైన కార్యక్రమంగా ఉండాలి. కాబట్టి ఫార్మాటివ్ లేదా సమ్మేటివ్ పద్ధతులలోమదింపు చేయడం ద్వారా పిల్లల్లో నేర్చుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచుకోడానికి వీలుగలుతుంది. దీనికోసం విద్యాసంవత్సరంలో ఎప్పుడెప్పుడూ ఎలా మదింపు చేయాలో పరిశీలిద్దాం.

| క్ర. సం. | మదింపు రకం | నిర్వహించవలసిన నెల |
|---|---|---|
| 1 | ప్రారంభ పరీక్ష | జూన్ |
| 2 | ఫార్మాటివ్ మదింపు - 1 | జులై |
| 3. | ఫార్మాటివ్ మదింపు - 2 | సెప్టెంబర్ |
| 4. | సమ్మేటివ్ మదింపు - 1 | అక్టోబర్ |
| 5. | ఫార్మాటివ్ మదింపు - 3 | డిసెంబర్ |
| 6. | ఫార్మాటివ్ మదింపు - 4 | ఫిబ్రవరి |
| 7. | సమేటివ్ మదింపు - 2 | ఏప్రిల్ |

### ప్రారంభ పరీక్ష నిర్వహించడం ఎలా?

విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఆ తరగతి చదవడానికి ఉండవలిసిన సామర్థ్యాలు పిల్లల్లో ఎంతవరకు ఉన్నాయో గుర్తించడం కోసం ప్రారంభ పరీక్ష నిర్వహించాలి. బేస్‌లైన్ టెస్ట్ పేరుతో జరిపే ప్రారంభపరీక్ష వల్ల విద్యార్థుల స్థాయి నిర్ధారణకు వీలుకలుగుతుంది. దీని ఫలితాలను ఆధారం చేసుకొని ఏ ఏ విద్యార్థులకు ఆ తరగతి చదవడానికి కావలసిన సామర్థ్యాలు కల్పించడం అవసరమో గుర్తించి బోధనాభ్యసన కృత్యాలు రూపొందించుకునే వీలు కలుగుతుంది.

- ప్రారంభ పరీక్ష కూడా సమ్మేటివ్ పరీక్షల మాదిరిగానే రాత, మౌఖిక పరీక్షల రూపాలలో నిర్వహించాలి.

- తరగతికి నిర్దేశించిన సామర్థ్యాల ఆధారంగా మదింపుకోసం ప్రశ్నాపత్రం తయారుచేసుకోవాలి అంటే నాలుగో తరగతిలో చేరిన పిల్లలకు మూడో తరగతి విద్యాప్రమాణాల ఆధారంగా పెట్టే పరీక్ష వంటిదన్నమాట. ఈ సంధర్భంలో మనకొక్క సందేహం కలుగుతుంది. మూడో తరగతిచివర నిర్వహించిన అంత్య పరీక్ష (సమ్మేటివ్ ) ఉన్నప్పుడు మరొకసారి ప్రారంభ అవసరమా అని అనిపించవచ్చు. రెండు పరీక్షలకు తేడా ఏమిటంటే (సమ్మేటివ్ – రెండు) ఆరవ తరగతితోపాటు ప్రస్తుత తరగతి సమార్థ్యాలనుకూడా కలిపి ఉంటుంది. అంటే ప్రస్తుతం తరగతి పూర్తఅయ్యేసరికి రావలసిన సామర్థ్యాలు విద్యార్థి ఎంత దూరంలో ఉన్నారో తెలియజేసుకునే ప్రయత్నమన్నమాట.

## నిర్మాణాత్మక మదింపు (ఫార్మిటివ్ అసెస్మెంట్) నిర్వహించడం ఎలా?

నిరంతర సమగ్రమూల్యాంకనంలో ఫార్మాటివ్ అసెస్మెంట్ ( నిర్మాణాత్మక మదింపు) అత్యంత కీలకమైనదని మనం తెలుసుకున్నాం. సహజ వాతావరణంలో కాలవ్యవధి నిర్బంధం లేకుండా పిల్లల ప్రగతికి అన్ని రోజులలో నిశితంగా పరిశీలించి నమోదు చేయాలి. కాబట్టి దీనిని ఎలా నిర్వహించాలో స్పష్టత ఉండడం అవసరం.

- పిల్లలను వివిధ సందర్భాలలో పరిశీలిస్తూ సామర్థ్యాలు సాధనను మదింపు చేయాలి.
- ఉదాహరణ జులై మాసంలో మొదటి ఫార్మాటివ్ మదింపు నమోదు చేయడం అంటే పాఠశాల ప్రారంభం నుండి జులై మాసాంతం వరకు జరుగుతున్న బోధనాభ్యసన ప్రక్రియలను పరిశీలించి నమోదు చేయడమన్నమాట.
- ఒక పాఠం (యూనిట్) జరుగుతున్నప్పుడు విద్యార్థి నోటుపుస్తకాలు, పిల్లల డైరీ, ఉపాధ్యాయ డైరీ, పోరుపోలియో, కృత్యాలు, అసైన్మెంట్లు, ప్రాజెక్టు నివేదికలు, జట్టు పనులు నివేదికలు మొదలైన వాటన్నింటిని పరిశీలిస్తూ ఆ యూనిట్కు సంబంధింఛి విద్యార్థి సామర్థ్యాలను నమోదుచేయాలి.
- తరగతిలో పిల్లలందరిని ఒకేసారి కాకుండా వ్యక్తిగతంగా పరిశీలిస్తూ తగినంత సమయం తీసుకుంటూ నమోదుచేయాలి.
- ఒక యూనిట్ పూర్తయిన తర్వాత ఏ విద్యార్థి ఏ సామర్థ్యంలో, ఏ స్థాయిలో ఉన్నాడో వారికి తెలియజేయాలి.
- తరువాత యూనిట్లో అయాసామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయుడు, విద్యార్థి కలిసి చర్చించి ఏమి చేయాలో ప్రణాళిక వేసుకోవాలి.
- సహజ మదింపులో సామర్థ్యాల నమోదు పిల్లల సమక్షంలోనే చేయాలి. దేనివల్ల తాము ఎక్కడ ఉన్నాము ఇంకెంత కృషిచేయాలన్న విషయాలపై స్వీయ ప్రణాళిక చేసుకోగలుగుతారు.
- కొన్ని సందర్భాలలో విద్యార్థులు తమను తామే మదింపు చేసుకొనిగానీ, తమ జట్టు నాయకునితో

మదింపు చేయించుకునిగానీ, తన స్నేహితునితో, తల్లిదండ్రులతో మదింపు చేయించుకొనిగానీ రిజిష్టరులో ఈ సామర్థ్యాల సాధన స్థితిని తమపై తామే నమోదుచేసుకునేలా ఉపాధ్యాయులు అవకాశం ఇవ్వాలి.

ఎవరెవరు మదింపు చేయవచ్చు
- తరగతి / సబ్జక్టు ఉపాధ్యాయుడు
- విద్యార్థి
- జట్టు నాయకుడు
- స్నేహితుడు
- తల్లిదండ్రులు
- విద్యార్థి కోరుకున్న ఉపాధ్యాయుడు

## మాధవి టీచర్ ఫార్మేటివ్ మదింపు ఎలా చేసిందో పరిశీలిద్దాం.

మాధవి టీచర్ 3వ తరగతిలో ఆకులతో 'అనుబంధం' పాఠం చెబుతుంది. ఒక రోజు వారికి తెలిసిన ఆకుల పేర్లు నోటుపుస్తకంలో రాయమంది. వాటిలో పెద్దవిగా ఉండే ఆకుల పేర్లు వేరుచేయమంది. వాటి గురించి మాట్లాడించింది. రెండోరోజు ఆకుల బొమ్మలు గీయించి రంగులు వేసి గోడ పత్రికలో ప్రదర్శించమంది. ఆరోజు సాయంత్రం తాను, పిల్లలు కలిసి పాఠశాల ఆవరణలో చెట్లకింద రాలిన ఆకులను ఊడ్చి కంపోస్టు గుంతలోవేశారు. అప్పుడు తాము చేసిన పనిగురించి పిల్లల డైరీలో రాసుకురమ్మంది. ఈ పాఠం మొదలుపెట్టబోయే ముందురోజే పిల్లలతో తెప్పించి పుస్తకాలలో ఉంచి అణగబెట్టిన ఆకులతో మూడోరోజు రకరకాల బొమ్మలు చేయించింది. పిల్లలు వాటిని ప్రదర్శించారు. పిల్లల నోటుపుస్తకాలు, డైరీలు చూసి విషయావగాహనను, గోడపత్రికలో బొమ్మల ఆధారంగా బొమ్మలు గీయడాన్ని, చెట్లకింది ఆకులు ఊడుస్తున్నప్పుడు పిల్లల మాటల ఆధారంగా ప్రశ్నించేశక్తిని, ప్రశంశను, విలువలను, ఆకులతో బొమ్మలు చేస్తున్నప్పుడు ప్రయోగ నైపుణ్యాన్ని సి.సి.ఇ. రిజిష్టర్‌లో నమోదు చేసింది.

## షరీఫ్ సార్ ఫార్మేటివ్ మదింపు ఎలా చేసిందో పరిశీలిద్దాం.

**ఫార్మాటివ్ టెస్ట్ అంటే మౌఖిక పరీక్ష మాత్రమే కాదు**

షరీఫ్ 6వ తరగతి 'దుస్తులనుండి దారాలదాకా' అనే పాఠం చెబుతున్నాడు. పాఠంలో పతికాయల నుండి పత్తిదారం తీయడానికి సంబంధించిన సమాచారాన్ని చర్చించిన తర్వాత వ్యక్తిగతంగా చదవమన్నాడు. ఐదు నిముషాల తర్వాత ఇద్దరు చొప్పున జట్టుగా చేరి దానిలోని దశలను

నోటుపుస్తకంలో రాసుకున్నాడు. రాసిన అంశాలను కొందరిచే చదివించాడు. ఒక్కొక్కరిని పిలిచి బోర్డుమీద ఫ్లోచార్టు రూపంలో రాయించారు. దాని ఆధారంగా నోటుపుస్తకాలలో రాసిన దానిని సరిచూసుకోమన్నాడు. అదే సమయంలో పిల్లల నోటు పుస్తకాలను పరిశీలించాడు. దాని ఆధారంగా సి.సి.ఇ. రిజిష్టరులో విషయావగాహన సామర్థ్యాన్ని నమోదు చేసాడు.

- పై రెండు సందర్భాలను చర్చించండి.
- సహజ మదింపు బోధనాభ్యసన ప్రక్రియలకు గల సంబధాన్ని గుర్తించండి.
- ఒక సామర్థ్యం ఒక పీరియడ్‌ను మాత్రమే పరిమితమవుతుందా? ఒకే పీరియడ్‌లో మరికొన్ని సామర్థ్యాలను కూడా పరిశీలించవచ్చా ఆలోచించండి?
- సహజ మదింపుకు అనువైన మరికొన్ని సందర్భాలను జట్లలో చర్చించి రాయండి.

## సంగ్రహణాత్మక మదింపు (సమ్మేటివ్ అసెస్‌మెంట్) చేయడం ఎలా?

ఇది పిల్లల సామర్థ్యాల సాధనను మొత్తంగా మదింపు చేసే పద్ధతి. దీనిలో రాత, మౌఖిక పరీక్షాంశాలుండేలా రూపొందించుకోవాలి. దీనికి ఎంత ప్రాధాన్యత అనేది పిల్లల్లో ఉన్న భావ వ్యక్తీకరణను గుర్తించి ప్రోత్సహించడానికి తోడ్పడే అంశం కాబట్టి సమ్మేటివ్ మదింపులో తగినంత ప్రాధాన్యత ఇవ్వాలి. సమ్మేటివ్ మదింపు ఎలా చేయాలో పరిశీలిద్దాం.

- ఆ మాసం వరకు నిర్ధారించిన సిలబస్ మొత్తం మీద మదింపు చేయాలి.
- అన్ని సామర్థ్యాలను పరిశీలించాలి.
- దీనిలో 2 విభాగాలుంటాయి. ఒక విభాగం మౌఖికం మరొకటి రాతపరీక్ష.
- మౌఖిక అంశాలను రాతపరీక్ష సమయంలోనే నిర్వహించరాదు. ముందుగానే వీలైన సందర్భాలలో మదింపు చేయాలి.
- మౌఖిక పరీక్ష విషయావగాహనతోపాటు అన్ని సామర్థ్యాలపై ఉండవచ్చు.
- మౌఖికపరీక్ష సాధనాలుగా మాట్లాడించడం, చర్చించడం, క్విజ్, డిబేట్ సారస్వత పరిధి సమావేశం, పాఠశాల అసెంబ్లీ, సెమినార్, సింపోజియంలను ఉపయోగించుకోవచ్చు. ఇది వ్యక్తిగతంగా చేయవలసిన మదింపు.
- రాత పరీక్షను ఒకేసారి తరగతి మొత్తానికి నిర్వహించవచ్చు.
- సమాధాన పత్రాల ఆధారంగా సామర్థ్యాల మదింపు గ్రేడింగ్ ఇవ్వాలి.
- విడివిడిగా సబ్జక్టులను మదింపు చేయడంతోపాటు మొత్తం విద్యార్థి ప్రగతిని నిర్ధారించాలి.

## మదింపు తర్వాత చేయవలసిన అంశాలు

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో సహజ, సంకల్పిత పద్ధతులలో మదింపు చేయడంతోపాటు మదింపు ఫలితాల విశ్లేషణ తదనంతర అభ్యసన అనుభవాల కల్పన అత్యంత ప్రధానమైన అంశం.

- మదింపు ఫలతాలను విద్యార్థులకు / తల్లిదండ్రులకు ప్రగతి పత్రం ద్వారా తెలియజేయాలి.
- ఏ ఏ సామర్థ్యాలలూ ఏ స్థాయిలో ఉన్నారో అందుకు కారణాలేమిట విద్యార్థులకు తెలియజేయాలి.
- సరైన / నిర్ధారిత సామర్థ్యం సాధించడంకోసం అవసరమైన అభ్యసన అనుభవాలు కలిపించాం.
- సామర్థ్యాన్ని పరీక్షించుకోవడానికి, నిర్ధారించుకోవడానికి మళ్ళీ పరీక్ష రాయడానికి విద్యార్థికి అవకాశం ఇవ్వాలి. అంటే ఒక సామర్థ్యంలో సరయిన స్థాయి రానపుడు దానిని నేర్చుకుని మళ్ళీ పరీక్షరాసే అవకాశం ఉండడం అన్నమాట. ఇది సి.సి.ఇ. లో ప్రధానమైన అంశం.

**విద్యార్థి :** పరిక్షలో మీరు అడిగిన ప్రశ్నకు అప్పుడు జవాబు చేయలేకపోయాను కదా! ఇప్పుడు రాయగలను టీచర్

**టీచర్:** వెరీగుడ్ అలాగే

**సంభాషణ చదవండి – సందేహం వీడండి**

**మేరీ టీచర్:** నీ తరగతిలో నలుగురు విద్యార్థులు రెండోసారి పరీక్షపెట్టినపుడు సరిగ్గారాసారు. దేనిని రిజష్టరులో నమోదు చేయాలి.

**వాణి టీచర్:** మొదట పరిక్ష సాధననే రిజిష్టరులో నమోదు చేయాలి. అయితే రెండో పరీక్షలో సాధించిన ప్రగతిని విద్యార్థి ప్రగతిపత్రంలో వివరణాత్మక సూచిక (desriptive indicators) తో అభినందిస్తూ ప్రగతిని నమోదు చేయాలి

## రెండోసారి పరిక్ష పెట్టడం అంటే ఏమిటి? ఎలా నిర్వహించాలి?

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో విద్యార్థి తనదైన వేగంతో సామర్థ్యాలను సాధించేందుకు వెసులుబాటు ఉంటుంది. అంటే విద్యార్థి తాను తగిన సామర్థ్యాన్ని సాధించాను అని భావించేదాకా అభ్యసిస్తూ, పరీక్షించుకుంటూ ఉండడమన్నమాట. ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే సమాచారం గుర్తుపెట్టుకొని పరిక్షలో రాయడం కాదు. సామర్థ్యం సాధించడం అవసరం. అలాగని పిల్లవాని సామర్థ్యస్థాయి కంటే ఎక్కువ / తక్కువ స్థాయిలో ప్రశ్నలు అడగడం, ఏమాత్రం సవాళ్ళులేని ప్రశ్నలు అడగమని అర్థంకాదు. ముందుగా అభ్యసన సన్నివేశ, కల్పించడం వల్ల మదింపు కోరి నేర్చుకునే ప్రక్రియగా మారి పిల్లలు సామర్థ్యాన్ని సాధించగలుగుతారు.


**పరిశీలించండి – నిర్ణయించండి.**

వాసు ఏడో తరగతి. ఒక ఫార్మాటివ్ మదింపులో గణితంలో ఉపాధ్యాయుడు ఇచ్చిన 'ప్రాతినిధ్యం' సామర్థ్యానికి చెందిన ప్రశ్నకు జవాబు ఇవ్వలేకపోయాడు. తరువాత ఉపాధ్యాయుడు దానిని వివరించినపుడు చేయగలడు.

మొదట ఇచ్చిన సమస్య – ఒక క్విజ్ పోటీలో ఐదుజట్లు వరుసగా 8, 4, 7, 3, 9 పాయింట్లు సంపాదించారు. దీనిని బార్‌గ్రాఫ్ రూపంలో తెలియజేయండి.

వాసుకు సమాచారాన్ని బట్టి గ్రాఫ్ రూపంలో వ్యక్తపరిచే, విశ్లేషించే సామర్థ్యంలేదు. కేవలం గ్రాఫ్‌లను చదవడం మాత్రమే చేయగలడు. మదింపు తర్వాత ఉపాధ్యాయుడు సరిగా చేసిన వారి సమాధానాన్ని చేపించి ఎలా చేశారో వివరించారు. తాను చేయగలనన్నప్పుడు అతనికి మళ్ళీ రాసే అవకాశం ఇచ్చాడు.

రెండో మదింపులో ఇచ్చిన ప్రశ్న – ఒక పరీక్షలో 'ఎ' గ్రేడు పొందిన వారు 8 మంది 'బి' గ్రేడు పొందినవారు 15 మంది, 'సి' గ్రేడు పొందినవారు 5 మంది, పరీక్షకు హాజరుకానివారు ఇద్దరు ఉన్నారు. గ్రాఫ్‌ను చూసి ఏ వరుస దేనికి చెందుతుందో గుర్తించండి.




వాసు ఈ సమస్యను పరిష్కరించగలిగాడు. అంటే సమాచారాన్ని గ్రేడుల రూపంలో ప్రాతినిధ్యం పరిచే సామర్థ్యాలలో కొంత స్థాయికి చేరగలిగేదన్నమాట.

మేరీటీచర్: రెండోసారి పరిక్షలోకూడా మొదటసారి ఇచ్చిన ప్రశ్నలే ఇస్తే ఇంకా బాగా చేయగలగుతారు కదా!

వాణి టీచర్: రెండోసారి పరిక్ష అంటే మొదటి పరీక్షలో అంశాలు నేర్చుకోవడంకాదు అక్కడ సాధించలేని సామర్థ్యాన్ని మరికొన్ని అభ్యసన అనుభవాలద్వారా నేర్చుకోవడం కాబట్టి మరోరకంగా ఉండాలి. అంతేకానీ అదే పునరావృతంచేయడమో, స్థాయి తగ్గించడంకాదు.

విద్యాహక్కుచట్టం సెక్షన్ 24 (1) ప్రకారం సామర్థ్యాల సాధనలో వెనకబడిన పిల్లలను ప్రత్యామ్నాయ బోధనావ్యూహాలు పాటించి సదరు సామర్థ్యాలు సాధించేందుకు కృషిచేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నది.

# అధ్యాయం - 12
# ప్రగతి నమోదు

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో నిర్వహించే సహజ, సంకల్పిత మదింపుల ద్వారా వచ్చిన ఫలితాలను నమోదు చేయడానికి ప్రతి పాఠశాలలోనూ ప్రతి ఉపాధ్యాయుడు తరగతి / విషయ వారీగా నిరంతర సమగ్ర మూల్యాంకనం రిజష్టరును నిర్వహించాలి. రిజిష్టరులో ఒక్కొక్క విద్యార్థికి ఒక పేజీచొప్పున కేటాయించాలి. కింద చూపిన ఫార్మాట్ ప్రకారం పిల్లల ప్రగతి నమోదు చేయాలి.

- ప్రతి పాఠ్యవిషయంలోనూ ప్రతి యూనిట్‌కు సంబంధించిన పరిశీలనల ఆధారంగా ఏ సామర్థ్యంలో ఏ స్థాయిలో ఉన్నారో A / B/ C లతో సూచించాలి.
- ఫార్మాటివ్ మదింపుకు ముందున్న వాటి సగటు లెక్కించి ఫార్మాటివ్ గడిలో రాయాలి.
- పాఠ్యపుస్తకంలో సూచించిన యూనిట్లసంఖ్య సబ్జక్టులనుబట్టి మారుతూ ఉంటుంది. కాబట్టి సిలబస్‌లో ఎన్ని యూనిట్లు ఉంటే అన్నింటి అధారంగా పరిశీలించాలని నమోదుచేయాలి.
- $S_1$ , $S_2$ సగటు విలువలుగా కాకుండా సమ్మేటివ్ పరీక్షలో వచ్చిన ఫలితాలు ఆధారంగా మాత్రమే నింపాలి.
- ఫార్మాటివ్ మది,పును ఉపయోగించిన నోటుపుస్తకాలు, డైరీలు, చెక్‌లిస్ట్‌లు, పోర్టుపోలియోలు మొదలైన సూచికలు సాక్ష్యాలుగా ఉంచుకోవాలి.

## పిల్లల సామర్థ్యాలకు గ్రేడింగ్ ఇవ్వడం

మనం చాలాకాలంగా CLIP, CLAPS, కార్యక్రమాలద్వారా పిల్లల పరిక్ష ప్రగతిని A / B/ C గ్రేడుల రూపంలో తెలియజేయడంపై అవగాహన కలిగి ఉన్నాం. అదే విధంగా నిరంతర మూల్యాంకనంలో కూడా పిల్లల సామర్థ్యాల సాధనను బట్టి వారికి A / B/ C గ్రేడులుగా కేటాయించాలి.

- ఒక ఫార్మాటివ్ మదింపును రావడానికి ముందు అంతవరకు జరిగిన యూనిట్లలో ఇచ్చిన గ్రేడులును పరిశీలించాలి. వాటి సగటును ఫార్మాటివ్ మదింపును గ్రేడుగా ఎంపిక చేసుకోవాలి.
- ఉదాహరణకు మూడవ తరగతిలో తెలుగులో మూడు యూనిట్లు పూర్తయిన తరువాత మొదటి ఫార్మాటివ్ మదింపు వచ్చినది అనుకుందాం. ఆ తరగతిలో తెలుగులో ఉన్న ఏడు సామర్థ్యాలలో ప్రతి సామర్థ్యానికి సరాసరిని గుర్తించి రాయాలి అంటే వినడం అలోచించాలి, మాట్లాడడం సామర్థ్యంలో మొదటి, రెండవ, మూడవ యూనిట్లలో A వచ్చినట్లయితే ఫార్మాటివ్ మదింపు వాటి సరాసరిగా A రాయించాలి.

♦ ఫార్మాటివ్ మదింపు సిలబస్‌లో గ్రేడింగ్ నిర్ణయించడం

| యూనిట్ల సంఖ్య | సామర్థ్యానికి గ్రేడు నిర్ణయించడం | | |
|---|---|---|---|
| | A | C | B |
| 2 | 2 లు వస్తే | ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ C లు వస్తే | మిగిలిన అన్ని సందర్భాలలో |
| 3 | 3 A లు వస్తే | 2 లేదా అంతకన్నా ఎక్కువ వస్తే | మిగిలిన అన్ని సందర్భాలలో |
| 4 | 3 A లు అంతకన్నా ఎక్కువ A లు వస్తే | 3 లేదా అంతకన్నా ఎక్కువ C లు వస్తే | మిగిలిన అన్ని సందర్భాలలో |
| 5 | 4 A లు అంతకన్నా ఎక్కువ A లు వస్తే | 4 లేదా అంతకన్నా ఎక్కువ C లు వస్తే | మిగిలిన అన్ని సందర్భాలలో |
| 6 | 4 A లు అంతకన్నా ఎక్కువ A లు వస్తే | 4 లేదా అంతకన్నా ఎక్కువ C లు వస్తే | మిగిలిన అన్ని సందర్భాలలో |

♦ పై పట్టికలో సూచించినట్లు యూనిట్ల సంఖ్య ఆధారంగా ప్రతిస్థాయిలో గ్రేడు నిర్ణయించాలి అదే విధంగా ఒక సామర్థ్యంతో విద్యార్థి ఏ గ్రేడును సాధించాడో నిర్ణయించడానికి విషయవారీగా ఉన్న సూచికలు దృష్టిలో ఉంచుకోవాలి.

## ప్రగతిని ఎలా నిర్ధారించాలి (గ్రేడింగ్)

పిల్లల ప్రగతిని మదింపు చేయడానికి సహజ (ఫార్మాటివ్), సంకలిత (సమ్మేటివ్) మదింపు విధానాలను పాటిస్తాము. పిల్లలు సాధించిన సామర్థ్యాలను బట్టి వారి ప్రగతిని A, B, C గ్రేడులుగా విభజించాలి.

'A' గ్రేడు అంటే నిర్ధారిత సామర్థ్యాలను పూర్తిగా సాధించినవారు.

'B' గ్రేడు అంటే నిర్ధారిత సామర్థ్యాలను దాదాపు పూర్తిగా సాధించినవారు.

'C' గ్రేడు అంటే నిర్ధారిత సామర్థ్యాలను సాధించడానికి మరింత సహాయం అవసరమైనవారు.

- ఫార్మాటివ్ మదింపులో వివిధ మదింపు సాధనాల ద్వారా పిల్లల ప్రగతిని పరిశీలించి ఉపాధ్యాయుడు ఒక నిర్ధారణకు రావాలి.
- పిల్లల సామర్థ్యాన్ని మదింపు చేసి ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకోవడానికి సాక్ష్యాధారాలను అందుబాటులో ఉంచుకోవాలి.

## సంగ్రహణాత్మక మదింపు - గ్రేడింగ్ నిర్ధారించడం

విద్యాసంవత్సరంలో రెండు సార్లు అంటే అక్టోబరు ఏప్రిల్ మాసాలలో సంగ్రహణాత్మక మదింపు జరుగుతుంది. దీనికి ముందుగా రూపొందించుకున్న ప్రశ్నపత్రంలోనే నిర్వహించాలి. దీనిలో రాత, మౌఖిక సాధనాలద్వారా పిల్లల ప్రగతిని మదింపు చేయాలి. గ్రేడింగ్ నిర్ధారించడంలో పాటించవలసిన అంశాలను పరిశీలిద్దాం.

- సమ్మేటివ్ అసెస్‌మెంట్ ప్రశ్నపత్రం విద్యాప్రమాణాల ఆధారంగానే రూపొందుతుంది.
- సబ్జక్టులో ఎన్ని సామర్థ్యాలుంటే ప్రశ్నాపత్రంలో అన్ని విభాగాలుండాలి. ఉదా: సైన్సులో ఏడు సామర్థ్యాలు ఉంటాయి కాబట్టి ఏడు విభాగాలుంటాయి.
- ప్రతి విభాగంలో 5 ప్రశ్నలుంటాయి.
- ఈ ప్రశ్నలు సామర్థ్యానికి చెందిన వివిధ కోణాలను పరిశీలించడానికి నిర్ధారించి ఉంటాయి.
- పిల్లలు రాసిన సమాధానాలను విశ్లేషించి A, B, C' గ్రేడులు ఇవ్వాలి.
- సమాధానం విద్యార్థి సామర్థ్యాన్ని పూర్తిగా సాధించాడు అని తెలియజేస్తున్నట్లయితే Aగాను, దాదాపుగా సాధించినాడని సూచిస్తున్నట్లయితే B గాను, మరింత సహకారం విద్యార్థికి అవసరం అని అనిపిస్తున్నట్లయితే C గానూ నిర్ధారించాలి.
- ఒక విభాగంలో ఇచ్చిన 5 ప్రశ్నలు ప్రతి ప్రశ్నకు రాసిన సమాధానాన్ని పరిశీలించి గ్రేడు ఇవ్వాలి.
- ఏడు విభాగాలలో పిల్లలు రాసిన సమాధానాలన్నింటిని పరిశీలించి మదింపు చేయాలి.

## విభాగానికి గ్రేడు నిర్ధారించడం

విభాగంలో ఉన్న ఐదు ప్రశ్నలలో పిల్లలు రాసిన ప్రశ్నలు వాటికి వచ్చిన గ్రేడుల ఆధారంగా విభాగానికి గ్రేడు నిర్ధారించాలి.

- విద్యాప్రమాణాల ఆధారంగా మదింపు చేసేటపుడు దానికి సంబంధించిన విభిన్న అంశాలను పరిగణనలోకి తీసుకున్నవాటినన్నింటిని మదింపు చేయాలి.
- విషయావగాహన గురించి మదింపు చేసేటప్పుడు పిల్లల్లో వివరించడం, వర్గీకరించడం, పోలికలు బేధాలు చెప్పగలగడం, కారణాలు చెప్పడం, సూత్రాలు నిర్వచనాల గురించి విశ్లేషించడం ఉదాహరణలివ్వడం వంటి అంశాలన్నింటిని పరిశీలించాలి.
- జట్టుపనులు, క్విజ్, సెమినార్, డిబేట్, క్షేత్రపరిశీలనలు, సమాచార సేకరణలు, ప్రదర్శనలు మొదలైన సందర్భాలలో పిల్లలు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించే పద్ధతిని, ఇతరులు చెప్పే విషయాలను వినే విధానాన్ని, తమ వంతు వచ్చేవరకు వేచిచూసే ధోరణిని, జట్టు సభ్యులతో ప్రవర్తించే విధానాన్ని కూడా పరిశీలించాలి. అయితే ఈ విధమైన అంశాలు నేరుగా ఏ విద్యాప్రమాణం కిందికి రావుకదా

అనే సందేహం కలగవచ్చు. కానీ వీటిని పిల్లల సాంఘిక ఉద్వేగ వికాసాల కోణంలో పరిశీలించాలి. వీటిని నమోదు చేసేటప్పుడు వివరణాత్మక సూచిక (డిస్క్రిప్టివ్ ఇండికేటర్) లలో రాయాలి.

- వివరణాత్మక సూచికలలో విద్యాప్రమాణాలన్నింటిలో తప్పక పెంపొందింపవలసిన అంశాన్ని లేదా చక్కగా వ్యక్తీకరించిన అంశాన్ని రాయాలి.
- ఫార్మాటివ్ మదింపు చేయడానికి పిల్లల స్వీయ మదింపు, ఇతర ఉపాధ్యాయుల మదింపు, తల్లిదండ్రులు తోటి పిల్లల మదింపుకూడా పరిగణనలలోకి తీసుకోవాలి.
- ఒక సామర్థ్యానికి గ్రేడు నిర్ణయించాలంటే కింది పద్ధతిని అనుసరించాలి. సామర్థ్యం కింద ఇచ్చిన ఐదు ప్రశ్నల్లో నాలుగు లేదా అంతకన్నా ఎక్కువ ప్రశ్నలకు A గ్రేడులో ఉన్నట్లయితే సామర్థ్యం గ్రేడును A గాను, మూడు లేదా అంతకన్నా ఎక్కువ ప్రశ్నలు C గ్రేడులో ఉన్నట్లయితే సామర్థ్యం గ్రేడును C గాను మిగిలిన అన్ని సందర్భాలను B నిర్ధారించాలి.
- పై విధంగా సమ్మేటివ్ మదింపులో ఇచ్చిన 7 విభాగాలకు గ్రేడింగ్ ఇచ్చిన తరువాత మొత్తంగా సబ్జక్టు గ్రేడును నిర్ణయించాలి.
- విద్యాప్రమాణాలన్నీ సమాన ప్రాధాన్యత కలిగినవే. అయినప్పటికి 7 విభాగాల్లో ఐదు లేదా అంతకన్నా ఎక్కువ విభాగాలలో A వచ్చినట్లయితే విద్యార్థి A గ్రేడులో ఉన్నట్లుగాను, నాలుగు అంతకన్నా ఎక్కువ C లు వచ్చినట్లయితే విద్యార్థి C గ్రేడులో ఉన్నట్లుగాను, మిగిలిన అన్ని సందర్భాలను B గాను నిర్ధారించాలి.

## విద్యార్థి ప్రగతి నమోదు రిజిష్టరు నమూనా

**విద్యార్థి పేరు :** .............................................. **క్రమ సంఖ్య:** ...................

**తరగతి :** .............................................. **అడ్మిషన్ నంబరు:** ...................

| వ. సం. | అధ్యాయం పేరు | విషయ అవగాహన | ప్రశ్నించడం పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్ర పరిశీలనలు | సమచార సేకరణ విశ్లేషణ ప్రాజెక్టు పనులు | బొమ్మలు గీయడం నమూనాల తయారీ | సౌందర్యాత్మక స్పృహ ప్రశంసించడం విలువలు | జీవ వైవిధ్యం నిజజీవిత వినియోగం | సబ్జక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | | | | | | | |
| 2 | | | | | | | | | |
| 3 | | | | | | | | | |
| 4 | | | | | | | | | |
| 5 | | | | | | | | | |
| 6 | | | | | | | | | |
| $F_1$ | | | | | | | | | |

- పై నమూనాను $F_2$, $S_1$, $F_3$, $F_4$, $S_2$, లకు కూడా వచ్చేవిధంగా రూపొందించుకోవాలి.
- రిజిష్టర్‌లో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క పేజీ కేటాయించాలి.
- సబ్జక్టుకు సంబంధించిన ప్రగతి వివరాలను విద్యార్థి ప్రగతి పత్రంలో నమోదుచేయడానికి సకాలంలో తరగతి ఉపాధ్యాయునికి లేదా ప్రధానోపాధ్యాయునికి అందజేయాలి.

## విద్యార్థి ప్రగతి పత్రం:

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో విద్యార్థుల శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసాలను మదింపుచేయాలి. సమ్మేటివ్, ఫార్మాటివ్ మదింపులలో విద్యాప్రమాణాలకు అనుగుణమైన మదింపు సాధనాలను ఉపయోగించి పిల్లల ప్రగతిని నిర్ధారించాలి. దీనిని విద్యార్థి ప్రగతిపత్రంలో నమోదుచేయాలి.

విద్యార్థి ప్రగతిపత్రాన్ని నిర్వహించడంలో పాటించవలసిన అంశాలు:

- విషయవారీ రిజిష్టరు ఆధారంగా అన్ని సబ్జక్టులలో అంటే విద్యాప్రణాళికాంశాలు (కరిక్యులర్ ఏరియాస్) అన్నింటిలోను విద్యార్థుల స్థాయిని నిర్ధారించి ప్రగతిపత్రంలో నమోదుచేయాలి.
- విద్యార్థి ప్రగతిపత్రాన్ని తరగతి ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుని సహకారంతో నిర్వహించాలి.
- విద్యార్థి ప్రగతిపత్రాన్ని బేస్‌లైన్, సమ్మేటివ్ 1, సమ్మేటివ్ 2, మూల్యాంకనాల తరువాత అంటే ఒక విద్యాసంవత్సరంలో 3 సార్లు తల్లిదండ్రులకు పరిశీలన నిమిత్తం పంపించాలి.
- విద్యార్థి ప్రగతిపత్రంలోని శారీరక వికాసానికి సంబంధించిన అంశాలను (ఎత్తు, బరువు) మొదలైనవి ప్రతి మదింపు సందర్భంలోను పరిశీలించి నమోదుచేయాలి.
- విద్యార్థి ప్రగతిపత్రాన్ని విద్యార్థులు స్వయంగా విశ్లేషించుకునేందుకు అవకాశం కల్పించాలి.
- విద్యార్థి ప్రగతిపత్రంలో ఆరు పేజీలు ఉంటాయి. మొదటి పేజీలో విద్యార్థి సమాచారం, రెండు, మూడు పేజీలలో విషయవారీగా ప్రగతి నమోదు, నాలుగు, ఐదు పేజీలలో వివరణాత్మక సూచికలు, హాజరు నమోదు, ఆరవ పేజీలో విద్యాప్రమాణాల వివరాలు (నేను ఏమిచేయగను) ఉంటాయి. వీటి ఆధారంగా సమాచారాన్ని నింపాలి.
- విషయ వారీ ప్రగతిని A, B, C లలో నమోదుచేయాలి. వివరణాత్మక సూచికలను వాక్యాలరూపంలో రాయాలి.

# విద్యార్థి ప్రగతిపత్రం

పాఠశాల పేరు:............................ అడ్మిషన్ నంబరు: ...............

విద్యార్థి పేరు:............................ మాధ్యమం: .......................

పుట్టిన తేది :

తల్లి పేరు :

తండ్రి పేరు :

చిరునామా :

ఫోన్ నంబరు :

రక్తపుగ్రూపు :

గుర్తింపు చిహ్నాలు :

1)

2)

విద్యార్థి ఫొటో

| అంశం | BL | $F_1$ | $F_2$ | $S_1$ | $F_3$ | $F_4$ | $S_2$ |
|---|---|---|---|---|---|---|---|
| ఎత్తు | | | | | | | |
| బరువు | | | | | | | |

ప్రధానోపాధ్యాయుని సంతకం

## నేను ఇవి చేయగలను

**తెలుగు**
1. వినడం, ఆలోచించి మాట్లాడడం
2. చదవడం,అర్థంచేసుకుని చెప్పడం
3. రాయడం
4. పదజాలాభివృద్ధి
5. సృజనాత్మక వ్యక్తీకరణ
6. భాషను గురించి తెలుసుకోవడం
7. ప్రశంస – ప్రాజెక్టు పనులు

**హిందీ**
1. సున్‌నా – బోల్‌నా
2. అర్థ్‌గ్రహణ్ కె సాత్ పఢ్‌నా
3. లేఖన్
4. శబ్దావళి
5. సృజనాత్మక్ అభివ్యక్తి

**ఇంగ్లీష్**
1.
2.
3.
4.
5.

**గణితం**
1. సమస్య సాధన
2. కారణాలు చెప్పడం–నిరూపణ
3. వ్యక్తీకరణ
4. సంధానాలు
5. ప్రానిధ్యం

**విజ్ఞానశాస్త్రం**
1. విషయావగాహన
2. ప్రశ్నించడం – పరికల్పనలు
3. ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు
4. సమాచార సేకరణనైపుణ్యాలు – ప్రాజెక్టు పనులు
5. బొమ్మలు గీయడం, నమూనాలు తయారుచేయడం
6. సౌందర్యాత్మక స్పృహ – వైఖరులు ప్రశంస
7. జీవ వైవిధ్యం – నిత్యజీవిత వినియోగం

**సాంఘికశాస్త్రం**
1. విషయావగాహన
2. సమాచార నైపుణ్యాలు
3. సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన
4. పటనైపుణ్యాలు
5. సున్నితత్వం – ప్రశంస
6. రాజ్యాంగ విలువలు – జీవన నైపుణ్యాలు

**కళావిద్య**
1. రంగులు వేయడం, చిత్రాలు గీయడం, అలంకరణ
2. నమూనాలు, బొమ్మల తయారీ
3. ఒరిగామి, టాన్‌గ్రామ్
4. కుట్లు, అల్లికలు

**సంగీతం – నృత్యం**
1. పాటలు పాడడం
2. స్థానిక కళారూపాలు ప్రదర్శించడం
3. నాటకీకరణ,పాత్రపోషణ, మైమ్
4. వాద్యపరికరాల వినియోగం

**ఆటలు వ్యాయామవిద్య**
1. ఆసక్తిగా పాల్గొనడం
2. నియమ నిబంధనలు పాటించడం
3. క్రీడాస్ఫూర్తి, ప్రశంస
4. ప్రత్యేక నైపుణ్యాలు

**ఆరోగ్య విద్య**
1. శారీరక వికాసం
2. వ్యక్తిగత పరిశుభ్రత
3. పరిసరాల పరిశుభ్రత
4. ఆరోగ్య, ఆహారపుటలవాట్లు

**పని – విద్య**
1. నమూనాలు వస్తువుల తయారీ
2. పనిముట్లు సామగ్రి వినియోగం
3. వ్యక్తుల సేవల వినియోగం
4. ఉత్సవాలలో పాల్గొనడం

**కంప్యూటర్ విద్య**
1. కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం
2. కంప్యూటర్‌ను వినియోగించడం

**నైతిక విద్య**
1. విచక్షణా పరిజ్ఞానం
2. సోదరభావం
3. సహనం, దయ
4. వ్యక్తి విలువలు హక్కుల పరిరక్షణ

|S.N.|CCE|అధ్యాయం సం.|తెలుగు|||||||హిందీ|||||||ఇంగ్లీషు|||||||లెక్కలు|||||||సైన్స్|||||||సోషల్|||||||కళావిద్య విద్య|||||||ఆరోగ్య విద్య|||||||వ్యాయామ విద్య|||||||సంగీత విద్య|||||||పనివిద్య విద్య|||||||సాంకేతిక విద్య|||||||నైతిక విద్య|||||||
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
||||1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|1|2|3|4|5|6|7|
|1|B.T|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||1|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||2|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||3|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||4|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||5|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||6|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|2|$F_1$|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||1|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||2|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||3|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||4|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||5|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||6|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|3|$F_2$|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||1|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||2|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||3|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||4|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||5|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||6|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|4|$S_1$|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||1|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||2|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||3|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||4|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||5|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||6|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|5|$F_3$|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||1|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||2|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||3|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||4|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||5|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||6|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|6|$F_4$|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||1|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||2|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||3|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||4|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||5|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|||6|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||
|7|$S_2$|||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||||

## వివరణాత్మక సూచికలు

| S.N. | CCE | తెలుగు | హింది | ఇంగ్లీషు | లెక్కలు | సైన్స్ | సోషల్ | కళావిద్య | ఆరోగ్య విద్య | వ్యాయామ విద్య | సంగీత, నాట్యం | పని విద్య | కంప్యూటర్ | నైతిక విద్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | BL | | | | | | | | | | | | | |
| 2 | FA1 | | | | | | | | | | | | | |
| 3 | FA2 | | | | | | | | | | | | | |
| 4 | SA1 | | | | | | | | | | | | | |
| 5 | FA3 | | | | | | | | | | | | | |
| 6 | FA4 | | | | | | | | | | | | | |
| 7 | SA2 | | | | | | | | | | | | | |

## హాజరు వివరాలు

| Months | June | July | Aug. | Sept. | Oct | Nov | Dec | Jan | Feb | Mar | Aprl | Total | % |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| No of working days | | | | | | | | | | | | | |
| No. of days present | | | | | | | | | | | | | |
| Signature of the class teacher | | | | | | | | | | | | | |

## గ్రేడింగ్

A గ్రేడు – నిర్ధారిత సామర్థ్యాలను పూర్తిగా సాధించిన వారు

B గ్రేడు – నిర్ధారిత సామర్థ్యాలను దాదాపుగా సాధించిన వారు

C గ్రేడు – సామర్థ్యాల సాధనకు ఎక్కువ సహాయం అవసరమైనవారు.

తరగతి ఉపాధ్యాయుని సంతకం    తల్లి / తండ్రి సంతకం    ప్రధానోపాధ్యాయుని సంతకం